సూర్య
18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

గురువారం | 31 జూలై 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 280

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం: శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ సప్తమి తె.3.53 వరకు, చిత్త రా.12.51 వరకు వర్జ్యం ఉ.7.19 నుంచి 9.04 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.53 నుంచి 10.45 వరకు తిరిగి మ.3.06 నుంచి 3.58 వరకు

లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

5లో

- భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై అనిశ్చితి
- ఆగస్టు 1 భారత్-అమెరికా ఒప్పందానికి డెడ్ లైన్
- అయినప్పటికీ సానుకూల ధోరణిలో భారత బెంచ్ మార్క్ సూచీలు

భారత సైన్యం ఆపరేషన్ శివశక్తి

6లో

- నియంత్రణ రేఖ వెంబడి భద్రతాదళాలు-ఉగ్రవాదుల మధ్య భీకర కాల్పులు
- ఇద్దరు ఉగ్రవాదులు హతం
- ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం

విరుచుకుపడ్డ రాకాసి అలలు

ఇక ఈ భూకంపం కేంద్రాన్ని జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో గుర్తించినట్లు పేర్కొంది. దీని కారణంగా రష్యా, జపాన్ తీర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సునామీ అలలు రావొచ్చని యూఎస్‌జీఎస్ వెల్లడించింది.

- రష్యాతో సహా పలు దేశాలపై విరుచుకుపడ్డ సునామి
- కామ్చాట్కా ద్వీపకల్పంలో సంభవించిన భారీ భూకంపం
- పసిఫిక్ మహా సముద్ర తీరమంతా అలజడులు
- రష్యా, అమెరికా, జపాన్‌కు సునామీ హెచ్చరికలు
- హడలెత్తిరోడ్లపై జనం పరుగులు

రష్యాలోని కామ్చాట్కా దీప్వకల్పంలో సంభవించిన భారీ భూకంపం ప్రపంచ దేశాలను భయాందోళనకు గురి చేసింది రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 8.8గా నమోదై అత్యంత ప్రమాదకరమైన భూకంపం హడలెత్తించింది. కమ్చట్కా ద్వీపకల్పంలో 8.8 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం సంభవించింది. ఈ భూకంపం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8:25 గంటల సంయంలో సంభవించిందని జపాన్ వాతావరణ శాఖ తెలిపింది. అయితే ముందు 8.0 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు పేర్కొంది. కానీ 8.8 తీవ్రతో ఈ భూకంపం సంభవించినట్లు అని యూఎస్ జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) పేర్కొంది.

6లో

వర్మ ప్రవర్తన నమ్మశక్యంగా లేదు

జస్టిస్ వర్మపై సుప్రీంకోర్టు అసహనం

6లో

సింగపూర్‌లో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

- ఎల్లుండి సింగపూర్ నుంచి మలేషియా వెళ్లనున్న మంత్రి
- ఆగస్ట్ 1,2 తేదీల్లో పుత్రజయ, కౌలాలంపూర్‌లో పర్యటించనున్న మంత్రి నారాయణ

పెట్టుబడులతో రండి అవకాశాలు అందుకోండి

- రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రాంతాల వారీగా వివరించిన సీఎం
- ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ చంద్రబాబు ఆహ్వానం
- పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిన పారిశ్రామిక వేత్తలు
- సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు.

2లో

లిక్కర్ కేసులో రూ.11 కోట్లు సీజ్

- ఏపీ లిక్కర్ కేస్ హైదరాబాద్‌లో హైడ్రామా
- వైయస్సార్ ప్రభుత్వ హయాంలో లిక్కర్ కుంభకోణం
- తీగ లాగితే డొంక కదిలిన చందంగా బయటపడ్డ భారీ నగదు
- హైదరాబాద్ శివారులో పట్టుబడిన 11 కోట్లు
- ఏ4గా ఉన్న పురుషోత్తంను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బుధవారం ఉదయం హైదరాబాద్ శివారు ప్రాంతంలో పట్టుబడిన రూ. 11 కోట్లను సిట్ అధికారులు సీజ్ చేశారు. ఈ మేరకు విజయవాడ ఏసీబీ కోర్టు లో మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు బ్యాంకు, ట్రెజరీలో డిపాజిట్ చేస్తామని వెల్లడించారు.

2లో

శ్రీవాణి టికెట్ తీసుకున్న రోజే శ్రీవారి దర్శనం

ఉదయం శ్రీవాణి టికెట్ బుకింగ్ సాయంత్రం దర్శనం



2లో

తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శన పద్ధతిలో దర్శించుకునే భక్తులు శ్రీవాణి టికెట్ల ద్వారా స్వామివారి సేవలో పాల్గొంటారు. శ్రీవాణి టికెట్లపై శ్రీవారి దర్శన విధానంలో తిరుమల తిరుపతి దేవస్థానం మార్పులు చేసింది. ప్రస్తుతం శ్రీవాణి టికెట్‌పై దర్శనానికి మూడు రోజులు పడుతోంది. ఇకపై ఏ రోజు టికెట్ తీసుకుంటే ఆరోజే దర్శనానికి టీటీడీ వీలు కల్పించనుంది. దీనిని ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అంతా ఇంతే!

సొమ్మంతా లిక్కర్ కంపు సార్ !

మోడీ జీ మాట్లాడరెందుకు

- ట్రంప్ వ్యాఖ్యలను ఖండించకపోవడంపై విపక్షాలు ఆగ్రహం
- లోక్‌సభలో మోడీ సమాధానంపై విపక్షాల విసుర్లు
- మోడీని ట్రంప్ పాములా చుట్టుకొన్నారన్న జైరాం రమేష్
- యుద్ధ విరమణపై ప్రధాని చాలా విషయాలను దాస్తున్నారన్నది స్పష్టం : జైరాం రమేష్

వివరాలు-6లో

మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు

- ఇప్పటికే సీఎం ప్రకటన
- ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు వెల్లడి
- సీఎం వచ్చాక విధి విధానాలు ఖరారు
- ఉచిత బస్సు ప్రయాణం పక్కాగా అమలు చేస్తాం

ఏపీలో కూటమి సర్కార్ సూపర్ సిక్స్ హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలుకు ఇంకా రెండు వారాల సమయమే మిగిలి ఉంది. ఆగస్టు 15న ఈ ప్రతిష్టాత్మక పథకం అమలు చేస్తామని ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే దీని విధివిధానాలు మాత్రం ఇంకా ఖరారు కాలేదు.

2లో

పట్టుబడ్డ 11 కోట్లు నావి కాదు

- బెయిల్ రాకుండా చేయడం కోసం సిట్ ప్రయత్నాలు చేస్తోంది
- లిక్కర్ కేసు ఏ1 రాజ్ కేసిరెడ్డి అఫిడవిట్ దాఖలు

హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో సిట్ జరిపిన తనిఖీల్లో పట్టుబడ్డ 11 కోట్ల వ్యవహారంలో ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏ1 రాజ్ కేసిరెడ్డి తనకు ఆ డబ్బుతో ఎలాంటి సంబంధం లేదని ఏసీబీ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు.

వివరాలు-2లో

మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం

మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృాఎతమైన నేరమని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం తన క్యాంపు కార్యాలయంలో మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృా ఎత నేరం -దోపిడీని అంతం చేయండి అనే నినాదంతో కూడిన పోస్టర్లను రాష్ట్ర డిజిపి ఆవిష్కరించారు.

వివరాలు-2లో

నింగిలోకి జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్16



- షార్ నుంచి నైసార్ ప్రయోగం సక్సెస్

తిరుపతి జిల్లాలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్- షార్ నుంచి జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. నాసా, ఇస్రో సింథటిక్ ఎపెర్చర్ రాడార్ ఉపగ్రహాన్ని ఇది మోసుకెళ్లింది. జీఎస్‌ఎల్‌వీ బయలుదేరిన 18.59 నిమిషాలకు 747 కిలోమీటర్ల ఎత్తులో 2,392 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం విడిపోనున్నట్లు ఇస్రో ఇదివరకు తెలిపింది.

వివరాలు-6లో

సూర్య
విజయవాడ
గురువారం
31 జూలై 2025

పట్టుబడ్డ 11 కోట్లు నావి కాదు

● బెయిల్ రాకుండా చేయడం కోసం సిట్ ప్రయత్నాలు చేస్తోంది ● లిక్కర్ కేసు ఏ1 రాజ్ కేసిరెడ్డి అఫిడవిట్ దాఖలు

విజయవాడ: హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో సిట్ జరిపిన తనిఖీల్లో పట్టుబడ్డ 11 కోట్ల వ్యవహారంలో ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏ1 రాజ్ కేసిరెడ్డి తనకు ఆ డబ్బుతో ఎలాంటి సంబంధం లేదని ఏసీబీ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. సిట్ సీజ్ చేసిన 11 కోట్ల రూపాయల నగదుతో తనకు ఏ మాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆ నగదు తనదిగా చిత్రీకరించి, తనకు బెయిల్ రాకుండా చేయడం కోసం సిట్ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. లిక్కర్ స్కాంలో విచారణ జరుగుతుండగా, సిట్ అనవసరంగా తనపై ఆరోపణలు చేస్తోందని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో సిట్ వర్గాలు రాజ్ కేసిరెడ్డికి వ్యతిరేకంగా మరిన్ని ఆధారాలు సేకరిస్తుండగా, అతని బెయిల్ పిటిషన్‌పై కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. కాగా, ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ 40గా ఉన్న వరుణ్ అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన సమాచారం మేరకు సిట్ అధికారులు హైదరాబాద్లో సోదాలు నిర్వహించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఏ1 కేసిరెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఏ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు అంగీకరించారు. 2024 జూన్‌లో కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో 11 కోట్లను దాచినట్లు చెప్పడంతో సిట్ అధికారులు తనిఖీలు చేసి అక్రమ మద్యం దండును స్వాధీనం చేసుకున్నారు.

పెట్టుబడులతో రండి...అవకాశాలు అందుకోండి

● రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రాంతాల వారీగా వివరించిన సీఎం ● ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ చంద్రబాబు ఆహ్వానం ● పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిన పారిశ్రామిక వేత్తలు ● సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతి నిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగ రాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందిం చుకు న్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్ –బెంగ ళూరు–అమరావతి–చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

డాల్ఫిన్ సిటీ... బొటానికల్ గార్డెన్

మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వస తులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టు బడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్– మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.

ఎంఎస్ఎంఈలు... ఏపీఐఐసీ... జాయింట్ వెంచర్లు

పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు–దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15 నుంచి అమలు

● ఇప్పటికే సీఎం ప్రకటన ● ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు వెల్లడి ● సీఎం వచ్చాక విధి విధానాలు ఖరారు ● ఉచిత బస్సు ప్రయాణం పక్కాగా అమలు చేస్తాం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీలో కూటమి సర్కార్ సూపర్ సిక్స్ హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలుకు ఇంకా రెండు వారాల సమయమే మిగిలి ఉంది. ఆగస్టు 15న ఈ ప్రతిష్టాత్మక పథకం అమలు చేస్తామని ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే దీని విధివిధానాలు మాత్రం ఇంకా ఖరారు కాలేదు. అలాగే ఈ పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ఇచ్చే పరిహారం కూడా ఇంకా నిర్ణయించలేదు. మరోవైపు సీఎం చంద్రబాబు సింగపూర్ టూర్ లో ఉన్నారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే విషయంలో ఇప్పుడు పరిధి అనేది పెద్ద సమస్యగా మారింది. ఎన్నికల ప్రచారంలో కానీ, కూటమి మ్యానిఫెస్టోలో కానీ ఈ పథకం పరిధి ఎంత అనేది ఎక్కడా చెప్పలేదు. దీంతో ఇప్పటికే ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారనే అంతా భావిస్తున్నారు. కానీ మధ్యలో సీఎం చంద్రబాబు, మంత్రులు ఈ పథకం జిల్లాల పరిధిలోనే అమలు చేస్తామని చేసిన ప్రకటనతో లబ్ధిదారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. తాజాగా మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు పథకం అమలు చేస్తామని చెప్పారు. తిరిగి ఆర్టీసీ ఎండీ రాయలసీమ పర్యటనలో ఈ పథకం కొత్త జిల్లాల వరకూ అనుకుంటున్నామని, దీన్ని పాత జిల్లాలకు విస్తరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. దీంతో మహిళలకు ఉచిత బస్సు పథకంపై క్లారిటీ వచ్చినట్లయింది. దీనిపైనా విమర్శలు రావడంతో ఆయన తిరిగి మాటమార్చారు. తాజాగా అనంతపురంలో జరిగిన ఉచిత బస్సు పథకం సమీక్ష తర్వాత రవాణామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉమ్మడి జిల్లాల పరిధిలోనా, కొత్త జిల్లాల పరిధిలోనా, ఏ బస్సుల్లో అనుమతి ఉంటుంది, తిరుమల ఘాట్ రోడ్డులో తిరిగే బస్సుల్లో అనుమతి ఉంటుందా లేదా అనే విధివిధానాలను త్వరలో ప్రకటిస్తామని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. దీంతో ఇప్పటివరకూ ఉచిత పథకం పరిధిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. సీఎం చంద్రబాబు ఈ వారాంతంలో సింగపూర్ టూర్ ముగించుకుని వచ్చాక ఈ పథకం మార్గదర్శకాలు విడుదల చేయబోతున్నట్లు తెలుస్తోంది.

సింగపూర్‌లో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

● ఎల్లుండి సింగపూర్ నుంచి మలేషియా వెళ్లనున్న మంత్రి ● ఆగస్ట్ 1,2 తేదీల్లో పుత్రజయ, కౌలాలంపూర్‌లో పర్యటించనున్న మంత్రి నారాయణ ● అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలను అధ్యయనం చేస్తున్న మంత్రి ● రాజధానిలో మౌళికవసతుల నిర్మాణం, భవనాలు, భారీ కన్వెన్షన్ సెంటర్లకు సంబంధించి పలు అంశాలను అధ్యయనం చేస్తున్న మంత్రి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సింగపూర్ లో మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతుంది...ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సింగపూర్ పర్యటనకు వెళ్లారు మంత్రి నారాయణ...అయితే సీఎం చంద్రబాబు తన పర్యటన ముగించుకుని తిరిగి ఏపీకి బయలుదేరగా...మంత్రి నారాయణ మాత్రం అమరావతి నిర్మాణానికి సంబంధించిన మరికొన్ని అంశాలపై అధ్యయనం చేసేందుకు సింగపూర్ లోనే ఉన్నారు...బుధవారం సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి మంత్రి నారాయణ పలు అంశాలను అధ్యయనం చేసారు..సింగపూర్ లో ఉన్న ఎస్ జె సంస్థ(సుర్బానా జురాంగ్)కార్యాలయాన్ని మంత్రి నారాయణ సందర్శించారు.పట్టణ మౌలిక వసతుల కల్పనకు సంబంధించి డిజైన్ల రూపకల్పనలో %ాజీ% సంస్థ కు దశాబ్దాల అనుభవం ఉంది...అమరావతిలో అమరావతిలో సూక్ష్మ స్థాయిలో పచ్చదనం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై %ాజీ% సంస్థ ప్రతినిధులతో చర్చించారు మంత్రి.అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం పచ్చదనం పెంపునకు సంబంధించి గతంలో సింగపూర్ స్థూల ప్రణాళిక ఇచ్చింది..అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంలో పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేస్తూ బ్లూ - గ్రీన్ సిటీగా నిర్మిస్తుంది ప్రభుత్వం.....అమరావతిలో పెద్ద ఎత్తున నిర్మిస్తున్న రోడ్లు,భవనాలు,ఎల్పీఎస్ లే అవుట్ లు,పార్కుల్లో గ్రీనరీ ఏ విధంగా ఉండాలనేదానిపై ఎస్ జె సంస్థ ప్రతినిధులు పలు ప్రణాళికలను మంత్రి ముందుంచారు.

ఇక బుధవారం మధ్యాహ్నం సింగపూర్ లోని మెరీనా శాండ్స్ బే వద్ద ఉన్న శాండ్స్ ఎక్స్ పో అండ్ కన్వెన్షన్ సెంటర్ ను మంత్రి నారాయణ,సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు పరిశీలించారు.ఈ కన్వెన్షన్ సెంటర్ సింగపూర్ లోనే అతిపెద్దది...సుమారు 45 వేల సీటింగ్ తో పలు మీటింగ్ హాల్స్ ఈ కన్వెన్షన్ సెంటర్ లో ఉన్నాయి.ఇదే కన్వెన్షన్ సెంటర్ లో 11 వేల సీటింగ్ ఉన్న బాల్ రూం ఆగ్నేయాసియాలోనే అతి పెద్దది...కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం,ఉపయోగించిన సాంకేతికత గురించి మంత్రి నారాయణకు సింగపూర్ ప్రతినిధులు వివరించారు...ఇప్పటికే అమరావతిలో నాలుగు కన్వెన్షన్ సెంటర్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.సింగపూర్ శాండ్స్ ఎక్స్ పో అండ్ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంలో ఉపయోగించిన లేటెస్ట్ టెక్నాలజీని అమరావతిలో పలు నిర్మాణాల్లో ఉపయపడుతుందని మంత్రి నారాయణ భావిస్తున్నారు...

మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం

రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, జూలై 30 : మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృతమైన నేరమని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం తన క్యాంపు కార్యాలయంలో మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం –దోపిడీని అంతం చేయండి అనే నినాదంతో కూడిన పోస్టర్లను రాష్ట్ర డిజిపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యూమన్ ట్రాఫికింగ్ పాల్పడే వారిపై ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా అనేది వ్యక్తుల స్వేచ్ఛను, హక్కులను, మానవతా విలువలను హరించే అతి ఘోరమైన నేరంగా పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జూలై 30 వ తేదీన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం గా జరువుకుంటున్నారని, ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది మహిళలు చిన్నారులు ఈ మానవ అక్రమ రవాణాకు గురవుతున్నారని తెలిపారు. మానవ అక్రమ రవాణా బాధితుల హక్కుల పరిరక్షణ కోసం ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ నందు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ విభాగం వారి భద్రతే ప్రధాన అంశంగా పనిచేస్తూ చట్టాలను కఠినంగా అమలు చేస్తూ అక్రమ రవాణా దారులకు మరియు వారికి సహకరించే వారికి కఠిన శిక్షలు పడేలా చేయడం ద్వారా వారి నెట్వర్క్ ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా మహిళలు మరియు బాలల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని అక్రమ రవాణా నిర్వహించే వారిని జవాబుదారీ చేయడం అక్రమ రవాణా బాధితులకు రక్షణ మరియు నష్టపరిహారం పునరావాసం తో పాటుగా వారికి తగిన న్యాయం అందించేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలని పోలీసు యంత్రాంగానికి ఆయన దిశా నిర్దేశం చేశారు. ఇటీవల గుంటూరు జిల్లా పరిధిలో పేద కాకాని పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 169/2020 కు సంబంధించిన మానవ అక్రమ రవాణా కేసులో ముద్దాయికి న్యాయస్థానం జీవిత ఖైదు తో పాటు పదివేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కడప జిల్లా ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ సెక్సువల్ ఎక్స్ప్లొటేషన్ కేసులో ముద్దాయికి న్యాయస్థానం ఏడు సంవత్సరాల కఠిన కారాకార శిక్షతోపాటు ఐదు వేల జరిమానాలను విధించడం జరిగిందని తెలిపారు. అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 112 నంబర్ కు ఫోన్ చేయడం ద్వారా లేదా శక్తి యాప్లో ఇల్లీగల్ యాక్టివిటీస్ బటన్ ప్రెస్ చేయడం ద్వారా వాట్సాప్ నంబర్ 79934 85111 డయల్ చేయడం ద్వారా తెలియజేయాల్సిందిగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ కేంద్రాలు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ మధుసూదన్ రెడ్డి ఐజిపి ఏపీఎస్పీ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ రాజకుమారి ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పి శ్రీదేవి రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి టికెట్ తీసుకున్న రోజే
శ్రీవారి దర్శనం



తిరుమల : తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శన పద్ధతిలో దర్శించుకునే భక్తులు శ్రీవాణి టికెట్ల ద్వారా స్వామివారి సేవలో పాల్గొంటారు. శ్రీవాణి టికెట్లపై శ్రీవారి దర్శన విధానంలో తిరుమల తిరుపతి దేవస్థానం మార్పులు చేసింది. ప్రస్తుతం శ్రీవాణి టికెట్‌పై దర్శనానికి మూడు రోజులు పడుతోంది. ఇకపై ఏ రోజు టికెట్ తీసుకుంటే ఆరోజే దర్శనానికి టీటీడీ వీలు కల్పించనుంది. దీనిని ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఉదయం ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టికెట్ పొందిన భక్తులు అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు వైకుంఠం క్యూకాంప్లెక్స్–1 వద్ద రిపోర్టు చేయాల్సి ఉంటుంది. నవంబర్ 1వ తేదీ నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు సంబంధిత అధకారులు తెలువుతున్నారు. శ్రీవాణి టికెట్ల జారీలో ఎలాంటి మార్పు లేదు : శ్రీవాణి టికెట్ల జారీలో ఎలాంటి మార్పు లేదని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్పష్టం చేశారు. యథావిధిగా తిరుమలలో ఉదయం 10 గంటల నుంచి మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యతగా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి టికెట్లు పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకు దర్శనం కల్పిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. శ్రీవాణి టికెట్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి తిరుమల తిరుపతి దేవస్థానం (ా) ప్రవేశపెట్టిన వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ను శ్రీవాణి టికెట్ అంటారు. దీని కోసం భక్తులు తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ. 10,000 విరాళం ఇవ్వాల్సి ఉంటుంది. విరాళం ఇచ్చిన భక్తులు వీఐపీ బ్రేక్ దర్శనం పొందుతారు.

శ్రీవాణి టికెట్ ప్రత్యేకతలు ఇవే

విరాళం ద్వారా లభించే దర్శన అవకాశం: తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ. 10,000 విరాళం ఇచ్చిన భక్తులకు ఈ టికెట్ లభిస్తుంది. వీఐపీ బ్రేక్ దర్శనం: ఈ టికెట్ ద్వారా, భక్తులు సాధారణ భక్తుల కంటే తక్కువ సమయంలో, తక్కువ క్యూలో స్వామివారిని దర్శించుకోవచ్చు. తక్కువ క్యూ: సాధారణంగా భక్తులు గంటల తరబడి క్యూలో వేచి ఉండాల్సి వస్తుంది, కాని శ్రీవాణి టికెట్ ఉన్నవారు త్వరగా దర్శనం చేసుకోవచ్చు. ప్రత్యేక ప్రవేశం: శ్రీవాణి టికెట్తో దర్శనం చేసుకుంటున్న వారికి ఆలయంలో ప్రత్యేక ప్రవేశ అవకాశం దక్కుతుంది. టీటీడీ అభివృద్ధికి తోడ్పాటు: ఈ విరాళం ద్వారా టీటీడీ ఆలయాల అభివృద్ధి, ఇతర సేవా కార్యక్రమాలకు ఉపయోగపడుతుంది.

శ్రీవాణి టికెట్ పొందే విధానం:

టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా ఇతర అధీకృత బుకింగ్ కేంద్రాల ద్వారా విరాళం చెల్లించాలి. విరాళం చెల్లించిన తర్వాత, మీకు వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ జారీ అవుతుంది. ఆ టికెట్తో నిర్ణీత సమయంలో, నిర్ణీత ప్రవేశ ద్వారం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి, దర్శనం చేసుకోవచ్చు.

జగన్ నెల్లూరు పర్యటన షెడ్యూల్

అమరావతి : వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేటి నెల్లూరు పర్యటన షెడ్యూలు విడుదల అయింది. గురువారం ఉదయం 9 గంట లకు తాడేపల్లి నుంచి బయల్దేరి నెల్లూరు చేరుకుంటారు. నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తో జగన్ ములాఖత్ అవుతారు. అనంతరం కాకాణి కుటుంబ సభ్యులను కలిసి, వారితో మాట్లాడతారు. ఆ తర్వాత నెల్లూరు పట్టణంలోనే నివాసం ఉంటున్న నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ ను కలిసి మాట్లాడతారు. తర్వాత జగన్ అక్కడి నుంచి బయల్దేరి తాడేపల్లికి చేరుకుంటారు. అయితే జైల్లో ఉన్న కాకాణిని కలిసిన అనంతరం జిల్లా నాయకులతో జగన్ సమావేశం అవుతారని సమాచారం. ఎలాంటి సమావేశాలకు పోలీసుల అనుమతి లేనప్పటికీ, ప్రసన్న కుమార్ ఇంట్లో ఈ భేటీ జరిగే అవకాశం ఉందని వైసీపీ వర్గాల ఇన్ఫర్మేషన్.

లిక్కర్ కేసులో రూ.11 కోట్లు సీజ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏపీ లిక్కర్ కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బుధవారం ఉదయం హైదరాబాద్ శివారు ప్రాంతంలో పట్టుబడిన రూ. 11 కోట్లను సిట్ అధికారులు సీజ్ చేశారు. ఈ మేరకు విజయవాడ ఏసీబీ కోర్టు లో మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు బ్యాంకు, ట్రెజరీలో డిపాజిట్ చేస్తామని వెల్లడించారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం భారీగా నగదు పట్టుబడటం ఆ పార్టీ నేతలను కంగు తినిపిస్తోంది. ఈ కుంభకోణంలో ఏ–40గా ఉన్న పురుషోత్తం వరుణ్ కుమార్‌ను సిట్ పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. మద్యం కుంభకోణం కేసు నమోదైన తర్వాత ఈ కేసులో కీలక వ్యక్తులు వరుణ్‌ను దేశం దాటించేసినట్లు సమాచారం. అప్పటి నుంచి విదేశాల్లో ఉంటున్న వరుణ్‌కుమార్‌పై లుకౌట్ నోటీసుతోపాటు న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంటు కూడా జారీ చేసింది. తమ దర్యాప్తులో భాగంగా వరుణ్ ప్రమేయాన్ని గుర్తించిన సిట్ అతని నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తోంది. ప్రాథమికంగా పురుషోత్తం వరుణ్‌కుమార్ ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్‌లో 11 కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. గత ఏడాది జులై, ఆగస్టు నెలల్లోనే వరుణ్ విదేశాలకు పారిపోయాడు. సికింద్రాబాద్‌కు చెందిన వరుణ్‌కుమార్ ఇంజనీరింగ్ చదివాడు. హైదరాబాద్‌లోని ఓ కాఫీ షాపులో నెలకు రూ.32,000 వేతనంతో పని చేశాడు. ప్రవాసాంధ్రుడైన ఓ వైద్యుడి ద్వారా రాజ్ కెసిరెడ్డి బృందం మద్యం కుంభకోణం ఉచ్చులోకి వరుణ్‌ను దించింది. పుదుచ్చేరిలోని లీలా డిస్టిలరీస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి వరుణ్ కుమార్‌ను ఏపీ ఆపరేషన్స్ హెడ్‌గా నియమించి, అతని పేరిట వందల కోట్ల రూపాయలు కొల్లగొట్టింది. దర్యాప్తులో దీనికి సంబంధించిన పక్కా ఆధారాలు లభించడంతో సిట్ అధికారులు వరుణ్‌ను నిందితునికిగా చేర్చారు. తమిళనాడులోని ఎస్ఎన్‌జే షుగర్స్ అండ్ ప్రొడక్ట్స్ సంస్థకు సంబంధించిన డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లను రాజ్ కెసిరెడ్డి బెదిరించి వారి అనుబంధ సంస్థ అయిన లీలా డిస్టిలరీస్‌ను తన గుప్పిట్లో పెట్టుకున్నారు. లీలా డిస్టిలరీస్‌తో ఆథరేజేషన్ ఇప్పించి వరుణ్ కుమార్‌ను ఆ కంపెనీకి ఏపీ ఆపరేషన్స్ హెడ్‌గా నియమించారు. అతని పేరిట బ్యాంకు ఖాతా తెరిపించి, 10 కోట్ల రూపాయల వరకు చెక్ పవర్ కల్పించారు. సొంతంగా మద్యం తయారు చేసే కనీస మౌలిక సదుపాయాలు లేని లీలా డిస్టిలరీస్‌కు ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ నుంచి భారీగా మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారు. ఏకంగా రూ.459 కోట్లు జమ: 2020 జూన్ నుంచి 2024 మార్చి మధ్య 21 నెలల్లో బెవరేజెస్ కార్పొరేషన్ ఈ సంస్థ ఖాతాలో ఏకంగా రూ.459 కోట్లు జమ చేసింది. ఈ వ్యాపార పరిమాణం అసాధారంగా ఉన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. అంతేకాదు ఈ డబ్బంతా వెంటవెంటనే వేర్వేరు ఖాతాల్లోకి మళ్లిపోయింది. వాటిని విశ్లేషించిన సిట్ అధికారులు –అందులో అత్యధిక శాతం కల్పిత కంపెనీలతో నిర్వహించిన లావాదేవీలుగా గుర్తించారు. ఈ తరుణంలోనే వరుణ్‌కుమార్‌ను నిందితునిగా చేర్చారు. విదేశాల నుంచి వచ్చిన వరుణ్‌కుమార్‌ను సిట్ తమ అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తోంది. వరుణ్ విప్పే గుట్టు మరెన్ని కట్లపాములను బయటకు తీసుకొస్తుందో అనేది చర్చనీయాంశంగా మారింది. లీలా డిస్టరీస్ ద్వారా 453.97 కోట్ల రూపాయల వరకు మద్యం కొనుగోళ్లకు జమ కాగా వెనక్కి 62 కోట్ల రూపాయల వరకు ముడుపులుగా వచ్చాయని సిట్ తమ తొలి ఛార్జిషీటులో ప్రస్తావించింది.

సూర్య
విజయవాడ
గురువారం
31 జూలై 2025

కాకాణి దుర్మార్గాలు బయటపెడతా

● తప్పులు చేసినోళ్లకి జగన్ పరామర్శలు : మాజీ మంత్రి సోమిరెడ్డి వ్యాఖ్యలు

అమరావతి : మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన తర్వాత మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి దుర్మార్గాలు బయట పెడతానని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. కాకాణిని పరామర్శించేందుకు గురువారం జగన్ నెల్లూరులో పర్యటించనున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పులు చేసి నెల్లూరు జిల్లా జైలులో ఉన్న కాకాణి గోవర్ధన్రెడ్డి అంతమంచి వాడా అని సోమిరెడ్డి ప్రశ్నించారు. జగన్ వల్ల చాలా మంది జైలు పాలయ్యారని, అలాంటి వాళ్లను పరామర్శించకుండా నెల్లూరు జగన్ ఎందుకు వస్తున్నాడని ప్రశ్నించారు. గత ప్రభుత్వం తెచ్చిన లిక్కర్ పాలసీకి సంబంధించి జగన్ మాట విని చెవిరెడ్డి, కసిరెడ్డి, ధనుంజయరెడ్డి ఇలా చాలా మంది జైలుకు వెళ్లారని, వాళ్ల కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించడంలేదని నిలదీశారు. పాలు చేసి జైలుకు వెళ్లిని వారి కోసం జగన్ వస్తున్నందుకే పోలీసులు ఆంక్షలు విధించారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

సింగపూర్ పర్యటన సూపర్ సక్సెస్

ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు.

నిర్విరామంగా సమావేశాలు-సందర్శనలు

మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది.

ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా

మొత్తం పర్యటనలో సింగపూర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్ కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు సింగపూర్ లోని తెలుగు ప్రజలు చూపిన అత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

చేనేత రంగాన్ని ఆదుకోండి

● కేంద్ర ప్రభుత్వం తక్షణ మే సహకారం అందించాలి

● పార్లమెంటులో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ఏపీ స్టేట్ బ్యూరో : పార్లమెంట్ సమావేశాల్లో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నియమం 377 పై ప్రశ్నించారు. రాయలసీమ ప్రాంతంలో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు సరిగ్గా పండకపోయినా, అక్కడి ప్రజలు తమ జీవనోపాధిగా చేనేతను ఎంచుకొని, తరతరాలుగా ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 3.5 లక్షల మంది చేనేత కార్మికులు ఉన్నారని, వారిలో చాలామంది వృద్ధులు అయినప్పటికీ ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం కొన్ని మంచి కార్యక్రమాలు తీసుకువచ్చిందని ఆయన చెప్పారు. ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వారికి నెలకు రూ. 4,000 చొప్పున 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ ఇవ్వడం, చేనేత యూనిట్లకు 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ప్రకటించడం వంటి విషయాలను ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా ఈ రంగం నిలబడడం కష్టమని పేర్కొంటూ, కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు.

1. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తీసేయాలని,
2. చేనేత చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని,
3. నకిలీ పవర్లూమ్ ఉత్పత్తులపై చర్యలు తీసుకోవాలని,
4. ఆధునిక యంత్రాలపై సబ్సిడీ ఇవ్వాలని కోరారు.

"ఇవి చిన్న విషయాలు కావు... మన సంస్కృతి, సంప్రదాయాల్ని కాపాడే ఆయువులు," అని అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. చేనేత కళ ద్వారా మన దేశ సంప్రదాయాన్ని నిలిపే ఈ వృత్తికి ప్రభుత్వం మరింత బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు.

ఏపీపీఎస్సీ స్కీనింగ్ పరీక్ష నిర్వహణలో కీలక మార్పు

అమరావతి : ఏపీపీఎస్సీ లో స్కీనింగ్ పరీక్ష నిర్వహణకు అనుసరించే విధానానికి ప్రభుత్వం స్వస్తి చెప్పింది. నిరుద్యోగులకు ప్రయోజనం కలిగేలా సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఏపీపీఎస్సీ పరీక్ష స్కీనింగ్ విధానంలో కీలక మార్పు తీసుకొచ్చింది. ప్రత్యక్షంగా జరిగే ఉద్యోగ నియామకాల్లో 25 వేల మంది అభ్యర్థులు దాటినప్పుడు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణను అనుసరించారు. అయితే ఇప్పుడు ఈ విధానానికి రద్దు చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మరో రెండు రోజుల్లో అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనుంది. ఇప్పటికే ప్రభుత్వం ఇందుకు సంబంధించిన విధి విధానాలను పూర్తి చేసింది. అన్నదాత సుఖీభవ పథకంలో అర్హత సాధించి జాబితాలో పేర్లు ఉన్న రైతులు ఈ కేవైసీ, బయోమెట్రిక్ ని తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లు రైతులకు సూచించారు. ఈ పథకంలో అర్హత పొందిన రైతుల జాబితాలను ఇప్పటికే సచివాలయాల్లో ప్రదర్శించారు. రైతులందరూ ఈ జాబితాలను పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. అయితే ఈ కేవైసీ, బయోమెట్రిక్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. సాధించిన రైతుల పేర్లను మరో రెండు రోజుల్లో అన్నదాత సుఖీభవ పథకం నిధులను విడుదల చేయనుంది. ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి ఒకొక్క రైతు ఖాతాల్లో తొలి విడతగా రూ.7 వేలు జమ చేస్తారని చెబుతున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే పీఎం కిసాన్ నిధులు రెండు వేల రూపాయలు కాగా, రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా ఐదు వేల రూపాయలు జమ చేయనునట్లు అధికారులు తెలిపారు. రైతులు ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల

● తొలి విడత రైతు ఖాతాల్లో రూ 7 వేలు జమ ● ఇందులో రూ 2 వేలు ప్రధాని కిసాన్ నిధులు

● గ్రామ వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితా ప్రదర్శన

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో...

ఖరీఫ్ సీజన్ ప్రారంభయినా ఇంకా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయకపోవడంపై రైతులు ఒకింత అసంతృప్తిగా ఉన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయినా తమకు విత్తనాల కొనుగోలుకు, యూరియా, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు అవసరమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయకపోవడంపై ఇబ్బందులు.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే పీఎం కిసాన్ పథకం నిదులతో కలిపి విడుదల చేయాలని నిర్ణయించడంతో ఇంత ఆలస్యమయిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ పథకం అర్హులైన అన్నదాతలందరికీ వర్తిస్తుందని చెబుతున్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవకు సంబంధించిన నిధులను సిద్ధం చేసినట్లు తెలసింది.

ఏడాదికి మూడు విడతలుగా...

అన్నదాత సుఖీభవ పథకం కింద పీఎం కిసాన్ పథకం తరహాలోనే ఏడాదికి మూడు విడతలుగా జమ చేస్తామని చంద్రబాబు తరచూ చెబుతున్నారు. వచ్చే నెలలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చేరెండువేలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేల రూపాయలు నిధులు ఇచ్చిమొత్తం ఏడువేల రూపాయలు జమచేయాలని భావిస్తుంది. వ్యవసాయ శాఖ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన లబ్దిదారులను గుర్తించింది. కౌలు రైతులకుకూడా ఈ పథకంవర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్ లో 47.77 లక్షల రైతు కుటుంబాలను అర్హులుగా గుర్తించినట్లు తెలిసింది. అయితే ఆగస్టు 2వ తేదీన అర్హులైన అందరికీ, పీఎం కిసాన్ పథకం వర్తించే వారందరితో పాటు కౌలు రైతులకు కూడా డబ్బులు చెల్లిస్తామని అధికారులు చెబుతున్నారు.

విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణ

● ఫలించిన సీఎం చంద్రబాబు కృషి ● హజ్ యాత్రికులు వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు

● చంద్రబాబు, ఫరూక్, కేంద్ర మైనారిటీ శాఖకు ధన్యవాదాలు ● షేక్.అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మరియు ఏపీ హజ్ కమిటీ సభ్యులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం విమానాశ్రయ ఎంబార్కేషన్ పాయింట్ ను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాసిన లేఖ కు స్పందిస్తూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విజయవాడను హజ్ ఎంబార్కేషన్ పాయింట్ గా ప్రకటిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మరియు ఏపీ హజ్ కమిటీ సభ్యులు అబ్దుల్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయవాడను తిరిగి ఎంబార్కేషన్ పాయింట్ గా చేర్చడం ముస్లిం యాత్రికుల కు పెద్ద ఊరట అని తెలిపారు.

ముస్లిం సోదరులు ఇక పై హజ్ యాత్ర కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, మన రాష్ట్రం నుంచే హజ్ యాత్ర ప్రారంభించవచ్చని తెలిపారు. ఈ నిర్ణయంతో మన రాష్ట్రంలోని యాత్రికులకు ప్రయాణ శ్రమ తగ్గుతుందని తెలిపారు. భవిష్యత్తులో విజయవాడ హజ్ ఎంబార్కేషన్ పాయింట్ వద్ద మరిన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్ కు, ముఖ్యంగా కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖ రీజియన్ అభివృద్ధికి 1941 ఎకరాలు

● భూసమీకరణకు గ్రీన్సిగ్నల్ ● ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నం,విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో భూ సమీకరణకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. విశాఖ రీజియన్ అభివృద్ధి కోసం ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించింది. 3 జిల్లాల పరిధిలో 1941.19 ఎకరాల భూసమీకరణకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ జిల్లాలోని ఆనందాపురం, పద్మనాభం మండలాల్లో 1132.09 ఎకరాలు, విజయనగరం జిల్లా డెంకాడ, భోగాపురం మండలాల్లో 25.41 ఎకరాలు, అనకాపల్లి జిల్లాలో సబ్బవరం, అనకాపల్లి మండలాల్లో 783.69 ఎకరాల భూ సమీకరణ చేయనున్నారు. భూ సమీకరణ ప్రక్రియ కోసం భీమునిపట్నం, విజయనగరం, అనకాపల్లి ఆర్డీవోలకు బాధ్యతలు అప్పగించారు. తగు చర్యలు తీసుకోవాలని విశాఖ కమిషనర్ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కె. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాజధాని అమరావతిలో చేపట్టబోయే సీఆర్డీఏ పరిధిలో భూసమీకరణకు సంబంధించి నిబంధనలను సర్కార్ విడుదల చేసింది. అమరావతికి అనుబంధంగా విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, రైల్వే లైన్లు వంటి కీలకమైన మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలోని రాజధానికి మినహా, మిగతా సీఆర్డీఏ ప్రాంతం మొత్తానికి ఇవి వర్తిస్తాయి. 2014లో ప్రకటించిన భూసమీకరణ నిబంధనల్నే దాదాపుగా సీఆర్డీఏ ప్రాంతానికీ వర్తింపజేస్తున్నారు. 28 గ్రామాల ప్రజలకు అమలు చేసిన ప్యాకేజీనే భవిష్యత్లో భూసమీకరణలో భూములిచ్చే రైతులకూ దాదాపుగా వర్తింపజేయబోతున్నారు.

పట్టా భూములకు మెట్ట భూములైతే అభివృద్ధి చేసిన లేఅవుట్లో ప్రతి ఎకరానికి 1000 గజాల నివాస, 250 చదరపు గజాల వాణిజ్య ప్లాట్ చొప్పున ఇస్తారు. జరీబు భూములకు ప్రతి ఎకరానికి 1000 చదరపు గజాల రెసిడెన్షియల్, 450 చదరపు గజాల కమర్షియల్ స్థలాలు ఇవ్వనున్నారు. వివిధ కేటగిరీల అసైన్డ్ భూములకు, అభ్యంతరాల్లేని, అభ్యంతరకర ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నవారికి కేటగిరీల వారీగా వేర్వేరు ప్యాకేజీలతో ప్రకటించారు. తొలి

సంవత్సరం మెట్ట భూములకు ఎకరానికి రూ.30,000లు, జరీబు భూములకు ఎకరానికి రూ.50,000ల చొప్పున కౌలు చెల్లిస్తారు. మరుసటి సంవత్సరం నుంచి ప్రతి ఏటా 10 శాతం చొప్పున కౌలు మొత్తం పెరుగుతుంది. పట్టా భూములు, 1954 సంవత్సరానికి ముందు, ఆ తర్వాత అసైన్ చేసిన భూములు, మాజీ సైనికులు, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధుల భూములకు మాత్రమే ప్రభుత్వం కౌలు చెల్లిస్తుంది. మిగతా కేటగిరీల భూములకు కౌలు వర్తించదు.

నెలకు 5 వేల చొప్పున పింఛన్ : నిమ్మ, సపోటా, జామ వంటి తోటలు ఉన్న భూములకు లక్ష చొప్పున పరిహారం చెల్లిస్తారు. ఇది ఒకసారే వర్తిస్తుంది. భూసమీకరణలో భూములను తీసుకునే గ్రామాల్లో భూమిలేని నిరుపేదలు, వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోతుండటంతో వారికి నెలకు రూ.5000ల చొప్పున పదేళ్ల పాటు సర్కార్ పింఛను చెల్లిస్తుంది. బలహీనవర్గాల ప్రజలకు ఇళ్లను నిర్మించిన కాలనీలను భూసమీకరణ నుంచి మినహాయించనున్నారు. విస్తరించిన గ్రామ కంఠాలను సైతం ఇందులో మినహాయించనున్నారు. భూసమీకరణ నిర్ణయాన్ని ప్రకటించిన తేదీ నాటికి ఉన్నవాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్లు, రోవర్ల, ఇతర ఆధునిక టెక్నాలజీలతో నిర్వహించిన సర్వేల ద్వారా వాటి సరిహద్దులను నిర్ణయిస్తారు.

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి Up to 30.09.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, ADGL and all other 6 months tenure gold loans upto 31.12.2024 and MSGB, SME Suvarna & EMI due upto 30.06.2025. Also those gold loans where interest is due and not paid up to 30.06.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 30-08-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

ANANTAPUR DISTRICT - ANANTAPUR-NEW: 1517000007, 1517000011, 1517000023, 1517000033, 1517000035, 1517000068, 1517000070, 1517000079, 1517000097, 1517000110, 1517000122, 1517000137, 1517000149, 1517000150, 1517000187, 151701631, 151701658, 151701964, 151702059, 151702091, 151702159, 151702169, 151702176, 151702184, 151702203, 151702208, 151702210, 151702219, 151702235, 151702242, 151702243, 151702256, 151702272, 151702277, 151702283, 151702287, 151702289, 151702305, 151702309, 151702311, 151702325, 151702342, 151702348. **ANANTAPUR-RAMNAGAR:** 2798000015, 2798000016, 2798000020, 2798000022, 2798000023, 2798000024, 2798000042, 2798000059, 2798000062, 2798000078, 2798000079, 2798000083, 2798000086, 2798000087, 2798000105, 2798000118, 2798000121, 2798000122, 2798000123, 2798000127, 2798000149, 2798000153, 2798000160, 2798000166, 2798000169, 2798000170, 2798000177, 2798000180, 2798000188, 2798000192, 2798000211, 2798000217, 2798000223, 2798000257, 2798000260, 2798000270, 2798000278, 2798000285, 2798000292, 2798000293, 2798000296, 2798000317, 2798000320, 2798000344, 2798000347, 2798000354, 2798000381, 2798000404, 2798000412, 2798000413, 2798000422, 2798000428, 279800081, 279802567, 279802605, 279802617, 279802638, 279802649, 279802763, 279802988, 279803282, 279803389, 279803435, 279803451, 279803465, 279803528, 279803588, 279803592, 279803670, 279803677, 279803706, 279803719, 279803747, 279803750, 279803757, 279803766, 279803778, 279803781, 279803783, 279803785, 279803786, 279803788, 279803789, 279803790, 279803809, 279803822, 279803835, 279803845, 279803847, 279803852, 279803855, 279803861, 279803865, 279803867, 279803874, 279803876, 279803882, 279803888, 279803901, 279803905, 279803922, 279803931, 279803934, 279803940, 279803943, 279803958, 279803959, 279803960, 279803968, 279803971, 279803987, F25215. **ANANTAPUR-RK NAGAR:** 3113000013, 3113000040, 3113000048, 3113000062, 3113000072, 3113000088, 3113000131, 3113000138, 3113000151, 3113000158, 3113000160, 3113000175, 3113000185, 3113000189, 3113000191, 3113000195, 3113000206, 3113000211, 3113000243, 3113000294, 311302295, 311302533, 311302546, 311302548, 311302553, 311302586, 311302619, 311302653, 311302658, 311302669, 311302714, 311302717, 311302735, 311302750, 311302753, 311302777, 311302784. **ANANTAPUR-TILAK ROAD:** 3274000012, 3274000106, 3274000186, 3274000200, 3274000201, 3274000213, 3274000232, 3274000272, 3274000274, 3274000328, 327403308, 327403637, 327403662, 327403689, 327403814. **ANANTAPUR-VIDYUTH NAGAR:** 4386000003, 4386000028, 4386000034, 4386000060, 4386000082, 4386000093, 4386000112, 4386000178, 4386000205, [illegible] 1558000113, 1558000120, 1558000126, 1558000133, 1558000141, 1558000149, 1558000151, 1558000153, 1558000155, 1558000156, 1558000157, 1558000158, 1558000167, 1558000177, 1558000184, 1558000187, 1558000188, 1558000189, 1558000198, 1558000203, 1558000204, 1558000210, 1558000218, 1558000248, 1558000249, 1558000251, 1558000253, 1558000262, 1558000266, 1558000267, 1558000269, 1558000271, 1558000276, 1558000300, 1558000302, 1558000308, 1558000314, 1558000322, 1558000330, 1558000360, 1558000366, 1558000370, 1558000376, 1558000380, 1558000384, 1558000394, 1558000402, 1558000408, 1558000414, 1558000423, 1558000425, 1558000434, 1558000445, 1558000454, 1558000455, 1558000467, 1558000469, 1558000479, 1558000480, 1558000481, 1558000491, 1558000494, 1558000503, 1558000511, 1558000524, 1558000526, 1558000546, 1558000547, 1558000592, 1558000593, 1558000595, 1558000606, 1558000634, 1558000639, 1558000640, 155804680, 155804714, 155804723, 155804795, 155805346, 155805373, 155805913, 155806053, 155806362, 155806369, 155806393, 155806482, 155806509, 155806511, 155806525, 155806533, 155806537, 155806615, 155806629, 155806649, 155806657, 155806743, 155806747, 155806753, 155806759, 155806768, 155806773, 155806774, 155806780, 155806782, 155806785, 155806804, 155806813, 155806814, 155806826, 155806831, 155806852, 155806861, 155806876, 155806882, 155806883, 155806888, 155806891, 155806894, 155806895, 155806900, 155806901, 155806902, 155806903, 155806907, 155806911, 155806916, 155806928, 155806930, 155806939, 155806944, 155806951, 155806967, 155806968, 155806980, 155806981, 155806982, 155806989, 155806991, 155806992, 155806993, 155806995, 155806996, 155806997, 155807001, 155807003, 155807005, 155807009, 155807012, 155807017, 155807037, 155807043, 155807049, 155807052, 155807053, 155807055, 155807059, 155807069, 155807072, 155807073, 155807078, 155807089, 155807094, 155807095, 155807112, 155807114, 155807133, 155807135, 155807136, 155807141, 155807145.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 11-09-2025 ఉ.10.00 గం.లకు **Anantapur-New:** First Floor, KVR Towers, 10/440-1, Subhash Road, Opposite Big C Mobiles, Anantapur, Andhra Pradesh, 515001. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్

సూర్య
విజయవాడ
గురువారం
31 జూలై 2025



కొత్త సహకార శకం ఆరంభం!

భారతదేశ అభివృద్ధిలో కోఆపరేటివ్ రంగానికి ప్రత్యేక స్థానం ఉంది. “ఒక్కరి కోసం అందరూ – అందరి కోసం ఒక్కరూ” అనే సూత్రంతో ముందుకు సాగేఈ సహకార ఉద్యమం అనేక దశాబ్దాలుగా రైతులకు, కార్మికులకు, చిన్న వ్యాపారులకు మద్దతుగా నిలుస్తోంది. అయితే మారుతున్న కాలంలో కొత్త అవసరాలు, సాంకేతికత, మార్కెట్ పోటీకి అనుగుణంగా ఈ రంగంలో మార్పులు చేయాల్సిన అవసరం తలెత్తింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా 2025 జూలై 24న జాతీయ సహకార విధానం 2025-2045ను దేశానికి అందించారు. ఇది కేవలం ఒక పాలసీ మాత్రమే కాదు, ఇది సహకార రంగానికి దశదిశలుగా మార్గదర్శకం, మార్పును తెచ్చే మాస్టర్‌ప్లాన్. ఈ కొత్త విధానం ప్రధానంగా గ్రామీణ అభివృద్ధి, ఆర్థిక సమానత్వం, మహిళా సాధికారత, యువత లో భాగస్వామ్యం, వెనుకబడిన వర్గాల ఆధిక్యంపై దృష్టి సారిస్తుంది. సహకార సంస్థలను ఆధునీకరించటం, కొత్త రంగాల్లో ప్రవేశపెట్టటం, డిజిటలైజేషన్ చేయటం వంటి అనేక మార్గాల ద్వారా ఇది సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుంది. జాతీయ సహకార విధానం 2025–2045 దేశంలోని సహకార రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకొని రూపొందించబడింది. ఇది 2002లో అమలులోకి వచ్చిన పాత విధానానికి బదులుగా ముందుండి 20 సంవత్సరాల పాటు మార్గదర్శకంగా వ్యవహరించనుంది. గత కొంతకాలంగా సహకార రంగం కేవలం వ్యవసాయరంగానికే పరిమి తమై ఉంది. వ్యవసాయేతర రంగాల్లో సహకార వ్యవస్థలు పెద్దగా కనిపించ పోవడం, నూతన సాంకేతికతకు సరిపడే విధంగా సంస్థలు అభివృద్ధి చెందకపోవడం, యువత, మహిళల భాగస్వామ్యం తక్కువగా ఉండడం వంటి సమస్యలను ఈ కొత్త విధానం పరిష్కరించాలనే ఉద్దేశంతో రూపొందించబడింది.

ఈ విధానం ప్రకారం దేశంలోని ప్రతి గ్రామానికి కనీసం ఒక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేలా చర్యలు తీసుకుంటారు. 2026 ఫిబ్రవరి నాటికి రెండు లక్షల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ విధానాన్ని రూపొందించే సమయంలో ప్రతి రాష్ట్ర ప్రభుత్వం, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సహకార సంస్థలు, వ్యవసాయ, రైతు, వినియోగదారుల సంఘాలతో సంప్రదింపులు జరిపారు. ఇది కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య సమన్వయానికి నిదర్శనంగా నిలుస్తోంది.రైతులకు ఈ విధానం ద్వారా రుణాల లభ్యత, ఉత్పత్తుల నిల్వ కోసం గిడ్డంగులు, ప్రాసెసింగ్ కేంద్రాలు, మార్కెట్ లభ్యత వంటి ఎన్నో లాభాలు అందుతాయి. చిన్న రైతులు కూడా సహకార వ్యవస్థలో భాగమై నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లో మంచి ధరకు విక్రయించగలుగుతారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకంగా మారుతుంది. ఉత్పత్తుల ధరల స్థిరత, నిల్వ సదుపాయాలు, ప్రాసెసింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయి.

మహిళలకు ఈ విధానం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే సహకార సంఘాల ద్వారా వారు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించగలుగుతారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు గృహవ్యవస్థ ఆధారంగా చిన్న వ్యాపారాలు ప్రారంభించి, కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవచ్చు. అలాగే మహిళా నాయకత్వాన్ని సహకార రంగంలో ప్రోత్సహించేలా ఈ విధానం రూపుదిద్దుకుంది.

యువతకు ఈ విధానం ఆశాజనకంగా మారుతుంది. కొత్త సాంకేతికతతో కూడిన వ్యవసాయం, మార్కెటింగ్, డిజిటల్ సేవలు, మొబైల్ అనువర్తనాలు వంటి విభాగాల్లో యువత పాల్గొనవచ్చు. యువత ఆధారిత సహకార సంస్థలు ఏర్పడటంతో వారి క్రియాశీలత, నూతన ఆలోచనలు సహకార రంగాన్ని మరింత బలోపేతం చేస్తాయి. యువతకు అవసరమైన శిక్షణ, పెట్టుబడి, నైపుణ్య అభివృద్ధి వంటి అంశాల్లో కూడా ఈ విధానం దృష్టి సారిస్తోంది. వెనుకబడిన, గిరిజన వర్గాలకు ఈ విధానం ద్వారా సమానమైన అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో జీవించే గిరిజనులు వారి స్థానిక వనరులను ఉపయోగించుకుని ఉపాధి అవకాశాలు పొందవచ్చు. వన్య వనరుల ఆధారంగా ఉత్పత్తులు తయారు చేయడం, వాటిని మార్కెటింగ్ చేయడం ద్వారా ఆదాయ వనరులు పెరుగుతాయి. ఇది ఆ వర్గాల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుంది. ఇప్పటివరకు సహకార సంస్థల మధ్య పరస్పర సంబంధాలు సరిగా లేకపోవడం ఒక ప్రధాన సమస్యగా నిలిచింది. కొత్త విధానంలో మాత్రం గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి సహకార సంస్థల మధ్య సమన్వయాన్ని పెంపొందించే చర్యలు తీసుకుంటారు. అంతేకాక, అన్ని సహకార సంస్థలకు ఒకే డిజిటల్ వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా సమాచారం వేగంగా పొందే వీలుంటుంది. లావాదేవీలు పారదర్శకంగా జరిగేలా మారుతుంది.

కొత్త రంగాల్లో సహకార సంస్థలను ప్రవేశపెట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పర్యాటకం, ప్రయాణ సేవలు, హోటల్ నిర్వహణ, విద్య, ఆరోగ్య సేవలు, గృహ నిర్మాణం వంటి విభాగాల్లో సహకార సంఘాలు సేవలందించగలవు. ఇలా వృద్ధి చెందుతున్న రంగాల్లో సహకార వ్యవస్థలు కూడా తమ స్థానం కల్పించుకోవడం ద్వారా, నూతన ఉపాధి అవకాశాలు మరియు ప్రజల భాగస్వామ్యం పెరుగుతాయి. ఆర్థికంగా సహకార సంస్థలు మరింత బలోపేతం కావడానికై ప్రత్యేక నిధులు ఏర్పాటు చేస్తారు. సహకార బ్యాంకులకు రుణాల మంజూరు, రుణ భద్రత నిధుల ఏర్పాట్లు, పెట్టుబడుల అందుబాటులోకి తీసుకురావడం వంటి చర్యల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు దోహదం చేస్తారు. సహకార సంస్థ నిబంధనలను సరళతరం చేయడం, లైసెన్సులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు డిజిటల్ పద్ధతిలో జరిగేలా మార్పడం వంటి ఆధునీకరణ చర్యలు చేపడతారు. ఈ విధానం అమలులోకి రావడం ద్వారా భారతదేశంలో సహకార రంగం కొత్త దిశలో ప్రయాణించనుంది. గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి, మహిళా సాధికారత, యువతకు ఉపాధి, వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పన వంటి అనేక దిశల్లో ఇది ప్రభావం చూపుతుంది. ప్రజల భాగస్వామ్యంతో సహకార వ్యవస్థ బలోపేతం అవుతుంది. డిజిటల్ పరిజ్ఞానంతో, పారదర్శకతతో, సమన్వయంతో ఈ రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించనుంది. ఇది కేవలం పాలసీ పత్రం మాత్రమే కాదు. ఇది భవిష్యత్తులో సామూహిక అభివృద్ధికి ఆధారస్తంభంగా మారే మార్గదర్శిని. ప్రతి ఒక్క భారత పౌరుడి అభివృద్ధికి, దేశ ఆర్థిక స్వావలంబనకు, సమాజంలో సమానత్వ స్థాపనకు ఈ జాతీయ సహకార విధానం ఒక శక్తివంతమైన సాధనం.

ప్రపంచానికి కామన్ కరెన్సీ వచ్చిందోయ్!

- ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు
- కొత్త ఆవిష్కరణలతో ప్రథమ స్థానంలో క్రిప్టో కరెన్సీ
- ప్రపంచ దేశాలు న్యాయబద్ధత కల్పిస్తున్న స్థాయికి అభివృద్ధి
- పెరిగిన ఇంటర్నేషనల్ ట్రాన్స్ఫర్లు, పెట్టుబడుల విధానాలు
- పదిహేనేళ్లలో అనూహ్యమైన వృద్ధిని సాధించిన క్రిప్టో కరెన్సీలు

తేజస్విని
హైదరాబాద్

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కారణమవుతోన్న కొత్త ఆవిష్కరణల్లో క్రిప్టో కరెన్సీ (డిజిటల్ కరెన్సీ) ప్రథమ స్థానంలో నిలుస్తోంది. ఇది కేవలం డిజిటల్ రూపంలోనే ఉండే, బ్యాంకుల ఆధీనంలో కాకుండా స్వతంత్రంగా పనిచేసే డబ్బు రూపం. మొదట్లో ఇది సాంకేతిక వర్గాలకే పరిమితమైన ఓ ప్రయోగాత్మక ఆవిష్కరణగా కనిపించినా, నేడు ప్రపంచ దేశాలు న్యాయబద్ధత కల్పిస్తున్న స్థాయికి అభివృద్ధి చెందింది. 2009లో బిట్కాయిన్ అనే మొదటి క్రిప్టో కరెన్సీ వచ్చాక, ఈ రంగం ఓ కొత్త ఆర్థిక యుగానికి నాంది పలికింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఈ కరెన్సీ రూపాలు మాత్రమే మారలేదు బీప్రపంచవ్యాప్తంగా మన ద్రవ్య విధానాలు, ద్రవ్యలావాదేవీలు, డబ్బు విలువలపై కూడా ప్రభావం చూపే స్థాయికి ఇది ఎదిగింది.

ప్రస్తుతానికి ఎల్సల్వడార్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ వంటి కొన్ని దేశాలు బిట్కాయిన్ను చట్టబద్ధ కరెన్సీగా గుర్తించాయి. అంతేకాక, మరెన్నో దేశాల్లో క్రిప్టో కరెన్సీలను న్యాయబద్ధ డిపాజిట్ల రూపంలో, ఆస్తుల రూపంలో, లేదా నివేశ అవకాశాలుగా పరిగణిస్తూ వాటిపై నియంత్రణలతో పాటు వినియోగానుకూల విధానాలు రూపొందిస్తున్నారు. ఈ మార్పులు కేవలం ఆర్థిక రంగానికే పరిమితం కావడం లేదుబీ వ్యాపార లావాదేవీలు, ఇంటర్నేషనల్ ట్రాన్స్ఫర్లు, పెట్టుబడుల పెట్టే విధానాలు, డేటా భద్రత, ప్రభుత్వాల మధ్య డబ్బు బదిలీలు వంటి అనేక అంశాల్లో క్రిప్టో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోంది .ఇప్పటి వరకూ మనం సాంప్రదాయ కరెన్సీలను కేంద్ర బ్యాంకుల ఆధీనంలోనే ఉపయోగిస్తూ వచ్చాం. అయితే, క్రిప్టో కరెన్సీ వాటికి ప్రత్యామ్నాయంగా మారడం అనేది ప్రపంచ ఆర్థిక నిర్మాణాన్ని తిరగరాయే స్థాయిలో మార్పును సూచిస్తోంది. ఇది డిజిటల్ స్వతంత్రత, అంతర్జాతీయ పరస్పర లావాదేవీల వేగం, లాగత తక్కువతనం, మరియు పారదర్శకత వంటి అంశాలను ఒకేచోట కలిపిన ఆధునిక ఆర్థిక సాధనం.ప్రపంచమంతటా ఉన్న ప్రజలు ఈమార్పును స్వీకరిస్తున్నారు.

క్రిప్టో కరెన్సీ పుట్టుక 2008లో ‘సాతోషి నాకమోటో’ అనే నామమాత్రపు వ్యక్తి లేదా సమూహం బిట్కాయిన్ అనే డిజిటల్ కరెన్సీకి రూపకల్పన చేసిన సమయంలో మొదలైంది. 2009లో బిట్కాయిన్ను అధికారికంగా విడుదల చేయడం ద్వారా ప్రపంచంలో తొలిసారిగా డిసెంట్రలైజ్డ్ కరెన్సీకి నాంది పలికారు. బ్యాంకులు, ప్రభుత్వాల మధ్య కలిగే లావాదేవీల ఆధిపత్యాన్ని చెరిపేయాలని, ప్రజల చేతుల్లోనే ఆర్థిక నియంత్రణ ఉండాలని ఈ ఆలోచనను ముందుకు తెచ్చారు. ఈ కరెన్సీకి ఆధారంగా పనిచేసే టెక్నాలజీ “బ్లాక్చెయిన్”. ఇది ఒక రకం డిజిటల్ లెడ్జర్, దీనిలో ఒకసారి నమోదైన సమాచారం మార్చలేని విధంగా నిలిచిపోతుంది. ఇది పారదర్శకత, భద్రత, మరియు మానవీయ జోక్యానికి అవకాశం లేకుండా ఉండే విధంగా రూపొందించబడింది.

క్రిప్టో కరెన్సీలు గడిచిన పదిహేనేళ్లలో అనూహ్యమైన వృద్ధిని సాధించాయి. బిట్కాయిన్తో ప్రారంభమైన ఈ విప్లవం తరువాత ఇథీరియం, రిపుల్, లైట్కాయిన్, డాజ్కాయిన్, టెథర్ వంటి వేలాది క్రిప్టో కరెన్సీలు వెలుగు చూశాయి. ఇవి కేవలం ఆన్లైన్ ట్రేడింగ్కి కాకుండా, రియల్ టైమ్లో వ్యాపార లావాదేవీలు, సేవల కొనుగోళ్లు, అంతర్జాతీయ నగదు బదిలీలు వంటి కార్యకలాపాల్లో వినియోగించబడుతున్నాయి. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాల్లో క్రిప్టో వాడకానికి చట్టబద్ధత, మద్దతు పెరుగుతుండటంతో దీని స్థిరత కూడా పెరిగింది.

ప్రపంచంలో కొన్ని దేశాలు ఇప్పటికే క్రిప్టో కరెన్సీకి చట్టబద్ధత కల్పించాయి. ఎల్ సాల్వడార్ అనే చిన్న దేశం 2021లో బిట్కాయిన్ను చట్టబద్ధ కరెన్సీగా ప్రకటించి, ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. దాంతో పాటు, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ కూడా దీనిని అధికారిక కరెన్సీగా స్వీకరించింది. సింగపూర్, జర్మనీ, జపాన్, కెనడా, యూఎస్ఏ వంటి దేశాల్లో క్రిప్టోను చట్టబద్ధ పెట్టుబడి సాధనంగా, లేదా ఆస్తులుగా గుర్తిస్తున్నారు. కొన్ని దేశాల్లో ప్రజలు బ్యాంకులలో క్రిప్టో డిపాజిట్లు కూడా వేసుకునే అవకాశాలు ఏర్పడ్డాయి. ఇది ఈ రంగానికి వచ్చిన గౌరవాన్ని సూచించే అంశం.

క్రిప్టో కరెన్సీ వ్యవస్థ మనం డబ్బును ఎలా చూస్తున్నామో మార్చేస్తోంది. ఇది దేశాధినేతలకూ, బ్యాంకులకూ ఉండే అధికారాన్ని తగ్గించడం తోపాటు, వ్యక్తిగత స్వేచ్ఛ, గోప్యత, భద్రత వంటి అంశాల్లో పెరుగుదల తీసుకొస్తోంది. ఓ వ్యక్తి పాస్వర్డ్ను ఉపయోగించి ప్రపంచంలోని ఎక్కడినుంచైనా తన డిజిటల్ వాలెట్కి యాక్సెస్ పొందగలడు. ఇది ప్రత్యేకంగా, బ్యాంక్ ఖాతాలు అవసరం లేకుండా, మధ్యవర్తులు లేకుండా, తక్కువ ఖర్చుతో వేగవంతమైన లావాదేవీలకు అవకాశం కల్పిస్తుంది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న వలస కార్మికులు, చిన్న వ్యాపారులు, ఆన్లైన్ వృద్ధి చెందుతున్న సంస్థలకు క్రిప్టో కరెన్సీలు ఎంతో ఉపయోగకరంగా మారాయి. ఉదాహరణకు, ఓ భారతీయ ఉద్యోగి అమెరికాలో పనిచేస్తూ తన కుటుంబానికి మనదేశానికి డబ్బు పంపించాలంటే మద్దతుగా ఉన్న బ్యాంకుల ద్వారా రోజులు పడుతా యి, ఫీజులు అధికంగా ఉంటాయి. కానీ క్రిప్టో కరెన్సీ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో సురక్షితంగా డబ్బును పంపగలడు. అంతేకాకుండా, క్రిప్టో కరెన్సీల ద్వారా అభివృద్ధి చెంద తున్న దేశాల్లో బ్యాంకింగ్ సేవలు అందని ప్రాంతాల్లోనూ ప్రజలు ఆర్థిక వ్యవహారాల్లో పాలుపంచుకునే అవకాశాలు లభిస్తున్నాయి. ఇది ఆర్థిక సమానత్వం కోసం బలమైన పునాది వేశింది. డిజిటల్ వాలెట్లు, మొబైల్ యాప్స్ ద్వారా చెల్లింపులు, సంపాదన, ఆదాయంబీఅన్నీ ఒక్క ఫోన్లో చేయగలుగుతున్నాం.

క్రిప్టోకరెన్సీప్రాథమిక ప్రయోజనాల్లో ఒకటి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాణ్యాల మధ్య మార్పిడి ప్రక్రియను చాలా సులభతరం చేయడం. డాలర్, రూపాయి, దీనార్, యూరో వంటి విభిన్న కరెన్సీల మధ్య మార్పిడి అంటే ముందు ఒక వ్యక్తి నుంచి మరొ క వ్యక్తికి డబ్బు పంపాలంటే చాలామంది మధ్యవర్తులు అవసరం అయ్యే వారు. ఈ మార్పిడి వ్యవస్థలో కాలం, ఖర్చు, బ్యాంకులపై ఆధా రపడే పరిస్థితి ఉండేది.

ఉదాహరణకు, భారతదేశం నుంచి అమెరికాలో ఉన్న ఒక వ్యక్తికి డబ్బు పంపాలంటే రూపాయిని డాలర్గా మార్చాలి. ఇందులో మార్పిడి రేటు, బ్యాంక్ ఛార్జీలు, మధ్యవర్తుల రుసుములు, రోజుల పాటు ఆలస్యం లాంటి సమస్యలు ఉంటాయి. ఇది వ్యక్తిగత అవసరాలకే కాదు, అంతర్జాతీయ వ్యాపారాలకు కూడా పెద్ద సవాలుగా ఉంటుంది .కాని క్రిప్టోకరెన్సీ రాకతో ఈ పరిస్థితి పూర్తిగా మారింది. బిట్కాయిన్, ఇతీరియం, టెథర్ వంటి క్రిప్టోకరెన్సీలు ప్రపంచంలో ఎక్కడైనా స్వీకరించబడతాయి. అంటే భారత్లో ఉన్న ఒక వ్యక్తి బిట్కాయిన్ను పంపితే, అమెరికాలోని మరో వ్యక్తి తక్షణమే దాన్ని స్వీకరించగలడు. ఎలాంటి బ్యాంకులు, ఎలాంటి మిడిల్మెన్ అవసరం ఉండదు. ఇది కేవలం కొన్ని సెకన్ల వ్యవధిలో జరిగిపోతుంది. ఇక మార్పిడి అంటేబీ ఒకరి దగ్గర ఉన్న డాలర్ల విలువను కలిగిన బిట్కాయిన్ను, మరొకరి రూపాయిల వాలెట్లోకి మార్చడం కూడా చాలా తేలికగా జరుగుతోంది. దీని కోసం క్రిప్టో మార్పిడి కేంద్రాలు, అనేక ప్రత్యేకమైన మొబైల్ అప్లికేషన్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి తక్షణ మార్పిడి రేట్లు చూపించి, ట్రాన్సాక్షన్ను సెకన్లలో పూర్తి చేస్తాయి.

దీంతో దేశీయ నాణ్యాలపై ఆధారపడే అవసరం లేకుండా, ఒక అంతర్జాతీయ స్థాయి కరెన్సీగా క్రిప్టో ఎదుగుతోంది. ఇది దేశాలు, భాషలు, బ్యాంకింగ్ వ్యవస్థలకూ అతీతంగా పనిచేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని కరెన్సీలకు ప్రత్యామ్నాయంగా మారిపోతూ, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలను అందిస్తున్నది. ఈ విధంగా, క్రిప్టోకరెన్సీ ద్వారా నాణ్యాల మార్పిడి వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు చోటు చేసుకుంది. ఇది ప్రతి దేశానికి చెందిన కరెన్సీల మధ్య తక్షణ మార్పిడి అవకాశం కలిగించి, భవిష్యత్తో ఒకే గ్లోబల్ కరెన్సీగా అభివృద్ధి చెందే అవకాశం కలుగుతోంది. క్రిప్టో కరెన్సీ ప్రపంచాన్ని మార్చుతున్న ఆర్థిక విప్లవానికి నాంది పలికింది. ఇది కేవలం డిజిటల్ కరెన్సీ మాత్రమే కాదు బీఇది ఆర్థిక స్వేచ్ఛ, భద్రత, అంతర్జాతీయ లావాదేవీల వేగం, పారదర్శకత అన్నిటినీ కలిపిన విప్లవాత్మక మార్గం. ఇప్పుడు కొన్ని దేశాల్లో ఇది చట్టబద్ధ కరెన్సీగా మారుతోంది కూడా. భవిష్యత్తులో ఇది ప్రపంచ వ్యాప్తంగా ఒకే కరెన్సీగా మారుతుందనడంలో అతిశయోక్తి లేదు!

ఈ మరణాలను ఆపేదెలా ?

- ర్యాంకుల కోసం విద్యా సంస్థల నడుమ తీవ్రమైన పోటీ
- మార్కుల కోసం కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లలో వేధింపులు
- తీవ్ర వత్తిడులకు గురవుతున్న యువతరం ప్రతినిధులు
- చివరికి ప్రాణాలు తీసుకోవడానికి దారి తీస్తున్న పరిస్థితులు
- విద్యావ్యవస్థలోని “వ్యవస్థాగత లోపం”కు నిదర్శనం
- దేశ అగ్ర న్యాయస్థానం కలుగు జేసుకున్నా తేలని వ్యవహారం

జనక మోహన రావు దుంగ
8247045230

ర్యాంకుల కోసం జరిగే తీవ్రమైన పోటీలో ఎంతో మంది యువత తమ చిరునవ్వులు పోగొట్టుకుంటున్నారు. వారి మనసులలో పేరుకుపోయిన ఒత్తిడి, బయటకు చెప్పుకోలేని బాధ, చివరికి ప్రాణాలు తీసుకోవడానికి దారితీస్తోంది. ఈ భయంకరమైన పరిస్థితిని గుర్తించిన సుప్రీంకోర్టు 25జూలై 2025 న కీలకమైన తీర్పు ఇచ్చింది. “నేర్చుకోవడంలో ఆనందం పోయి, ర్యాంకులు, ఫలితాలు, నిరంతర పోటీ ఆందోళనగా మారిపోయింది” అని న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై మద్దతు ఇవ్వడానికి, ఆత్మహత్యలను నివారించడానికి దేశంలో సమగ్రమైన, అమలు చేయదగిన చట్టపరమైన నియంత్రణలు లేవని కోర్టు లోతుగా విశ్లేషించింది. విద్యార్థుల ఆత్మహత్యలను ఆపడానికి 15 ముఖ్యమైన సూత్రాలతో కూడిన ఒక ప్రణాళికను ప్రకటించింది. విద్య అంటే కేవలం చదువు మాత్రమే కాదు, పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని ఈ తీర్పు తేటతెల్లం చేసింది.

గణాంకాలు చెప్పే కఠిన వాస్తవం: జాతీయ నేర గణాంక సంస్థ 2022 నాటి “యాక్సిడెంటల్ డెత్స్ అండ్ సూసైడ్స్ ఇన్ ఇండియా” నివేదిక మన దేశంలో ఆత్మహత్య చేసుకున్న వారిలో 7.6% మంది విద్యార్థులే అని పేర్కొంది. 2022లో సుమారు 13,044 మంది విద్యార్థులు తమ ప్రాణాలు తీసుకున్నారు. వీరిలో 2,248 మంది కేవలం పరీక్షలలో ఫెయిల్ అవడం వల్లే చనిపోయారని స్పష్టం చేసింది. 2001లో 5,425 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా 2022 నాటికి ఈ సంఖ్య 13,044కి చేరింది. నియంత్రణ లేని కోచింగ్ పరిశ్రమ ఎలా యువత జీవితాలను ప్రమాదంలో పడేస్తుందో విశ్లేషిస్తుంది.

సుప్రీంకోర్టు జోక్యం ఎందుకు? ఈ తీర్పునకు తక్షణ కారణం, సుక్దేబ్ సాహా అనే ఒక తండ్రి తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై చేసిన పోరాటం. విశాఖపట్నంలోని ఒక కోచింగ్ సెంటర్లో నీట్ కోసం చదువుతున్న అతని 17 ఏళ్ల కుమార్తె 2023 జూలై 14న హాస్టల్ పైకప్పు నుండి పడిపోయి అనుమానాస్పదంగా మరణించింది. ఈ సంఘటనపై పోలీసులు సరిగా విచారించడం లేదని కోచింగ్ సెంటర్ యాజమాన్యం నిజాలను దాచిపెడుతోందని ఆరోపిస్తూ సాహా హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ న్యాయం జరగకపోవడంతో చివరికి సుప్రీంకోర్టుకు వచ్చారు. ఈ కేసును విచారించిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం, ఆ ఒక్క సంఘటనను కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా అది దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సంక్షోభానికి, విద్యావ్యవస్థలోని “వ్యవస్థాగత లోపం”కు నిదర్శనంగా విశ్లేషించింది. పోలీసు దర్యాప్తులో “లోతైన లోపాలు” ఉన్నాయని, “కీలక ఆధారాలను దాచిపెట్టే అవకాశం” ఉందని గమనించి సీబీఐ విచారణకు ఆదేశించడం ద్వారా వ్యవస్థల మధ్య జవాబుదారీతనం లేకపోవడం పైనా కోర్టు పరోక్షంగా దృష్టి సారించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21,జీవించే హక్కు పరిధిలో మానసిక ఆరోగ్యం ఒక అంతర్భాగమని కోర్టు స్పష్టం చేసింది. ఈ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అందుకే ఈ ఆదేశాలను జారీ చేయాల్సి వచ్చిందని పేర్కొంది.

సంస్థలే జవాబుదారీ వహించాలి: విద్యార్థుల సమస్యలు విద్యా సంస్థలు పట్టించుకోకపోయినా, ఆ నిర్లక్ష్యం ఆత్మహత్యకు దారితీస్తే, ఆ సంస్థలే బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు గట్టిగా హెచ్చరించింది. ఈ తీర్పు విద్యార్థుల మానసిక ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటానికి ఒక బహుళ-రంగ విధానాన్ని ప్రతిబింబిస్తుంది, ప్రతి సూత్రం ఒక నిర్దిష్ట సమస్యను పరిష్కరించడానికి రూపొందించబడింది. అన్ని విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు ఒకే రకమైన మానసిక ఆరోగ్య విధానాన్ని పాటించాలి.

ఇది దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్యానికి ఒక ప్రామాణిక విధానాన్ని ఏర్పాటు చేయాలి. 100 మందికి పైగా విద్యార్థులున్న ప్రతి విద్యా సంస్థలో కనీసం ఒక అర్హత కలిగిన కౌన్సెలర్, సైకాలజిస్టు తప్పనిసరిగా నియమించాలి. చిన్న సంస్థలు తగినంత మంది కౌన్సెలర్లు ఉండేలా చూసుకోవాలి. పరీక్షా సమయాల్లో విద్యార్థి బృందాలకు మెంటార్లను కేటాయించాలి. మానసిక ఆరోగ్య సేవలు, స్థానిక ఆసుపత్రులు, ఆత్మహత్య నివారణ హెల్ప్లైన్లకు తక్షణ రెఫరల్ కోసం అన్ని విద్యా సంస్థలు ప్రోటోకాల్లను ఏర్పాటు చేయాలి. ఇది అత్యవసర పరిస్థితుల్లో త్వరగా చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది. టెలి-మానస్, ఆత్మహత్యల నివారణ హెల్ప్లైన్ నంబర్లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్సైట్లలో పెద్ద అక్షరాలతో ప్రముఖంగా ప్రదర్శించాలి. బోధన, బోధనేతర సిబ్బంది అందరూ కనీసం సంవత్సరానికి రెండుసార్లు ధృవీకరించబడిన మానసిక ఆరోగ్య నిపుణులచే శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక ప్రథమ చికిత్స, ఆత్మహత్య సంకేతాలను గుర్తించడం, స్వీయ-హానిని ఎదుర్కోవడం, రెఫరల్ విధానాలు ఉండాలి. ఉపాధ్యాయులు, వార్డెన్లు మొదలైనవారు విద్యార్థులలో మానసిక క్షోభను గుర్తించి, సరిగ్గా స్పందించడానికి ఇది కీలకం. తల్లిదండ్రులు, సంరక్షకులను నిరంతరం అవగాహనా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. విద్యార్థులపై అనవసరమైన విద్యా ఒత్తిడిని తగ్గించి ఇంట్లో సహాయక వాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ సెషన్ల లక్ష్యం.

లైంగిక వేధింపులు, ర్యాగింగ్ కులం, వర్గం, లింగం, లైంగిక ధోరణి, వైకల్యం, మతం లేదా జాతి ఆధారిత బెదిరింపులకు సంబంధించిన సంఘటనలను నివేదించడానికి, పరిష్కరించడానికి, నివారించడానికి పటిష్టమైన, గోప్యమైన అందుబాటులో ఉండే సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులు లేదా విజిల్బ్లోయర్లపై ప్రతీకార చర్యలకు “జీరో-టాలరెన్స్ విధానం” ఉండాలి. ఇటువంటి కేసులలో మానసిక ఆరోగ్య నిపుణులకు తక్షణ రెఫరల్ తప్పనిసరి. ఫిర్యాదులపై సకాలంలో లేదా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ప్రత్యేకించి అటువంటి నిర్లక్ష్యం విద్యార్థి ఆత్మహత్యకు లేదా స్వీయ-హానికీ దారితీస్తే, అది “సంస్థాగత దోషం ”గా పరిగణించబడుతుంది. ఇది నిర్వాహకులను నియంత్రణ మ చట్టపరమైన పరిణామాలకు బాధ్యులను చేస్తుంది. అన్ని హాస్టళ్లు ట్యాంపర్-ప్రూఫ్ సీలింగ్ ఫ్యాన్లు, భద్రతా పరికరాలను అమర్చాలి. అలాగే ఆత్మహత్యాయత్నాలను నిరోధించడానికి పైకప్పులు, బాల్కనీలు ఇతర ప్రమాదకర ప్రాంతాలకు ప్రవేశాన్ని నియంత్రించాలి. అకడమిక్ పనితీరు ఆధారంగా విద్యార్థుల బ్యాచ్లను వేరుచేయడం, బహిరంగంగా అవమానించడం, విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా లేని విద్యా లక్ష్యాలను విధించడం వంటివి కోచింగ్ సెంటర్లు, విద్యా సంస్థలు చేయకూడదు. ఇది ఒత్తిడిని తగ్గించి, విద్యార్థులపై అనవసరమైన భారాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. విద్యా సంస్థలలో మానసిక ఆరోగ్యం శ్రేయస్సు పద్ధతులపై వార్షిక బాహ్య నిపుణులతో నిర్వహించాలి. ఆత్మహత్యాయత్నాన్ని జిల్లా అధికారులకు అధికారికంగా నివేదించాలి. సంస్థలు అంతర్గత విచారణలు నిర్వహించి, నివారణ చర్యలను నమోదు చేయాలి, ఇది పారదర్శకతను పెంచుతుంది. బాధ్యతను నిర్ధారిస్తుంది. విద్యార్థుల ఆత్మహత్యలు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన డేటాను సేకరించడానికి, విశ్లేషించడానికి ఒక జాతీయ డేటాబేస్ను ఏర్పాటు చేయాలని పరోక్షంగా ఈ తీర్పు సూచిస్తుంది. చివరగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు రెండు నెలల్లోగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల నమోదు, నియంత్రణ, పర్యవేక్షణకు నిబంధనలను నోటిఫై చేయాలి, ఈ నిబంధనలు విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్య రక్షణలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది కోచింగ్ సెంటర్ల అదుపులేని వృద్ధిని, వాటిలో నెలకొన్న ఒత్తిడిని పరిష్కరించడానికి ఒక కీలకమైన చట్టపరమైన చర్య.

అమలు ముఖ్యం: ఈ మార్గదర్శకాల విజయం వాట ని ఎంత పకడ్బందీగా అమలు చేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. వార్షిక తనిఖీలు జవాబుదారీతనాన్ని పెంచుతాయి. కేవలం మార్కుల వెనుక పరిగెత్తే ధోరణిని వదిలిపెట్టి, పిల్లల సమగ్ర అభివృద్ధికి, మానసిక స్థితిస్థాపకతను ప్రోత్సహించే విద్య వైపు మన సమాజం మళ్లినప్పుడే సాధ్యమవుతుంది.

ఉద్యోగులకు బై బై చెప్పిన టాటా

ప్రముఖ ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఒకేసారి 12,200 మంది ఉద్యోగులను తొలగించబోతున్నట్లు ప్రకటించడం అందరినీ షాక్ కి గురిచేసింది. ఆ సంఖ్య తన మొత్తం ఉద్యోగుల సంఖ్య లో రెండు శాతం. ఈ స్థాయిలో ఉద్యోగాలకు ఉద్వాసన పలకడం భవిష్యత్ లో జాబ్ మార్కెట్ లో జరగబోతున్న పరిణామాలకు తొలి సంకేతం. ప్రమాద హెచ్చరిక. ఉద్యోగాల తొలగింపు అన్నది ఒక ఐటీ రంగానికి,లేదా భారత్ కి మాత్రమే సంబంధించిన కుదుపు కాదు. ప్రపంచ వ్యాప్తంగా,అన్ని రంగాల్లో ఎదురవ్వబోయే కీలక మార్పుల కు అద్దం పడుతుంది. ఐటీ రంగంలో ఇప్పటికే కృత్రిమ మేధ ప్రభావం వేగం అందుకుంది. కోడింగ్ లో ముప్పై శాతం మేరకు కృత్రిమ మేధ ఆక్రమించుకున్నట్లు తెలుస్తోంది. మిగతా రంగాల్లో కూడా దాని ప్రభావం విస్తృత మవుతోంది. ఫలితంగా లక్షలాది ఉద్యోగాలకు ఎసరు తప్పదు. అయితే పాత తరహా ఉద్యోగాలకు కాలం చెల్లినా,కొత్త అవకాశాలు,నూతన నైపుణ్యాల అవసరం ఉన్నవి ఆ వాక్యూమ్ ని భర్తీ చేస్తాయి. కంప్యూటర్ లు వచ్చిన మొదట్లో జరిగింది ఇదే. ప్రభుత్వం గానీ,ప్రైవేట్ రంగ విద్యా సంస్థలు గానీ భవిష్యత్కి సరిపడా రీతిలో విద్యావకాశాల్ని పెంచాలి. శిక్షణా కేంద్రాలు నెలకొల్పి ప్రపంచ స్థాయి అవకాశాల్ని అందిపుచ్చుకోవాలి. ప్రస్తుతం మన దేశంలో యువ శక్తి గణనీయంగా ఉంది. ఆ వనరుల్ని బలంగా మార్చుకోవాలంటే అందుకు తగ్గట్టుగా సమాయత్తం కావాలి. ప్రస్తుత ఉద్యోగ సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రణాళికలు ఉండాలి. ఒక్క కృత్రిమ మేధ వల్లనే ఈ సంక్షోభం ఎదురవ్వడం లేదు. అమెరికా మరియు ఇతర పాశ్చాత్య దేశాల వాణిజ్య నిర్ణయాలు,యుద్ధాలు,రాజకీయాలు కరోనా అనంతర ప్రపంచాన్ని సమూలంగా మార్చివేశాయి .మార్చబోతున్నాయి. దేశం ముందున్న దారి ఒక్కటే. ఆర్థికంగా,సామాజికంగా

విజ్ఞాన పరంగా బలోపేతం కావడం. అందులో భాగంగా వ్యవసాయం,పరిశ్రమలు లాభసాటిగా మార్చడం,ఉత్తమ క్వాలిటీ విద్య ను అందించడం ద్వారా యువ శక్తిని బలోపేతం చెయ్యడం. నిరుద్యోగిత తగ్గించడం తో బాటు ప్రపంచ స్థాయి ఉద్యోగాలకు అర్హులుగా విద్యార్థి దశలోనే తీర్చిదిద్దడం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లో జరుగుతున్న భారీ స్థాయి ఉద్వాసన ను భారత్ ఓ హెచ్చరిక గా భావించాల్సిన తరుణం ఇది.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

బిజినెస్

హైదరాబాద్‌లో అజిలెంట్ బయోఫార్మా సెంటర్ ప్రారంభం

జులై 2025, హైదరాబాద్: ప్రపంచ ప్రఖ్యాత లైఫ్ సైన్సెస్ కంపెనీ అజిలెంట్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లో అత్యాధునిక బయోఫార్మా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను ప్రారంభించింది. ఈ సెంటర్ ద్వారా భారత్‌లో బయోఫార్మా రంగాన్ని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లే దిశగా అడుగులు వేస్తున్నట్టు కంపెనీ ప్రకటించింది. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సెంటర్‌లో క్రొమటోగ్రఫీ, మాస్ స్పెక్ట్రోమెట్రీ, సెల్ అనాలిసిస్, ల్యాబ్ ఇన్ఫర్మాటిక్స్ వంటి విభాగాల్లో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంటుంది. ఔషధ అభివృద్ధి, నాణ్యత నియంత్రణ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయడానికి ఇది పూర్తిస్థాయి మద్దతు ఇస్తుంది. బయోలాజిక్స్, బయోసిమిలర్స్, ప్రిసిషన్ మెడిసిన్ వంటి విభాగాల్లో శాస్త్రవేత్తలు, పరిశోధకులు మరుకుగా ప్రయోగాలు, పరిశ్రమ-విశ్వవిద్యాలయాల మధ్య సహకారం పెరగడమే కాకుండా, వాస్తవ ప్రపంచ అనుభవంతో కూడిన శిక్షణను కూడా. "హైదరాబాద్ ఇప్పటికే ప్రపంచస్థాయి ఫార్మా కంపెనీలు, ఆసుపత్రులు, క్లినికల్ ట్రయల్స్, యుఎస్ఎఫ్‌డిఏ అనుమతితో కూడిన తయారీ కేంద్రంగా నిలిచింది. అజిలెంట్ లాంటి సంస్థల పెట్టుబడులు ఈ విశ్వాసాన్ని మరింత బలపరిచాయి. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే కాక, ప్రపంచంలోనూ లైఫ్ సైన్సెస్ రంగానికి ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది." "భారత్ మా వ్యూహాత్మక మార్కెట్లలో ఒకటి. ఈ సెంటర్ ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాలకు మద్దతు ఇస్తూ, స్థానికంగా నైపుణ్యం అభివృద్ధి చేస్తాం. రోగులకు వేగంగా, నాణ్యమైన ఔషధాలను అందించేందుకు మా కస్టమర్లకు మద్దతు అందించడమే మా ధ్యేయం." ఈ పెట్టుబడి 3-5 ఏళ్ల ఇండియా గ్రోత్ స్ట్రాటజీలో భాగం. మానేసర్‌లో ఇటీవల ప్రారంభించిన ఇండియా సొల్యూషన్ సెంటర్తో కలిసి ఇది అజిలెంట్ యొక్క భారత్ దిశగా బలమైన కమిట్‌మెంట్‌కు నిదర్శనం.

హైదరాబాద్‌లో బోటిక్ షోరూమ్‌ను ఆవిష్కరించిన జెఎల్ఆర్



జెఎల్ఆర్ ఇండియా, బంజారా హిల్స్‌లో కొత్త బోటిక్ షోరూమ్‌ను ప్రారంభించింది, ఇది ప్రత్యేకంగా రేంజ్ రోవర్ మరియు డిఫెండర్ బ్రాండ్ కోసం రూపొందించబడింది. మెస్సర్స్ ప్రైడ్ మోటార్స్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ ఫెసిలిటీ, హౌస్ ఆఫ్ బ్రాండ్స్ వ్యూహంకు అనుగుణంగా, వ్యక్తిగతీకరించిన లగ్జరీ అనుభవాన్ని అందించేందుకు రూపొందించబడింది. ఈ స్థలం క్లయింట్లకు క్యూరేటెడ్ కాన్ఫిగరేషన్స్, బ్రాండెడ్ లైఫ్స్టైల్ వస్తువులు మరియు అత్యుత్తమ సేవలతో ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుంది.

ఈ బోటిక్ షోరూమ్ ఆధునిక డిజైన్, ఉన్నతమైన ప్రదర్శన వేదికలు, మరియు శిక్షణ పొందిన నిపుణుల మద్దతుతో జాగ్రత్తగా రూపొందించబడింది. ఇది జెఎల్ఆర్ యొక్క ఆధునిక లగ్జరీ దృష్టిని ప్రతిబింబిస్తూ, క్లయింట్లకు అత్యుత్తమ బ్రాండ్ అనుభూతిని అందించడమే లక్ష్యంగా కలిగి ఉంది. తాజా మోడల్స్, బెస్పోక్ సెలక్షన్స్ మరియు నూతన లైఫ్స్టైల్ శ్రేణులు ఈ షోరూమ్‌లో పొందుపరచబడ్డాయి.

ఈ ప్రారంభం ద్వారా జెఎల్ఆర్ భారతదేశంలోని అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో తన ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేస్తోంది. హైదరాబాద్ వంటి వ్యూహాత్మక నగరాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా, కంపెనీ భారతదేశం నలుమూలల వినియోగదారులకు అధునాతన, వ్యక్తిగతీకరించిన సేవలను అందించడంపై తన నిబద్ధతను ప్రదర్శిస్తోంది.

హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో మొదటి ఇన్సూరెన్స్ క్విజ్ ముగించింది

హెచ్‌డిఎఫ్‌సి ఎర్గోజనరల్ ఇన్సూరెన్స్ తన మొట్టమొదటి ఇన్సూరెన్స్ క్విజ్ సీనియర్ యొక్క గ్రాండ్ ఫినాలేను విజయవంతంగా నిర్వహించింది, ఇది అండర్ గ్రాడ్యుయేట్ కళాశాల విద్యార్థుల కోసం బీమా అవగాహనను పెంపొందించే లక్ష్యంతో జాతీయ స్థాయి క్విజ్. ఇది పాఠశాల విద్యార్థుల కోసం తొమ్మిది సంవత్సరాల ఇన్సూరెన్స్ క్విజ్ విజయం తర్వాత. 140 నగరాల్లోని 444 కళాశాలల నుండి 1,100 మందికి పైగా విద్యార్థులు ఈ ప్రారంభ ఎడిషన్‌లో పాల్గొన్నారు, ఇది జనరల్ %% మధ్య ఆర్థిక అక్షరాస్యత మరియు రిస్క్ నిర్వహణను ప్రోత్సహించడానికి రూపొందించబడింది.

ఈ పోటీని జోనల్ రౌండ్లుగా రూపొందించారు—ఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పశ్చిమ—ప్రతి జోన్ నుండి ఒక జట్టు మరియు వైల్డ్‌కార్డ్ రౌండ్ నుండి ఒక అదనపు జట్టు ఫైనల్‌కు చేరుకుంది. క్విజ్ మాస్టర్ మరియు హోస్టులుడు కుమార్ వరుణ్ హోస్ట్ చేసిన ఈ ఫైనల్‌లో తీవ్రమైన పోటీ నెలకొంది, రాంజాస్ కాలేజ్ (ఢిల్లీ విశ్వవిద్యాలయం) విజేతగా నిలిచింది. మొదటి మరియు రెండవ రన్నరప్‌లుగా వరుసగా బిట్స్ పిలాని (గోవా) మరియు ఎల్ఎస్ఎమ్ ఐఐటీ జట్లు నిలిచాయి.

విజేతలు ముంబైలో టెక్ కంపెనీ ఆఫీస్ టూర్‌తో పాటు హెచ్‌డిఎఫ్‌సి ఎర్గోలో నగదు బహుమతులు (₹1.5 లక్షలు, ₹1 లక్షలు, ₹50 వేలు) మరియు చెల్లింపు ఇంటర్న్‌షిప్‌లను అందుకున్నారు. యువతకు సమాచారంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు తీసుకునేలా సాధికారత కల్పించడం ద్వారా "భవిష్యత్తు-బీమా చేయబడిన భారతదేశం"ను సృష్టించే దిశగా ఈ చొరవ ఒక అడుగు అని సిఇఓ అనుజ్ త్యాగి నొక్కి చెప్పారు.

పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ లాభాలుతో 52% పెరుగుదల

పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ 2025 జూన్ 30 తో ముగిసిన త్రైమాసికానికి ₹276 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది, ఇది గత సంవత్సరం ఇదే త్రైమాసికం లాభంతో పోల్చితే 52% వృద్ధిని సూచిస్తుంది. కంపెనీ మొత్తం ఆస్తులు ₹85,756 కోట్లకు చేరగా, వాటిలో 93% గ్రోత్ ఆస్తులే. రిటైల్ ఆస్తులు సంవత్సరానికి 37% పెరిగి ₹69,005 కోట్లకు చేరుకున్నాయి, వాటిలో 79% సెక్యూర్డ్ లోన్స్.గత త్రైమాసికంతో పోల్చితే నికర వడ్డీ ఆదాయం 5% పెరిగింది. హౌసింగ్ మరియు ల్యాండ్ మీద లోన్లు కలిగిన మార్ట్‌గేజ్ వ్యాపారం ₹47,101 కోట్లకు పెరిగింది. రిటైల్ విభాగం కస్టమర్ స్థాయి 21% పెరిగి 4.8 మిలియన్లకు చేరింది. కస్టమర్లకు సేవల విస్తరణగా 517 బ్రాంచులు, 428 పట్టణాల్లో 26 రాష్ట్రాల్లో ఉ న్నాయంటే సంస్థ వ్యాపకం వేగంగా పెరుగుతోంది. హోల్‌సేల్ 2.0 విభాగం ద్వారా ₹10,425 కోట్ల ఆస్తులు నిర్వహించబడుతున్నాయి. ఈ విభాగంలో వడ్డీ రేటు సగటు 14.5% కాగా, రూ. 999 కోట్ల రీపేమెంట్లు సాధించబడ్డాయి. దీని నష్టాలు తగ్గుతూ ఉండటంతో క్రెడిట్ ఖర్చు 1.4%కి పడిపోయింది. భవిష్యత్‌లో సంస్థ వ్యయ నియంత్రణ, అనుసంధానిత ఆపరేషన్లు, మరియు డిజిటల్ ఆధారిత వ్యవస్థలపై దృష్టిపెడుతుంది.చైర్మన్ అజయ్ పిరమల్ ప్రకారం, పీఈఎల్-పీహెచ్ఎల్ విలీనంతో సంస్థ మరింత సమర్థతను సాధించబోతుందని తెలిపారు. రిటైల్ పెట్టుబడులు, ఎఐఎఫ్ పునరుద్ధరణలు మరియు ఇతర రాబడి వనరుల ద్వారా దీర్ఘకాలిక విలువ సృష్టించేందుకు కార్యాచరణ కొనసాగుతుంది. స్పష్టమైన వ్యూహాలు, బలమైన ప్రాతిపదికా మరియు స్థిరమైన పనితీరుతో పిరమల్ సంస్థ ఒక భవిష్యత్తు సిద్ధమైన ఆర్థిక సేవా సంస్థగా మారుతోంది.

కెనాన్ ఈఓఎస్ 5 సిరీస్‌కు 20 ఏళ్ల ఘనోత్సవం

కెనాన్ సంస్థ తమ ప్రతిష్ఠాత్మక ఈఓఎస్ 5 ఇంటర్‌చేంజబుల్ లెన్స్ డిజిటల్ కెమెరా సిరీస్ 20వ వార్షికోత్సవాన్ని జులై 28, 2025న ఘనంగా ప్రకటించింది.

సెప్టెంబర్ 2005లో విడుదలైన ఈఓఎస్ 5 డి మొదటి మోడల్‌తో ఈ సిరీస్ ప్రారంభమైంది. ప్రొఫెషనల్స్‌కే మాత్రమే అందుబాటులో ఉన్న ఫుల్ ఫ్రేమ్ సీఎంఓఎస్ సెన్సర్‌ను అడ్వాన్స్‌డ్ యూజర్ల కోసం తీసుకురావడం ద్వారా ఇది కెమెరా ప్రపంచంలో క్రాంతికారి మార్పును తీసుకొచ్చింది.2008లో వచ్చిన ఈఓఎస్ 5 డి మార్క్ II మోడల్ ఫుల్ హెచ్‌డీ వీడియో షూటింగ్‌కు అనుమతిస్తూ డిఎస్ఎల్ఆర్ కెమెరాల్లో వీడియో సామర్థ్యాన్ని జనప్రియం చేసింది. ఆ తరువాత వచ్చిన మోడళ్లలో 2012లో మార్క్ III, 2015లో ప్రపంచంలో అత్యధిక పిక్సెల్తో 5 డిఎస్, 5 డిఎస్ఆర్, 2016లో బ్యాలెన్స్‌డ్ ఫీచర్లతో మార్క్ IV కెమెరాలు విడుదలయ్యాయి. ఇవన్నీ ప్రొఫెషనల్ యూజర్లు మరియు హై-ఎండ్ ఔత్సాహికుల విపరీతంగా ఉపయోగించుకుంటారు.

2020లో ఈఓఎస్ ఆర్ 5 మిర్రర్‌లెస్ ఫుల్-ఫ్రేమ్ కెమెరా విడుదలై, 8 కె వీడియో సామర్థ్యం కలిగిన తొలి ఇంటర్‌చేంజబుల్ లెన్స్ కెమెరాగా నిలిచింది. దీని వారసుడు ఆర్ 5 మార్క్ II (2024లో విడుదల) మరింత అధునాతనమైన "యాక్సిలరేటెడ్ క్యాప్చర్" సిస్టమ్, డీప్ లెర్నింగ్ ఆధారిత ట్రాకింగ్ ఫీచర్లతో కెమెరా పనితీరులో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది.ఈ విధంగా ఈఓఎస్ 5 సిరీస్ గత 20 ఏళ్లలో ఫోటోగ్రఫీ మరియు వీడియో కల్చర్‌ను సమర్థంగా ఆకర్షిస్తూ, అత్యుత్తమ టెక్నాలజీని అందిస్తూ కెనాన్ ఈఓఎస్ సిరీస్‌లో ముందున్నదిగా నిలిచింది. కెనాన్ సంస్థ భవిష్యత్తులో కూడా ఈ సిరీస్ ద్వారా నూతన ఆవిష్కరణలు కొనసాగిస్తుందని హామీ ఇచ్చింది.

రెండోరోజూ లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. ఎల్అండ్‌టీ మెరుగైన త్రైమాసిక ఫలితాలు వెలువరించడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. సూచీలను కూడా ఎల్అండ్‌టీ ముందుండి నడిపించింది. అదే సమయంలో వడ్డీ రేట్లపై నేడు అమెరికా ఫెడ్ నిర్ణయం వెలువడనుండడం, భారత్‌- అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం వంటి కారణాలతో సూచీలు ఓ మోస్తరు శ్రేణికే పరిమితమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు కూడా ప్రభావం చూపాయి.

సెన్సెక్స్ ఉదయం 81,594.52 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,337.95) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,187.06 - 81,618.96 మధ్య కదలాడింది. చివరికి 143 పాయింట్ల లాభంతో 81,481.86 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 33.95 పాయింట్ల లాభంతో 24,855.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టీ, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటెర్నల్, బజాజ్ ఫిన్సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.87 డాలర్ల వద్ద కొనసాగుతుంది.. బంగారం ఔన్సు 3,329 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

సెబీ, ఎన్ఎస్ఇ #సెబీVSస్కామ్ ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ డ్రైవ్‌ను ప్రారంభం

ఆర్థిక మోసాల గురించి పెట్టుబడిదారులలో అవగాహన పెంచడానికి మరియు తమను తాము ఎలా రక్షించుకోవాలో వారికి అవగాహన కల్పించడానికి సెబీ, ఎన్ఎస్ఇ తో కలిసి దేశవ్యాప్తంగా ఎసెబీ%జు%స్కామ్ ప్రచారాన్ని ప్రారంభించింది. రిటైల్ పెట్టుబడిదారులకు నష్టాలు మరియు నివారణ చర్యల గురించి తెలియజేయడం ద్వారా మార్కెట్ స్కామ్‌ల నుండి వారిని రక్షించడానికి సెబీ విస్తృత ప్రయత్నాలలో ఈ చొరవ భాగం. సెబీ మార్గదర్శకత్వంలో, ఎన్ఎస్ఇ సమగ్ర పెట్టుబడిదారుల రక్షణ కార్యక్రమాన్ని అభివృద్ధి చేసింది. నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, డీప్‌ఫేక్ వీడియోలు, అనధికార సలహాదారులు మరియు సోషల్ మీడియాలో తప్పుదారి పట్టించే స్టాక్ చిట్కాలు వంటి పెరుగుతున్న డిజిటల్ ఆర్థిక మోసాలను ఈ ప్రచారం పరిష్కరిస్తుంది. మోసగాళ్ళు తరచుగా పంప్-అండ్-డంప్ పథకాలు, డబ్బా ట్రేడింగ్ మరియు నకిలీ విదేశీ పెట్టుబడి అవకాశాల ద్వారా అవాస్తవ రాబడిని వాగ్దానం చేస్తారు, ఇది అనుమానం లేని పెట్టుబడిదారులకు గణనీయమైన నష్టాలకు దారితీస్తుంది. స్కామ్ సిగ్నల్‌లను గుర్తించడానికి, మూలాలను ధృవీకరించడానికి మరియు అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి ప్రజలకు అధికారం ఇవ్వడం ఈ ప్రచారం లక్ష్యం.

విస్తృత శ్రేణిని పొందడానికి, సెబీ మరియు ఎన్ఎస్ఇ వివిధ భాషలు మరియు ఫార్మాట్లలో టీవీ, రేడియో, ప్రింట్, డిజిటల్ మరియు సోషల్ మీడియా వంటి బహుళ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తాయి. పట్టణ మరియు గ్రామీణ పెట్టుబడిదారులు లక్ష్యంగా చేసుకుని భౌతిక, డిజిటల్ మరియు హైబ్రిడ్ మోడ్‌లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. బ్రోకర్లను ధృవీకరించడం, అనధికారిక యాప్‌లు మరియు అయాచిత సందేశాలను నివారించడం, సురక్షితమైన యుపిఐ హ్యాండిల్‌లను ఉపయోగించడం మరియు సైబర్ క్రైమ్ పోర్టల్‌లు లేదా హెల్ప్‌లైన్ ద్వారా మోసాన్ని నివేదించడం వంటివి ప్రధాన సలహాలలో ఉన్నాయి.

క్రెడాయ్ సింగపూర్‌లో నాట్కాన్ 2025ను ప్రకటించింది

క్రెడాయ్ తన ప్రధాన రియల్ ఎస్టేట్ ఈవెంట్ నాట్కాన్ 2025 యొక్క 23వ ఎడిషన్‌ను సెప్టెంబర్ 11-%13, 2025 వరకు సింగపూర్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. "రియల్ ఎస్టేట్ రంగ వృద్ధి ద్వారా 2047 నాటికి %వి%30 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ" అనే థీమ్‌తో, ఈ సమావేశం డెవలపర్లు, విధాన నిర్ణేతలు, పెట్టుబడిదారులు మరియు ప్రపంచ నిపుణులతో సహా 1,200 కు పైగా ఎక్కువ పరిశ్రమ నాయకులను సమావేశపరుస్తుంది. ఈ కార్యక్రమం వ్యూహాత్మక సంభాషణను పెంపొందించడం మరియు భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక ఆర్థిక దృష్టిని సాధించడంలో రియల్ ఎస్టేట్ రంగం పాత్రను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది.

CREDAI

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పట్టణ ప్రణాళిక మరియు ఆవిష్కరణలకు ఎంపికైన సింగపూర్, స్థిరమైన మరియు సాంకేతిక-సమగ్ర అభివృద్ధిలో విలువైన కేస్ స్టడీని అందిస్తుంది. భారతదేశంలో సమ్మిళిత మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణ వృద్ధిని నడిపించడానికి భారతీయ రియల్ ఎస్టేట్ వాటాదారులు ప్రపంచ ఉత్తమ పద్ధతులు, సహకార విధానాలు మరియు సమగ్ర ప్రణాళికను ఎలా స్వీకరించవచ్చో నాట్కాన్ 2025 అన్వేషిస్తుంది. సరసమైన గృహనిర్మాణం, ఆకుపచ్చ మౌలిక సదుపాయాలు మరియు విధాన ఆవిష్కరణలపై దృష్టి ఉంటుంది.

భారతదేశ గృహనిర్మాణం మరియు మౌలిక సదుపాయాల డిమాండ్లను తీర్చడానికి బాధ్యతాయుతమైన, స్థిరమైన వృద్ధి అవసరాన్ని క్రెడాయ్ అధ్యక్షుడు శ్రీ శేఖర్ పటేల్ నొక్కిచెప్పారు. నాట్కాన్ వంటి వేదికలు విధానాన్ని రూపొందించడంలో, ఆవిష్కరణలను ప్రేరేపించడంలో మరియు రియల్ ఎస్టేట్ విలువ గొలుసు అంతటా సహకారాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూరదృష్టి గల వక్తలు మరియు ప్రపంచ ప్రభావశీలులు పాల్గొంటారు, వారు భారతీయ రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్‌లో వ్యూహాత్మక అవకాశాలు మరియు భవిష్యత్తు సవాళ్లపై చర్చలకు మార్గనిర్దేశం చేస్తారు.

ఎల్ అండ్ టీ ఆర్థిక ఫలితాల్లో ప్రారంభం

లార్సెన్ %& % టూబ్రో సంస్థ 2025 జూన్ 30 తో ముగిసిన త్రైమాసికానికి ₹94,453 కోట్ల ఆర్డర్లను పొందింది, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే 33% వృద్ధిని సూచిస్తోంది. సంస్థ మొత్తం ఆదాయం ₹63,679 కోట్లకు చేరింది, ఇది 16% వృద్ధిని కలిగి ఉంది. అంతర్జాతీయ ఆర్డర్ల మొత్తం ఆర్డర్ ఇన్‌ఫ్లోలో 52% కాగా, లాభం తర్వాత నికర ఆదాయం ₹3,617 కోట్లు, అంటే 30% వృద్ధి నమోదు చేసింది. మొత్తం ఆర్డర్ బుక్ ₹6.12 లక్షల కోట్లకు చేరుకుంది.ప్రధానంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ, హైటెక్ మాన్యుఫాక్చరింగ్ మరియు ఐటీ సేవల రంగాలలో మెరుగైన పనితీరు కనబరిచింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెగ్మెంట్‌లో ₹41,024 కోట్ల ఆర్డర్లు రాగా, ఎనర్జీ ప్రాజెక్ట్‌లకు చెందిన ఆర్డర్లు ₹31,420 కోట్లకు చేరుకున్నాయి. హైటెక్ మాన్యుఫాక్చరింగ్ ఆదాయం 75% పెరిగినా ఆర్డర్ ఇన్‌ఫ్లో మాత్రం 49% తగ్గింది. ఐటీ %& % టెక్నాలజీ సేవల ఆదాయం 10% పెరిగింది.అంతేకాకుండా, ఫైనాన్షియల్ సర్వీసులు మరియు డెవలప్మెంట్ ప్రాజెక్ట్‌లలో స్థిరమైన పనితీరు నమోదైంది. ఫైనాన్షియల్ సేవల ఆదాయం ₹3,971 కోట్లు కాగా, లోన్ బుక్ ₹1.02 లక్షల కోట్లకు పెరిగింది.

వృద్ధాప్యంలో నోటి ఆరోగ్యం



వృద్ధాప్యంలో మన శరీరం లో జరిగే మార్పుల ప్రభావం నోటి ఆరోగ్యంపై కూడా ఉంటుంది. వయస్సు పెరిగేకొద్దీ దంతాలు మరియు చిగుళ్లలో బలహీనతలు కనిపించడం సహజమే. చిగుళ్లు తగ్గిపోవడం వల్ల దంతాల వేర్లు బయటపడి సున్నితంగా మారతాయి. దీనితోపాటు, వృద్ధుల వాడే కొన్ని మందుల కారణంగా నోరు పొడిబారడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇది దంత క్షయం, చిగుళ్ల వ్యాధులకు దోహదం చేస్తుంది. అలాంటి పరిస్థితుల్లో, మంచి నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రత్యేక శ్రద్ధ అవసరం.ఇలాంటి సమయంలో సహజ పరిష్కారాలపై దృష్టి సారించడం మంచిది. ఆయుర్వేద సూత్రీకరణతో రూపొందించిన డాబర్ రెడ్ పేస్ట్ వృద్ధుల నోటి ఆరోగ్య సంరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. లవంగం, వేప వంటి పదార్థాలు కలిగిన ఈ పేస్ట్ చిగుళ్లలో శోథాన్ని తగ్గించి, బాక్టీరియాను నిరోధించి దంత క్షయాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ఐడిఎ అనుమతి పొందిన ఉత్పత్తి కావడం వల్ల నమ్మకంగా ఉపయోగించవచ్చు.

జీ తెలుగు సరిగమప సీజన్ 17 ఆడిషన్స్.. మన హైదరాబాద్‌లో!



హైదరాబాద్, 30 జులై 2025: విజయవంతంగా 16 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు సరిగమప, 17వ సీజన్ 'సరిగమప లిటిల్ ఛాంప్స్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. సరిగమప సీజన్ 17 ఆడిషన్స్ హైదరాబాద్‌లోని అమీర్‌పేట్, శ్రీసారథి స్టూడియోస్ నందు ఆగస్టు 3, ఆదివారం రోజున ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయి. 4-14 సంవత్సరాల వయస్సుగల పిల్లలు ఈ ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చు. ఆసక్తి గలవారు జీ తెలుగు అందిస్తున్న ఈ గోల్డెన్ ఛాన్స్‌ని మిస్ కావద్దు! పూర్తి వివరాల కోసం 9154145100 నెంబర్‌పై సంప్రదించవచ్చు. ఇంకెందుకు ఆలస్యం జీ తెలుగు సరిగమప ఆడిషన్స్‌లో పాల్గొని సీజన్ 17 టైటిల్ పోటీలో మీరూ చేరిపోండి!

హైదరాబాద్ క్రిప్టోలో టాప్ 4 స్థానం దక్కించుకుంది



భారతదేశంలో అతిపెద్ద క్రిప్టో ట్రేడింగ్ ప్లాట్‌ఫాం అయిన కాయిన్‌స్విచ్ 2025 రెండో త్రైమాసికానికి సంబంధించిన ఇండియా క్రిప్టో పోర్ట్‌ఫోలియో నివేదికను విడుదల చేసింది. ఇందులో హైదరాబాద్ దేశవ్యాప్తంగా నాలుగో స్థానంలో నిలిచింది. మొత్తం క్రిప్టో పెట్టుబడుల్లో 4.6% వాటా సాధించింది. బిట్‌కాయిన్ ధరలు %వి%123,000 దాటి, పశ్చిమ దేశాల్లో విధాన మార్పులు, పెట్టుబడిదారుల విశ్వాసం పెరగడం వంటి కారణాల వల్ల భారతీయుల భాగస్వామ్యం గణనీయంగా పెరిగింది. బిటిసి, ఈటీహెచ్, మీమ్ లోకెన్లపై భారతీయులు చురుకుగా పెట్టుబడి పెడుతున్నారు.హైదరాబాద్‌లో పెట్టుబడిదారులు స్థిరమైన ఆస్తులపై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. లార్జ్-క్యాప్ టోకెన్లలో 37.25% మరియు బ్లూ-చిప్ ఆస్తుల్లో 25.62% పెట్టుబడి ఉంది. లేయర్-1 టోకెన్లు (33.36%) హైదరాబాద్ వాలెట్లలో ప్రాధాన్యతను పొందాయి, తదుపరి మీమ్ కాయిన్లు (20.79%) మరియు డీఫై టోకెన్లు (14.29%) ఉన్నాయి. నగరంలోని 67.2% వాలెట్లు లాభాల్లో ఉన్నాయి. దీర్ఘకాలిక దృష్టి, రిస్క్ అవగాహన వంటి లక్షణాలు హైదరాబాద్‌ను స్థిరమైన క్రిప్టో మార్కెట్‌గా మార్చుతున్నాయి.జాతీయస్థాయిలో 35 సంవత్సరాల లోపు వయస్సు గల పెట్టుబడిదారులకు ఆధిక్యం కలిగి ఉన్నారు. మహిళల భాగస్వామ్యం 12.02%గా ఉంది. బిట్‌కాయిన్, డోజ్‌కాయిన్, ఈథీరియం ప్రాధాన్యత గల ఆస్తులుగా ఉన్నా, మీమ్ కాయిన్లు కూడా ఆదరణ పొందుతున్నాయి. మే నెలలో ట్రేడింగ్ ఉత్సాహం గరిష్ఠ స్థాయికి చేరింది, ముఖ్యంగా మే 9, 12 తేదీల్లో. గ్లోబల్ ట్రేడ్ చర్చలు మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేశాయి.

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంస్కరణలు: ఉద్యోగాల కోసం నూతన దిశ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న తాజా కార్మిక చట్ట సంస్కరణలు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా ఉన్నాయి. రాష్ట్రంలో తయారీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఉద్యోగ కల్పనలో వ్యవసాయంపై ఆధారపడే జనాభా అధికంగా ఉంది. యువత ఉద్యోగాల కోసం బహిర్గమించేందుకు సిద్ధంగా ఉండటంతో, ఉత్పాదకతను పెంచేలా శ్రామిక మార్కెట్‌ను సవరించడం ద్వారా ఈ అవకాశాలను తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.చట్ట సవరణల్లో భాగంగా మహిళలకు రాత్రి షిఫ్ట్‌లో పని చేయడానికి అనుమతి, ఓవర్‌టైం గంటల పెంపు, రోజువారీ పని గంటల పెంపు వంటి అంశాలు ఉన్నాయి. ఇవి కార్మికుల ఆదాయాన్ని పెంచే అవకాశాలను కల్పించడంతో పాటు, కంపెనీలకు పనివేసే నిబద్ధత గల శక్తిని వినియోగించుకునే స్వేచ్ఛను ఇస్తాయి. సవరణల వల్ల కంపెనీలు నియామకాల్లో ధైర్యంగా ముందుకుసాగుతుండగా, మహిళల నియామకాలు కూడా పెరిగే అవకాశం ఉంది.

ఈ చర్యలు ప్రారంభదశలో విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, నిజానికి శ్రామికులకే ఎక్కువ లాభాలు చేకూరేలా ఉంటాయి. వియత్నాం వంటి దేశాలను నమూనాగా తీసుకొని, శ్రామిక శక్తిని ఉత్పాదకత వైపు మళ్లించాలన్న దృష్టితో తీసుకున్న ఈ మార్పులు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి, జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనున్నాయి.

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ కాలాలలోని Up to 30.09.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, ADGL and all other 6 months tenure gold loans upto 31.12.2024 and MSGB, SME Suvarna & EMI due upto 30.06.2025. Also those gold loans where interest is due and not paid up to 30.06.2025 are also included in this auction. ... 01-09-2025 ఉ.10.00 గంటల నుండి వేలం నిర్వహించబడును.

KURNOOL DISTRICT - ADONI: 1516000009, 1516000060, 1516000088, 1516000100, 1516000102, 1516000115, 1516000116, 1516000130, 1516000137, 1516000156, 1516000159, 1516000161, 1516000172, 1516000177, 1516000185, 1516000200, 1516000202, 1516000214, 1516000216, 1516000243, 1516000267, 1516000280, 1516000302, 1516000312, 1516000320, 1516000356, 1516000372, 1516000427, 1516000448, 1516001429, 1516001623, 1516001874, 1516001923, 1516001946, 1516001955. ALAGADDA: 1449000007, 1449000009, 1449000032, ... [illegible] ... BETHAMCHERLA: 2191000003, 2191000006, ... [illegible] ... DHONE: 1885001859, 1885001930, ... [illegible] ... GUDUR-RAJA STREET: ... [illegible] ... KODUMURU: ... [illegible] ... KOILKUNTLA: ... [illegible] ... KURNOOL-C CAMP: ... [illegible] ... KURNOOL-KRISHNA NAGAR: ... [illegible] ... KURNOOL-OLD CITY: ... [illegible] ... N R PET-KURNOOL: ... [illegible] ... NANDIKOTKUR: ... [illegible] ... NANDYAL-NK ROAD: ... [illegible] ... NANDYAL-NUNEPALLI: ... [illegible] ... PATTIKONDA: ... [illegible] ... RS ROAD-NANDYAL: ... [illegible] ... VELDURTHY-KURNOOL: ... [illegible] ...

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడును. ... 12-09-2025 ఉ.10.00 గం.లకు Kurnool-C Camp: First Floor, SVSR Complex, Door No: 87-1134, First Floor, Rajeshwari Nagar, Nandyal Road, Kurnool, Beside Reliance Petrol Bunk, Town, Andhra Pradesh, 518002. ... RTGS ద్వారా ...

ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

ఆగస్టు 8 నాటికి హైకోర్టు, అసెంబ్లీ కాన్సెప్ట్ డిజైన్లు ఖరారు

- డిజైన్లు రూపొందించిన లండన్‌కు చెందిన ఫోస్టర్స్ సంస్థ
- మూడేళ్లలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో అడుగులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిలో శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ కాన్సెప్ట్ డిజైన్లు, సచివాలయ టవర్ల నమూనాలు ఆగస్టు 8 నాటికి ఖరారు కానున్నాయి. గుత్తేదారులతో కలిసి ఫోస్టర్స్ సంస్థ వీటికి తుదిరూపు ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. మూడేళ్లలో వీటిని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అమరావతిలో కీలకమైన శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయ టవర్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వీటికి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో లండన్కు చెందిన ఫోస్టర్స్ సంస్థ డిజైన్లు రూపొందించింది. ప్రస్తుతం టెండర్లు ముగిసి, గుత్తేదారులు పనులు మొదలుపెట్టారు. అంతర్గత నిర్మాణాలకు నమూనాలను ఖరారు చేసి ఇచ్చేందుకు ఫోస్టర్స్ సంస్థ ఇటీవల కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లతో వర్క్షాప్ నిర్వహించింది. ఇందులో అసెంబ్లీ, హైకోర్టుకు సంబంధించి కాన్సెప్ట్ డిజైన్లు కొలిక్కి వచ్చాయి. వచ్చే నెల 4న ఆ సంస్థకు చెందిన మరో ప్రతినిధి బృందం రానుంది. ఆగస్టు 8 నాటికి మూడు నిర్మాణాలకు సంబంధించి కాన్సెప్ట్ డిజైన్లు ఖరారు కానున్నాయి. మూడేళ్లలో వీటిని పూర్తి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేయనున్నారు. సహజసిద్ధమైన వెలుతురు వచ్చేలా : ఇటీవలి వర్క్షాప్లో హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు సవివర నమూనాల కోసం కసరత్తు జరిగింది. ఏడు అంతస్తులతో నిర్మించనున్న హైకోర్టులో కోర్టు హాళ్లు, న్యాయమూర్తుల ఛాంబర్లు తదితర నమూనాలపై హైకోర్టు రిజిస్ట్రార్తో సీఆర్డీఏ అధికారులు పలు దఫాలుగా సంప్రదింపులు జరిపారు. 103.76 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న అసెంబ్లీ భవనంలో స్పైక్ నమూనా, పార్కింగ్, గ్యాలరీలు, లిఫ్ట నిర్మాణం ఎలా ఉండాలన్న దానిపై గుత్తేదారు సంస్థల స్ట్రక్చరల్ ఇంజినీర్లు, ఆర్కిటెక్టతో ఫోస్టర్స్ సంస్థ చర్చించి, తుది రూపు ఇచ్చింది. అన్ని భవనాలకు సహజసిద్ధమైన వెలుతురు వచ్చేలా ఆకృతులు రూపొందిస్తున్నారు. భారత్లో సంస్థ భాగస్వాములైన జెనిసిస్, హఫీజ్ కాంట్రాక్టర్లతో సుదీర్ఘంగా చర్చలు సాగాయి.

దళిత హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నాం

- అట్రాసిటీ కేసుల విషయమంలో అధికారులు నిర్లిప్తంగా ఉండకూడదు
- బాధితుల పక్షాన పోలీసులు నిలబడి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి
- సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- కొత్తపల్లి శామ్యూల్ జవహర్, చైర్మన్, ఎస్సీ కమిషన్ చైర్మన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల ఎస్సీ కమిషన్ ఆఫీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు. కొద్దిమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి బాధలో ఉన్నవాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ చైర్మన్ గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు. భూములకు సంబంధించి రీసర్వేలో పోలీసులకు ఏమైనా ఫిర్యాదులు వస్తే తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ లో సీట్ల కోసం చాలా డిమాండ్ ఉందని 300 సీట్లకు గాను 3,000 మంది విద్యార్థులు అప్లై చేసే పరిస్థితులు ఉన్నాయని, అధికారులు దీన్ని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సుబ్రహ్మణ్యం హత్య విషయంలో ఎమ్మెల్సీ అనంత బాబు కేసు పై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన డాక్టర్ సుధాకర్ విషయంలో కూడా అవసరమైన న్యాయం చేస్తామన్నారు. వేధింపులతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు ఊరట నిచ్చేలా పోలీసులు వ్యవహరించి అట్రాసిటీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తే కేసులు పెట్టడం లేదని, అధికారులు నిర్లిప్తింగా వ్యవహరిస్తున్నారన్నారు. కర్నూలు, నంద్యాలలో ఎక్కువగా అట్రాసిటీ కేసులు వస్తున్నాయన్నారు.



డయాఫ్రమ్ వాల్ పనులు వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి

- గ్యాప్-1 ఈసిఆర్ఎఫ్ పనులు 2026 మర్చికి పూర్తి
- పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతిపై మంత్రి నిమ్మల సమీక్ష

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం ప్రాజెక్ట్ , పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతి పై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు వేగంగా జరుగుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. డయాఫ్రమ్ వాల్ 25,238 చదరపు మీటర్లు పూర్తి చేసి 40 శాతం పురోగతి సాధించిందన్నారు. డయాఫ్రమ్ వాల్ 373 ప్యానల్స్ గాను, ఇప్పటికే క్రిటికల్ గా ఉన్న 130 ప్యానల్స్ పూర్తి చేసామన్నారు. వరద కాలంలో కూడా డయాఫ్రమ్ వాల్ పనులు ఆగకుండా, డివాటరింగ్ చేసుకుంటూ 2025 డిసెంబర్ కు పూర్తి చేస్తామన్నారు. గ్యాప్-1 ఎర్త్ కమ్ రాక్ ఫీల్ డ్యామ్ పనులు, 2026 మార్చి నాటికి పూర్తి చేసే లక్ష్యంగా జరుగుతున్నాయని తెలిపారు.

గ్యాప్-2 ఈసిఆర్ఎఫ్ డ్యామ్ డిజైన్స్ సిడబ్ల్యూసి మరియు పిపిఏ ఆమోదం పొందిన వెంటనే నవంబర్ కు పనులు మొదలు పెడతామన్నారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసి 2025 కల్లా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకు వెళ్లేలా చంద్రబాబు లక్ష్యం కు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతికి సంబంధించి నేషనల్ హైవే క్రాసింగ్ల దగ్గర బ్రిడ్జ్ ల పనులు ఆగస్టు లోగా పూర్తి చేయాలన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో పోలవరం ఎడమ కాలువకు ఒక్క రూపాయి గాని, ఒక తట్ట మట్టి పనులు గానీ చేయలేదని మంత్రి రామానాయుడు అన్నారు.

కుంకి ఏనుగులు విధుల్లోకి ఎప్పుడు..

- రెండు నెలల నుంచి కొనసాగుతున్న తర్ఫీదు
- ప్రభుత్వ చర్యల పట్ల అటవీ పరిసర ప్రాంతాల నుంచి నిరసన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కుంకి ఏనుగులు ఎప్పుడు విధుల్లోకి దిగుతాయి. తమ ఆస్తి, ప్రాణాలను ఎప్పుడు కాపాడతాయని చిత్తూరు, ఒడిస్సా సరిహద్దుల్లోని శ్రీకాకుళం, విజయనగరం పరిసర ప్రాంతాల ప్రజలు అడుతున్నారు. ఏనుగుల మంద గ్రామాలపై పడి ఆస్తులను ధ్వంసం చేయడమే కాకుండా ఒకరి ప్రాణాన్ని కూడా బలి తీసుకున్నాయి. ఇటీవలనే కర్నాటక ప్రభుత్వం రాష్ట్రానికి బహుమతిగా ఇచ్చిన నాలుగు కుంకీ ఏనుగుల పనితీరుపై ప్రజల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి. అడవి ఏనుగుల్ని మళ్లీ అడవిలోకి తరిమికొట్టడానికి కర్నాటక నుంచి కుంకీ ఏనుగులు తీసుకువస్తామని అధికారంలోకి వచ్చాక ఉపముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఇందుకోసం ఆయన రెండుసార్లు కర్నాటక వెళ్లి అక్కడి ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించారు. గత మే నెలలో ఆయన కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా నాలుగు ఏనుగుల్ని ఎంతో వేడుకగా స్వీకరించారు. తమ రాష్ట్రంలో 3,695 ఏనుగులు ఉన్నాయని, ఏపీకి అవసరం కావడంతో కుంకీ ఆపరేషన్లో శిక్షణ పొందిన ఏనుగుల్ని ఏపీకి ఇస్తున్నట్లు సిద్ధరామయ్య చెప్పారు. ఈ ఏనుగుల విషయంలో పవన్ కళ్యాణ్ ఎంతో చొరవ చూపారని ఆయన వల్లే కుంకీ ఏనుగుల్ని ఏపీకి ఇస్తున్నట్లు తెలిపారు. రంజన్ (26), దేవ (39), అభిమన్యు (14), కృష్ణ (15) అనే ఏనుగుల్ని ఏపీకి అప్పగించగా మరో రెండు ఏనుగుల్ని త్వరలో ఇస్తామని తెలిపారు.

రెండు నెలలైనా ఒక్క కుంకీ ఆపరేషన్ లేదు

స్వీకరించిన ఈ ఏనుగుల్ని చిత్తూరు జిల్లా పలమనేరు సమీపంలోని ఎలిఫెంట్ క్యాంప్ లో ఉంచారు. అవి వచ్చి రెండు నెలలైనా వాటితో ఒక్క కుంకీ ఆపరేషన్ నిర్వహించలేదు. ఎందుకని ఆరా తీయగా వాటికి కుంకీ ఆపరేషన్ చేసే సామర్థ్యం లేదని అటవీ శాఖ సిబ్బంది చెబుతున్నారు. ఆపరేషన్ సంగతి దేవుడెరుగు కనీసం వాటిని పోషించడం కూడా దండగని అటవీ శాఖాధికారులు నెత్తీనోరూ బాదుకుంటున్నారు. అందులో దేవ అనే ఏనుగు ఒక కంటితో మాత్రమే చూడగలదని అటవీ శాఖాధికారులు గుర్తించారు.

మరో ఏనుగు రంజన్ మానసిక స్థితి సరిగా లేకపోవడంతో దాన్ని అదుపు చేయడం శిక్షణ పొందిన మావటీల వల్ల కూడా కావడంలేదంటున్నారు. మిగతా రెండు ఏనుగులకు సైతం కుంకీ ఆపరేషన్ చేసే సామర్థ్యం లేదు. ఎందుకూ పనికిరానివి కావడంతో కర్నాటక ప్రభుత్వం బహుమతి పేరుతో వాటిని మనకు అంటగట్టేసింది. దాన్ని పవన్ తన ఘనతగా ప్రచారం చేసుకున్నారు. తీరా ఇప్పుడు విషయం తెలిశాక మన అటవీ శాఖ కక్క లేక మింగలేక నీళ్లు నములుతోంది. వాటికి అసలు కుంకీ ఆపరేషన్లో శిక్షణ ఇచ్చే పరిస్థితి లేదు. అదేమీ చేయకపోగా అవి ఉన్నంతకాలం వాటిని అటవీ శాఖ భరించాల్సిందే.

ఒక ఏనుగును క్యాంప్ లో పెంచాలంటే ఏడాదికి రూ.25 లక్షలు ఖర్చువుతుంది. వాటికి ఆహారం, సౌకర్యాలు, వైద్యం వంటివన్నీ చూసుకోవాలి. అంటే నాలుగు ఏనుగులకు ఏడాదికి కోటి రూపాయల ఖర్చు. మరో 25 ఏళ్లపాటు ఈ ఖర్చు పెట్టాల్సివుంటుంది. పవన్ కళ్యాణ్ అత్యుత్సాహం, ఏపీ అటవీ శాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల ఉపయోగం లేని ఏనుగుల్ని తెచ్చి కూటమి ప్రభుత్వం నెత్తిన పెట్టుకుని ఇప్పుడు ఏం చేయాలో తెలియక మదనపడుతోంది. ఈ నేపథ్యంలోనే అడవి ఏనుగుల నుంచి అటవీ ప్రాంతాల ప్రజల నుంచి వినతులు వస్తున్నాయి. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ సిబ్బంది గ్రామాలలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఏనుగులు ఎటువైపు వెళు న్నాయి అనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్ళే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించడాన్ని డి.ఎఫ్.ఓ. కార్యాలయాలు, పి.సి.సి.ఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలన్నారు. వీటితోపాటు ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వ ప్రకటన పట్ల రైతులు, ఆయా గ్రామాల ప్రజల నుంచి ఆందోళన వ్యక్తం అవుతున్నాయి. అనూహ్యంగా, ఆకస్మికంగా ఏనుగులు గుంపులు గుంపులుగా వచ్చి పడతాయని, ఆ సమయంలో రైతులు, అటవీశాఖ అధికారుల వల్ల కూడా వాటిని అదుపు చేయడం, అడవుల్లోకి తరిమి కొట్టడం సాధ్యమయ్యే పనికాదని చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే కుంకి ఏనుగులతో ఆపరేషన్ చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో

- వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మిక శోభ
- నమో వెంకటేశాయ మంత్రోచ్చరణతో తరిస్తున్న భక్తజన సందోహం
- వేద పండితుల ఉపన్యాసాలు, హితోక్తులకు మంత్ర ముగ్ధులౌతున్న భక్తులు
- ప్రశాంత వాతావరణంలో వైదిక కార్యక్రమాలు
- ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ఏర్పాటుకు భక్తుల వినతి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్థానిక పున్నమ్మతోట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వైదిక కార్యక్రమాలు అత్యంత వైభవం జరుగుతున్నాయి. ఈ నెల 26న ప్రారంభమైన కార్యక్రమాలు 31 వరకు కొనసాగుతాయి. అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆధ్యాతిక కార్యక్రమాలు కొనసాగాయి. ఉదయం 9 గంటల నుంచి అష్ట బంధన ద్రవ్యారాధనము, మహాశాంతి హోమములు,ఉష్టబంధనములు మద్యాహ్నం 1 గంట వరకు కొనసాగాయి. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు దాతల సహకారంతో భోజన సౌకర్యం కూడా ఆలయ కమిటీ అందుబాటులోకి తీసుకువచ్చింది. సాయంత్రం 4 గంటల నుంచి విశేష మహాశాంతి తిరుమంజనము, ధాన్యాధివానము, సర్వదైవత్య హోమము, దోష ప్రాయశ్చిత హోమములు వైభవంగా జరిగాయి. దేవాలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ ప్రస్ఫుటంగా గోచరించింది. కార్యక్రమాలు విజయవంతం కావడానికి, పూజాధికార్యక్రమాలకు అవసరమైన పండ్లు, పువ్వులు, ఇతర ద్రవ్యాలను దేవాలయానికి నిత్యం వచ్చే భక్తులు ఎక్కువగా సమకూర్చారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఆలయ అధికారులు మల్లికార్జున, లలిత, వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు శశి కిరణ్ , మురళి, ఆనంద్ , భక్తులు విజయకుమార్, ప్రసాద్ రెడ్డి, సంజీవరెడ్డి, న్యాయవాదులు ప్రసాద్, ఏడుకొండలు రాజేశ్వరి, తులసి, శాంతి, మురళి దంపతులు, నారాయణరావు అప్పారావు ఆలయ అధికారులు పాల్గొన్నారు. కాగా, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన వేద పండితుల ఉపన్యాసాలు భక్తులను అలరిస్తున్నాయి. హిందూమత సంప్రదాయాలును వెల్లడిస్తూనే పిల్లలను కూడా ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తీసుకురావాలని సూచిస్తున్నారు. రోజు రోజుకు భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. చివరి రోజైన గురువారం పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నప్రసాదాలు అందచేయనున్నారు. శ్రీవారు గురువారం ఆలయ ప్రవేశం చేయనున్నారు. ఈ సందర్భంగానే పలు కార్యక్రమాలు కూడా కొనసాగనున్నాయి.

రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకం..!

- ఆగస్టు 7 నుంచి అమలు చేసేందుకు నిర్ణయం
- చేనేత కుటుంబాల్లో హర్షం
- పవర్ లోన్ యూనిటీ 500 యూనిట్లకు విద్యుత్ ఉచిత..!
- చేనేత కార్మిక కుటుంబానికి 200 యూనిట్లు ఉచితం
- 93 వేల చేనేత కుటుంబాలకు లబ్ధి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టినందుకు నిర్ణయం తీసుకుంది..మరోసారి చేనేత కార్మికుల పక్షంగా కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 7న జరగనున్న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని.. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇది కేవలం ఎన్నికల హామీ మాత్రమే కాకుండా.. చేనేత రంగాన్ని ఆదుకునే దిశగా తీసుకున్న గొప్ప నిర్ణయంగా భావిస్తున్నారు.ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ పథకంతో ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. అంతేకాకుండా ప్రతి పవర్లూమ్ యూనిట్కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఈ ప్రతిపాదనలకు మార్చిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో కూడా ఆమోదం లభించింది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా 93,000 మందికి పైగా నేతన్నల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. అలాగే 10,534 పవర్లూమ్ యూనిట్లు కూడా దీని వల్ల ప్రత్యక్షంగా లబ్ధిపొందుతాయి.

వచ్చేస్తున్న 'ఎవర్సెండై'.. ఏపీకి మలేషియా బడా కంపెనీ

"వచ్చేస్తున్న 'ఎవర్సెండై'.. ఏపీకి మలేషియా బడా కంపెనీ

ఇది రాష్ట్రంలోని చేనేత రంగానికి మరింత ఊతం అందిస్తుందని భావిస్తున్నారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం సుమారు రూ.120 కోట్ల వరకూ ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. 2024 ఎన్నికల సమయంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి చేనేతలకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో సంప్రదాయ వృత్తులు ముఖ్యంగా చేనేత రంగం కష్టాల్లో పడుతుంది. ఉత్పత్తి ఖర్చులు పెరిగి, ఆదాయం తగ్గిపోవడం, మార్కెటింగ్ లోపం, ఆధునిక రంగాల పోటీ వల్ల నేతన్నలు వృత్తిని వదిలేసే పరిస్థితి ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో వారికి ఉచిత విద్యుత్ పథకం ఆసరాగా నిలుస్తుందని భావిస్తున్నారు. కాగా పథకం అమలుకు సంబంధించి అధికారిక ఆదేశాలు ఇంకా రావాల్సి ఉంది.

ఏపీలో కొత్తగా.32 జిల్లాలు ఏర్పాటుకు కసరత్తు..!

- పెదకూరపాడు కొత్త జిల్లా అమరావతి లోకి.!
- ఇప్పుడున్న కొన్ని జిల్లాల సరిహద్దులు మారే అవకాశం
- త్వరలో కొత్త జిల్లాల మ్యాపులు రూపకల్పన
- 25 జిల్లాలు 32 జిల్లాలుగా మార్పు
- కొత్త జిల్లాల్లోకి కొన్ని నియోజకవర్గాలు వెళ్లే అవకాశం.?
- కూటమి ప్రభుత్వం సిద్ధం చేస్తున్న కొత్త ప్రతిపాదనలు..!

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీలో కూటమి సర్కార్ జిల్లాల సరిహద్దుల్ని మార్చడంతో పాటు నియోజకవర్గాలను కూడా వివిధ జిల్లాల్లోకి మార్చేందుకు కసరత్తు పూర్తి చేసింది. దీని ప్రకారం ప్రస్తుతం ఉన్న జిల్లాల్లో ఉన్న పలు నియోజకవర్గాలు ఇతర జిల్లాల్లోకి వెళ్లడంతో పాటు కొత్త జిల్లాలు కూడా ఏర్పాటు కాబోతున్నాయి.మళ్లీ వాటి పరిధిలోకి కొన్ని నియోజకవర్గాలు రాబోతున్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వం పార్లమెంట్ నియోజకవర్గాల్ని జిల్లాలుగా మారుస్తూ చేసిన మార్పును ఇప్పుడు సరిదిద్దబోతున్నారు.ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మొత్తం 32 జిల్లాలు ఏర్పాటు కాబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో పలాస, శ్రీకాకుళం, పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం, అరకు, అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, ఏలూరు, మచిలీపట్నం, అమరావతి, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట, మార్కాపురం, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, తిరుపతి, చిత్తూరు, మదనపల్లి, హిందూపురం, అనంతపురం, ఆదోని, కర్నూలు, నంద్యాల, కడప, రాజంపేట జిల్లా కేంద్రాలు కాబోతున్నట్లు సమాచారం.

పలాస జిల్లాలో ఇచ్ఛాపురం,, పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాలు ఉండే అవకాశముంది. అలాగే శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, టెక్కలి, రాజాం ఉండే అవకాశముంది. రృతీపురం జిల్లాలో పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ నియోజకవర్గాలు వస్తాయి. విజయనగరం జిల్లాలో విజయనగరం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, ఎస్ కోట, బొబ్బిలి రానున్నాయి.

అలాగే విశాఖ జిల్లాలోకి భీమిలి, విశాఖ ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్, గాజువాక, పెందుర్తి సీట్లు వస్తాయని తెలుస్తోంది. అరకు జిల్లాలో అరకు, పాడేరు, మాడుగుల సీట్లు వస్తాయి. అనకాపల్లిలోకి అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట, తుని వస్తాయి. అలాగే కాకినాడ జిల్లాలోకి ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, కాకినాడ సిటీ, రూరల్, రామచంద్రాపురం వస్తాయి.రాజమండ్రి కేంద్రంగా ఉండే జిల్లాలోకి అనపర్తి, రాజానగరం, రంపచోడవరం, రాజమండ్రి సిటీ, రూరల్, కొవ్వూరు, నిడదవోలు రానున్నాయి. అమలాపురం జిల్లాలోకి రాజోలు, అమలాపురం, ముమ్మడివరం, పి.గన్నవరం, మండపేట, కొత్తపేట రానున్నాయి. నరసాపురం జిల్లాలోకి తణుకు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం వస్తాయి. ఏలూరు జిల్లాలోకి గోపాలపురం,పోలవరం, చింతలపూడి, దెందులూరు, ఉంగుటూరు, ఏలూరు వస్తాయని తెలుస్తోంది.మచిలీపట్నంలోకి కైకలూరు, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు సీట్లు వస్తాయని తెలుస్తోంది. విజయవాడ జిల్లాలోకి తిరువూరు, నూజివీడు, గన్నవరం, పెనమలూరు, విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, మైలవరం రానున్నాయి.

అలాగే అమరావతి జిల్లా పరిధిలోకి పెదకూరపాడు, తాడికొండ, మంగళగిరి, జగ్గయ్యపేట, నందిగామ రానున్నాయి. గుంటూరు జిల్లా పరిధిలోకి తెనాలి, ప్రత్తిపాడు, గుంటూరు ఈస్ట్, వెస్ట్, పొన్నూరు వస్తాయి.బాపట్ల పరిధిలోకి రేపల్లె, వేమూరు, బాపట్ల, చీరాల, పర్చూరు రానున్నాయి. నరసరావుపేట పరిధిలోకి చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, వినుకొండ సీట్లు వస్తాయి. మార్కాపురం పరిధిలోకి ఎర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి వస్తాయి. ఒంగోలు పరిధిలోకి అద్దంకి, సంతనూతలపాడు, ఒంగోలు, కొండెపి, కందుకూరు సీట్లు వస్తాయని తెలుస్తోంది.నెల్లూరు పరిధిలోకి కావలి, కోవూరు, నెల్లూరు సిటీ, రూరల్, ఆత్మకూరు, ఉదయగిరి వస్తాయని తెలుస్తోంది. గూడూరు జిల్లా పరిధిలోకి సర్వేపల్లి, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట సీట్లు వస్తాయి.

తిరుపతి జిల్లా పరిధిలోకి శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, తిరుపతి, చంద్రగిరి వస్తాయి. చిత్తూరు జిల్లా పరిధిలోకి పూతలపట్టు, చిత్తూరు, గంగాధర నెల్లూరు, పలమనేరు, కుప్పం వస్తాయి. మదనపల్లె జిల్లా పరిధిలోకి పీలేరు, పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె వస్తాయి.హిందూపురం పరిధిలోకి కదిరి, ధర్మవరం, పెనుకొండ, మడకశిర, హిందూపురం వస్తాయి. అనంతపురం పరిధిలోకి రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు, ఉరవకొండ, అనంతపురం, రాప్తాడు, శింగనమల, తాడిపత్రి వస్తాయి. ఆదోని జిల్లా పరిధిలోకి పత్తికొండ, ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం వస్తాయి. కర్నూలు జిల్లా పరిధిలోకి నందికొట్కూరు, కర్నూలు, డోన్, కోడుమూరు వస్తాయి. నంద్యాల పరిధిలోకి శ్రీశైలం, నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, పాణ్యం వస్తాయి. కడప జిల్లా పరిధిలోకి జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, కడప వస్తాయి. రాజంపేట జిల్లా పరిధిలోకి బద్వేలు, రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి రానున్నాయి. ప్రభుత్వం దీనిపై అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

లిక్కర్ కేసులో మరో నిందితుడు అరెస్టు

- శంషాబాద్ ఎయిర్పోర్టులో వరుణ్‌ని పట్టుకున్న సిట్
- కసిరెడ్డి గ్యాంగ్‌లో కలెక్షన్ కింగ్‌గా వరుణ్‌కు పేరు
- వరుణ్‌ని విచారిస్తే మరిన్ని కీలక విషయాలు బయటకు వచ్చే ఛాన్స్

హైదరాబాద్: మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు మరొక వ్యక్తిని అరెస్టు చేశారు. ఆయనతో కలిసి ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టయివారి సంఖ్య 13కి చేరింది. ఫామ్హౌస్లో నగదు పట్టుబడగానే శంషాబాద్ ఎయిర్పోర్టు విదేశాలకు పారిపోయేందుకు వరుణ్ ప్రయత్నించినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో ఆయనను ఎయిర్పోర్టులో సిట్ అధికారులు అదుపులోకి తీసుకుంది. హైదరాబాద్ నుంచి నేరుగా విజయవాడలో సిట్ కార్యాలయానికి తరలించారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత వరుణ్ని న్యాయస్థానంలో అధికారులు హాజరుపరిచే అవకాశముంది. లిక్కర్ కేసులో ఏ-40 నిందితుడిగా వరుణ్ ఉన్నాడు.కసిరెడ్డి ఇచ్చిన సమాచారంతో బుధవారం హైదరాబాద్కు చేరుకున్నారు సిట్ అధికారులు. రాత్రి 10 గంటల సమయంలో నాలుగైదు వాహనాల్లో కాచారంలోని సులోచన ఫామ్హౌస్కి వచ్చారు. సోదాలు చేసే క్రమంలో అక్కడి నుంచి వరుణ్ ఎస్కేప్ అయ్యాడు. అప్పటికే ఎయిర్పోర్టులో సిట్ టీమ్ రెడీగా ఉంది.వరుణ్ విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఏ-1 కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి టీమ్లో వరుణ్ కీలక అనుచరుడు. హైదరాబాద్ సిటీలో వేర్వేరు ప్రాంతాల్లో ముడుపులు దాయడం వెనుక కీలకపాత్ర పోషించినట్టు తెలుస్తోంది. అతడ్ని విచారిస్తే మరిన్ని విషయాలు బయటకు వస్తాయని భావిస్తున్నారు సిట్ అధికారులు.లిక్కర్ కేసు నమోదైన వెంటనే వరుణ్ని దేశం దాటించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించారు. వరుణ్పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ ఇప్పటికే జారీ అయ్యింది. వరుణ్ ఇచ్చిన సమాచారం ఆధారంగా హైదరాబాద్లో ముడుపులు దాచిన డెన్పై సోదాలు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. త్వరలో మరిన్ని అరెస్టు ఉంటాయని సిట్ వర్గాలు చెబుతున్నాయి.మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు మరొక వ్యక్తిని అరెస్టు చేశారు. ఆయనతో కలిసి ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టయివారి సంఖ్య 13కి చేరింది. ఫామ్హౌస్లో నగదు పట్టుబడగానే శంషాబాద్ ఎయిర్పోర్టు విదేశాలకు పారిపోయేందుకు వరుణ్ ప్రయత్నించినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో ఆయనను ఎయిర్పోర్టులో సిట్ అధికారులు అదుపులోకి తీసుకుంది. హైదరాబాద్ నుంచి నేరుగా విజయవాడలో సిట్ కార్యాలయానికి తరలించారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత వరుణ్ని న్యాయస్థానంలో అధికారులు హాజరుపరిచే అవకాశముంది. లిక్కర్ కేసులో ఏ-40 నిందితుడిగా వరుణ్ ఉన్నాడు.కసిరెడ్డి ఇచ్చిన సమాచారంతో బుధవారం హైదరాబాద్కు చేరుకున్నారు సిట్ అధికారులు. రాత్రి 10 గంటల సమయంలో నాలుగైదు వాహనాల్లో కాచారంలోని సులోచన ఫామ్హౌస్కి వచ్చారు. సోదాలు చేసే క్రమంలో అక్కడి నుంచి వరుణ్ ఎస్కేప్ అయ్యాడు. అప్పటికే ఎయిర్పోర్టులో సిట్ టీమ్ రెడీగా ఉంది.వరుణ్ విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఏ-1 కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి టీమ్లో వరుణ్ కీలక అనుచరుడు. హైదరాబాద్ సిటీలో వేర్వేరు ప్రాంతాల్లో ముడుపులు దాయడం వెనుక కీలకపాత్ర పోషించినట్టు తెలుస్తోంది. అతడ్ని విచారిస్తే మరిన్ని విషయాలు బయటకు వస్తాయని భావిస్తున్నారు సిట్ అధికారులు. లిక్కర్ కేసు నమోదైన వెంటనే వరుణ్ని దేశం దాటించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించారు. వరుణ్పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ ఇప్పటికే జారీ అయ్యింది. వరుణ్ ఇచ్చిన సమాచారం ఆధారంగా హైదరాబాద్లో ముడుపులు దాచిన డెన్పై సోదాలు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. త్వరలో మరిన్ని అరెస్టు ఉంటాయని సిట్ వర్గాలు చెబుతున్నాయి.

కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీలు

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మరియు హిందూపురం ఎంపీ పార్థసారథి కేంద్ర రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలసి అనంతపురం జిల్లా రహదారి సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు.అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, న్యూఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని మర్యాదపూర్వకంగా కలిసి, అనంతపురం జిల్లాలో అభివృద్ధికి అవసరమైన ప్రధాన రహదారి సమస్యలు, రద్దీ, ప్రమాదాల నివారణ, పరిశ్రమలకు కనెక్టివిటీ పెంచే మార్గాల గురించి వివరంగా చర్చించి, వాటిపై చర్యలు తీసుకోవాలని వినతులు చేశారు.అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారి (ఎన్ హెచ్-44) విస్తరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర రహదారి శాఖను కోరారు. ఈ రహదారి రెండు రాష్ట్రాలకు ముఖ్యమైన ఐటీ, ఆర్థిక కేంద్రాలను కలుపుతున్నప్పటికీ, ఇప్పటికీ నిర్మాణం ప్రారంభం కాలేదు. తాను ఎంపీగా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే 50-60 ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, ఇది ఎంతో ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రస్తుత నాలుగు లైన్ల రహదారి తీవ్ర రద్దీని ఎదుర్కోలేకపోతున్నదని, ప్రమాదాలు, ఆలస్యం, ఇంధన వ్యయం పెరిగిపోతున్నాయని వివరించారు. బ్లాక్ స్పాట్ పరిష్కారం, భద్రత చర్యలు, మొక్కల వేయడం వంటి సహాయక చర్యలు కూడా నిలిచిపోయిన నేపథ్యంలో వెంటనే 6 లైన్ల విస్తరణ లేక ఎక్స్ప్రెస్వే అవసరమని అభ్యర్థించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం జిల్లాలోని సింగనమల క్రాస్ వద్ద వెహికల్ అండర్పాస్ నిర్మాణాన్ని తక్షణమే ప్రాజెక్టులో చేర్చాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రాంతం ట్రాఫిక్తో బాగా నిండిపోయి, ప్రమాదాల కేంద్రంగా మారిందని, ఇటీవలి రోజులలో కొద్ది రోజుల్లోనే ప్రాణనష్టం సంభవించిందని తెలిపారు.లి ఈ ప్రాంతంలో విద్యార్థులు, రైతులు, పెద్దల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో రోడ్డు ప్రమాదాల ప్రమాదం పెరిగిందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ పూర్తయ్యేలోగా దీనిని చేర్చితే తక్కువ ఖర్చుతో భద్రత కల్పించవచ్చుని, ప్రజల బాగోగుల కోసం దీనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ అనంతపురం జిల్లాలో 7 కీలక రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర సహకారం కోరుతూ వినతిపత్రం అందజేసారు.లి ఈ ప్రాజెక్టుల్లో ముఖ్యంగా కర్నూల్ జిల్లా యెమ్మిగనూరు నుండి అనంతపురం జిల్లాలోని మడకశిర వరకు రహదారి అభివృద్ధి. ఎన్ హెచ్-544పొడిగింపు అనంతపురం నుండి చిత్రదుర్గ వరకు ఎన్ హెచ్-44 లో బ్లాక్స్పాట్ పరిష్కారం. నయనపల్లి నుండి బతలపల్లి వరకు, ధర్మవరం వరకు రోడ్. ఈ ప్రాజెక్టులు రైతులు, ఎం ఎస్ ఎం ఈ, పరిశ్రమలు, ట్రాన్స్పోర్టు అభివృద్ధికి ఎంతో కీలకమని ఎంపీ వివరించారు. యలహంక (బెంగళూరు) నుండి సోమందేపల్లి (ఆంధ్రప్రదేశ్)లి వరకు ఉన్న 120 కిమీ రహదారిని అభివృద్ధి చేయాలని అభ్యర్థించారు.క్వీన్ సిటీ (దొడ్డబళ్లాపుర్): టెక్స్టైల్, తయారీ పరిశ్రమలకు కేంద్రం,గౌరిబిదనూరు: చిన్నతరహా పరిశ్రమల కేంద్రంగా మారుతోంది,హిందూపురం: పెద్ద ఎత్తున టెక్స్టైల్, ఉక్కు, సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయి.పెనుకొండ: కియా మోటార్స్, బెల్, నాసిన్ వంటి కీలక పరిశ్రమలు ఉన్నాయి.ఈ రహదారి అభివృద్ధితో రవాణా, వాణిజ్యం, ఉపాధి, యాత్రికులకు వెసులుబాటు వంటి అనేక లాభాలు లభిస్తాయని చెప్పారు. ఈ మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరారు.

సృష్టి సరోగసీ వ్యవహారం కారణంగా..
ప్రస్తుతం ఫర్టిలిటీ, ఐవీఎఫ్ పై
పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐవీఎఫ్
టోటల్ ఫెయిల్యూర్సే ఎక్కువగా ఉంటాయా?
అందుకే సరోగసీ అనే అడ్డదారుల్లోకి వెళ్తారా?
అన్న ప్రశ్న తలెత్తుతోంది.
ఇదిలా ఉంటే సృష్టి బాధితుల గోడు ఏంటి?
ఈ విషయంలో సృష్టి ఫర్టిలిటీ సెంటర్
నిర్వాహకురాలు నమ్రత వాదనలు
ఎలాంటివి? అధికారులు ఏమంటున్నారు?
మరిన్ని వివరాలలోకి వెళితే...

వివాదాల బారిన సరోగసీ

తెలుగు రాష్ట్రాలలో అంతుచిక్కని వ్యవహారం

లక్షలలో దోచుకున్నారంటున్న బాధితులు

అనూహ్య విచారణలు ఎదుర్కొంటున్న ఫర్టిలిటీ సెంటర్లు



మాతృత్వ మధురిమలు.. తొమ్మిది నెలలు బిడ్డను మోసి కంటేనే తెలుస్తుంది. ఆ భార్యభర్తలకు ఎక్కడలేని ఆనందం ఉంటుంది. డెలివరీ వరకూ కంటికి రెప్పల కపాడుకుంటారు. ఆ తరువాత కూడా ఆ బేబీని చూసుకోవడంలోనే రోజులు గడిచిపోతాయి. ఇప్పుడు ఆ రోజులు పోయాయి. అందంతా వేరే ప్రపంచం. కానీ ఈ మధ్య కాలంలో ముఖ్యంగా సినీతారలు.. ఉద్యోగస్తులు సరోగసి పద్ధతిని ఎంచుకుంటున్నారు. మొదటి ఇలాంటి పద్ధతి కూడా ఉంటుందా అని చాలా మంది ఆశ్చర్యపోయారు. ఒకరితో మొదలైన ఆ సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తుంది. అసలు ఈ పద్ధతి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఐవిఎఫ్ గర్భదారణ సక్సెస్ రేటు 40 శాతం మాత్రమే

ఇప్పటి వరకూ ఉన్న గణాంకాలను అనుసరించి చెబితే.. ఐవీఎఫ్ క్లినికల్ గర్భదారణల సక్సెస్ రేటు 40 శాతం మాత్రమే. ఇక ప్రత్యక్ష జననాల రేటు 33 శాతానికి మించి లేదు. ఎప్పుడైతే.. ఇది సాధ్యం కాదని తెలుస్తుందో.. సరోగసికి వెళ్లడం ప్లాన్ %దీ% గా చెబుతారు. బేసిగ్గా ప్లాన్ %సూ% ఇదే కానీ.. ఇక్కడొక టెక్నిక్ వాడతారు. వారి వీక్నెస్ ని క్యాష్ చేసుకోడానికి పెద్ద ఎత్తున ట్రై చేస్తారు. ఇందుకంటూ భారీ ఎత్తున ఖర్చవుతుందని చెప్పడం. అక్కడ ఎలాంటి ఖర్చు లేకున్నా.. వీరు దాన్ని అతి పెద్ద విషయంగా భూతద్దంలో పెట్టి చూపించడం జరుగుతుంది. విజయవాడలో ఒక బాధితురాలికి.. ఆమె పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేసుకున్నా.. డబ్బు కోసం ఆమెకంటూ ఒక ప్రాసెస్ స్టార్ట్ చేసి డబ్బు గుంజినట్టు తెలుస్తోంది.

ఐవీఎఫ్ 90 శాతం ఫెయిల్యూర్సే ఎక్కువ

ఓవరాల్‌గా ఐవీఎఫ్ 90 శాతం ఫెయిల్ కావడమే ఎక్కువ. కారణమేంటంటే ఇందులో అధిక శాతం.. కేసుల్లో పిల్లల కోసం ఎదురు చూసి చూసి 35 ఏళ్ల వయసు దాటాక.. ఇలాంటి ఫర్టిలిటీ కేంద్రాలను ఆశ్రయిస్తారు. వీరిలో మరో కేటగిరి వారు ఉంటారు. వీరు ఎంపిక చేసుకున్న వృత్తి తదితర అంశాల కారణంగా సంతానోత్పత్తికి టైం ఎక్కువ తీసుకుంటారు. ఈ టైమింగే అతి పెద్ద మిస్టేక్. తర్వాతి కాలంలో వీరు ఈ సెంటర్లుకు రాగానే రెండు మూడు సిట్టింగుల తర్వాత వచ్చే మెయిన్ కామెంట్ .. అండాల నాణ్యత లేదని అంటారు డాక్టర్లు.

రాజస్థాన్ దంపతుల నుంచి రూ.34 లక్షలు వసూలు

ఇదిలా ఉంటే.. కమర్షియల్ సరోగసీ.. అతి పెద్ద తప్పిదం. నేరం కిందకు వస్తుంది. కాబట్టి గర్భాన్నిచ్చేవారు ఒప్పుకోరని మొదలు పెడతారు. ఇక్కడి నుంచి అసలు మోసం మొదలవుతుంది. వీరిని ఒప్పించానికే పది పదిహేను లక్షల ఖర్చవుతుందని అంటారు. నిజానికైతే అంత సీనుండదు. ఇందుకోసం మరో ప్లాన్ వేస్తారు. ప్రస్తుతం సృష్టి కేసు వ్యవహారమే తీసుకుంటే.. రాజస్థాన్ దంపతుల నుంచి వీరు వసూలు చేసిన మొత్తం అక్షరాలా 34 లక్షల రూపాయలు. అయితే గర్భాన్నిచ్చిన సరోగసీ మదర్ కి ఇచ్చింది 90 వేలు. అంటే సుమారు 33 లక్షల మేర నొక్కేసినట్టు తెలుస్తోంది. ఏడాదికి ఒక పది మంది ఇలాంటి వారొస్తే చాలు.. కోటాను కోట్ల రూపాయల కనకవర్షం కురిసినట్టే.

గ్రామ స్థాయిలో ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ

డబ్బు చేతిలో బాగా ఆడుతుండటంతో.. గ్రామ స్థాయిలో ఉచిత మెడికల్ క్యాంపుల ద్వారా డాటా సేకరణ. ఆపై వారిలో కొందరిని గుర్తించి.. సరోగసీకి ఒప్పుకునేలా చేస్తుంటారు. అలా ఒక కారిడార్ ని క్రియేట్ చేసి పెట్టుకుంటారు. ఇక వీర్య సేకరణలో అసలు వీరి స్టైలే వేరు. ఆరోగ్యకరమైన విధానాల ద్వారా.. ఈ వీర్య సేకరణ విధానమే ఉండదు. వీర్య సేకరణకంటూ కొన్ని నియమాలుంటాయి. టెస్టులుంటాయి. అలాక్కాకుండా నేరుగా బోర్డులు పెట్టి మరీ ఎవరి నుంచి అంటే వారి నుంచి వీర్య సేకరణ చేస్తుంటారు. దీంతో ఇదొక అనారోగ్య కరమైన వాతావరణానికి ఆస్కారమేర్పడుతుంది.

అబార్షన్ కోసం వచ్చిన అసోం జంట ట్రాప్

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీసెంటర్ ప్రస్తుత కేసులో ఎలాంటి మోసానికి పాల్పడ్డారో చూస్తే.. అబార్షన్ కోసం వచ్చిన అసోంకు చెందిన జంటను ట్రాప్ చేసి వారి బిడ్డను రాజస్థాన్ జంటకు విక్రయించినట్టు దర్యాప్తులో తేలింది. 2016 లోనే ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నట్టు గుర్తించిన మెడికల్ కౌన్సిల్- సృష్టి సరోగసి ఆసుపత్రి లైసెన్సును ఐదేళ్లపాటు రద్దు చేసింది. డాక్టర్ నమ్రత దీన్ని పునరుద్ధరించాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆశ్రయించారు. అయితే ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది కాబట్టి.. సాధ్యం కాదని తెగేసి చెప్పింది కౌన్సిల్. సరోగసీ మహిళకు సిజేరియన్ చేయాలని.. భర్త మరో రెండున్నర లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నాడని.. రాజస్థాన్ జంట నుండి మరో రెండున్నర లక్షలు అదనంగా తీసుకున్నారు. ఇలా 34 లక్షల రూపాయల వరకూ వసూలు చేసినట్టు గుర్తించారు అధికారులు.

ఒకటికి రెండు సార్లు ఆరా తీసి ముందుకెళ్ళాలి

ఇలాంటి ఎన్నో ట్రిక్కులు వాడుతోన్న నమ్రత తన అక్రమ సృష్టిని కొనసాగిస్తూనే పోతున్నారు. ఇన్ని కేసులు నమోదవుతున్నా.. ఆమె మాత్రం తన కు ఈ రంగంలో 35 ఏళ్ల అనుభవం ఉంది. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్టుగానే చెబుతున్నారు. ఇప్పటి వరకూ ఒక్క కంప్లయింట్ లేదని చెబుతూనే.. నేరం జరిగింది ఏపీలో అయితే తెలంగాణలో ఎలా అరెస్ట్ చేస్తారంటూ లాజిక్ లాగుతున్నారు. దీనంతటికీ కారణం అధికారుల్లోని సమన్వయ లోపం. దీన్ని ఆసరాగా చేసుకుని నమ్రత ఇన్నేళ్లుగా ఈ దందా కొనసాగిస్తున్నట్టుగా అంచనా వేస్తున్నారు. మీరు కావాలంటే చూడండి.. విజయవాడలో ఆస్పత్రికి అన్ని అనుమతులు న్నాయని ఇక్కడి సిబ్బంది చెబుతుంటే.. అసలు అలాంటి దొకటి ఉన్నట్టుగానే తమకు తెలీదని అంటారు అధికారులు. ఇదెక్కడి విడ్డూరమో అర్థం కావడం లేదంటారు బాధితులు. చూశారుగా పరిస్థితి ఎలా ఉందో. ఈ లూప్స్ అండ్ గ్యాప్స్ అడ్డు పెట్టుకుని నమ్రత తన అక్రమ సృష్టి నాన్ స్టాప్ గా కొనసాగిస్తూ పోతున్నట్టు గుర్తించారు పోలీసులు.ఒక వేళ పిల్లలు కావాలనుకున్న వారు గుర్తించాల్సిన ముఖ్యమైన విషయమేంటంటే.. ఇలాంటి ఫర్టిలిటీ సెంటర్ల గురించి ఒకటికి రెండు సార్లు ఆరా తీసి మరీ ముందుకెళ్లడం. ఆపై కమర్షియల్ సరోగసీ నేరం కాబట్టి ఈ దిశగా ముందుకెళ్లకుండా ఆగిపోవడం. పిల్లలు పుట్టలేదంటే వెంటనే వారు చెప్పే అక్రమ మార్గంలోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలి. అలా జరగలేదంటే.. తర్వాత పెద్ద ఎత్తున సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. ప్రస్తుత రాజస్థాన్ దంపతుల విషయమే తీసుకుంటే.. వీరికిపుడు డబ్బుకు డబ్బు ఖర్చు- ఆపై బిడ్డ చేతికొచ్చిందా అంటే అదీ లేదు. దీంతో వీరి పరిస్థితి రెంటికి చెడ్డ రేవడి అయిన దుస్థితి.

20 వేల ప్రొఫైల్స్ గుర్తించిన పోలీసులు

2020లో విశాఖపట్నంలోనూ ఇదే తరహాలో నమ్రత అరెస్ట్ అయ్యారు. వివిధ ఆసుపత్రుల్లో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకునే నమ్రత అబార్షన్ కోసం వచ్చే జంటలను ట్రాప్ చేస్తున్నట్లు గుర్తించారు పోలీసులు. ఇప్పటికే సికింద్రాబాద్, కొండాపూర్, కూకట్‌పల్లిలో ఉన్న సృష్టి సెంటర్లలో సోదాలు చేసిన పోలీసులు దాదాపు 20 వేల మందికి సంబంధించిన ప్రొఫైల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. చూశారుగా ఎంత చాటు మాటుగా ఈ వ్యవహారం నడిపిస్తున్నారో. ఇదొక మాఫియా కింద తయారు చేసి.. కావల్సినంత వెనకేయడం.. కేసులైనా సరే ఎలాగోలా బయట పడి తిరిగి తమ దందా కొనసాగించడం. ఇలా నమ్రతపై ఇప్పటికే పలు కేసులున్నట్టు సమాచారం. పిల్లలు కావాలన్న ఆలోచన సమంజసమే. కాదనడం లేదు. అదృష్టమో దురదృష్టమో ఒక్కోసారి పిల్లలు పుట్టరు. దీంతో ఇలాంటి కేంద్రాల ద్వారా తమ చిరకాల కోరిక తీర్చుకోవాలన్న ఆలోచన చేయడం జరుగుతూనే ఉంటుంది. కానీ ఇక్కడే అత్యంత జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఆనందం కావల్సిందే.. కానీ ఎంత మూల్యానికి? అన్నదిప్పుడు అతి పెద్ద చర్చగా మారింది. బేసిగ్గా ఈ కేసు కూడా బయట పడి ఉండేది కాదు. ఆ బేబీకి క్యాన్సర్ అన్న ఫాక్టర్ లేక పోయి ఉంటే వారు తమ బేబీనా కాదా అని చూసేవారు కాదు. అసలీ గొడవే ఉండేది కాదు. అంత టాక్టీస్ నమ్రత అండ్ కో మెయిన్ టైన్ చేసేదని అంటారు. ఇప్పటి వరకూ తమపై ఎన్ని కేసులున్నా.. వారికి తెలీకుండా వీరిని వీరికి తెలీకుండా వారిని.. ఏమార్చి ఏమార్చి ఎంతో టెక్నిక్స్ వాడ్డంలో నమ్రత టీం ఆరితేరినట్టుగా చెబుతారు పోలీసులు. తాజాగా విజయవాడలో ఒక బాధితురాలు బిగ్ టీవీతో తన గోడు వెళ్లబోసుకుంది. తన చిన్నకుమారుడు చని పోయిన తర్వాత.. మళ్లీ గర్భం దాల్చాలనుకున్నట్లు తాను భావించాననీ.. ఇదే తనకు చేటు తెచ్చినట్టు చెప్పారామె. తాము భారీ ఎత్తున ఖర్చు చేసిన తర్వాత%కొ% బిడ్డను పుట్టించలేక చేతులెత్తాశారని కన్నీళ్లు పెట్టుకుంటోందీమె.

పిల్లల్ని చోరీ చేసే ముఠా నయం 2,3 లక్షలకు అమ్ముతారు

ఇంత ఖర్చు పెట్టడానికి దులు ఏ అనాథ పిల్లల్నో దత్తత తీసుకుని ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది. బేసిగ్గా ఇలాంటి వారికోసం పిల్లలను చోరీ చేసే ముఠా మరొకటి ఉంటుంది. వీరు రెండు మూడు లక్షల వరకూ మాత్రమే వసూలు చేస్తారు. అదే పెద్ద పెద్ద చదువులు చదువుకునన నమ్రత లాంటి వారి పరిస్థితి చూస్తే.. ఏకంగా 30 నలభై లక్షల మేర వసూలు చేసి నిలువుదోపిడీ చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కాబట్టి బీ అవేర్ ఆఫ్ ఇట్. ఈ రాజస్థాన్ జంట ద్వారా మిగిలిన పిల్లలు లేని జంటలు ఆచీ తుచి వ్యవహరించాల్సిన పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు నిపుణులు. కాబట్టి తస్మాత్ జాగ్రత్త అన్న హెచ్చరికలు అందుతున్నాయ్.

బి.వి.రమణ
94407 40015

పిల్లల అక్రమ రవాణా

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేసులో వెలుగులోకి వచ్చిన కొత్త అంశాలు ఏంటని చూస్తే సృష్టిలో అసలు సరోగసీ వ్యవస్థ లేదని చెబుతున్నారు పోలీసులు. అయితే ఈ పేరు మీద పిల్లల అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు డాక్టర్ నమ్రత.అస్సాం, మేఘాలయాకు చెందిన ఆదివాసీ పిల్లల్ని తీస్కొచ్చి.. పిల్లలు లేని జంటల నుంచి పెద్ద మొత్తం వసూలు చేసినట్టుగా గ్తించారు. హైదరాబాద్ లో సెటిలైన ఆదివాసీ పిల్లల్ని గత కొంత కాలంగా ఆమె కొంటున్నట్టు కనుగొన్నారు. ఒక్కో జంట నుంచి 30 నుంచి యాభై లక్షల రూపాయల మేర వసూలు చేసినట్టు చెబుతున్నారు. ఆదివాసుల దంపతులకు లక్ష లోపు డబ్బులు ఇచ్చి వారి నుంచి పిల్లల్ని తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. పురిట్లో ఉన్న బిడ్డలను తీస్కొచ్చి సరోగసీ పేరిట అప్పగిస్తున్నట్టు తమ ఎంక్వయిరీలో తేల్చారు అధికారులు. ఒక్క హైదరాబాద్ సెంటర్లోనే 30 సరోగసీ కేసులు ఆమె అధ్వర్యంలో జరిగినట్టు తెలుస్తోంది. వీరందరినీ పోలీసులు కలిసే యత్నం చేస్తున్నారు పోలీసులు. ఎందుకంటే వీరికిచ్చిన పిల్లలు ఎవరు? వారు ఎక్కడి వారు? ఈ విషయంలో ఎంత మేర అక్రమాలు జరిగాయో గుర్తించే యత్నం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని సృష్టి సెంటర్లలో సోదాలకు రంగం సిద్ధం చేస్తున్నారు పోలీసులు.

పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడం

● మరోసారి బాంబ్ పేల్చిన భారత ఆటగాళ్లు! ● నేడు భారత్, పాకిస్థాన్ మధ్య సెమీఫైనల్ మ్యాచ్ ● డబ్ల్యూసీఎల్ సెమీఫైనల్ మ్యాచ్‌పై నీలినీడలు ● స్పాన్సర్ చేయలేమని ఇప్పటి కే ప్రకటించిన ఈజ్‌మై ట్రిప్

వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) 2025 లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన సెమీఫైనల్ మ్యాచ్పై నీలినీడలు కమ్ముకున్నాయి. జూలై 31న బర్మింగ్హామ్లో జరగాల్సిన డబ్ల్యూసీఎల్ సెమీఫైనల్లో పాకిస్తాన్ ఛాంపియన్స్తో మ్యాచ్ ఆడటానికి భారత ఆటగాళ్లు నిరాకరించినట్లు సమాచారం. సెమీఫైనల్లో పాకిస్తాన్తో ఆడటానికి భారత ప్లేయర్స్ నిరాకరించారు అని జాతీయ వార్తా సంస్థ తమ నివేదికలో పేర్కొంది. అయితే దీనిపై డబ్ల్యూసీఎల్ నిర్వాహకులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. డబ్ల్యూసీఎల్ 2025 భారత్, పాకిస్థాన్ సెమీఫైనల్ మ్యాచ్ను తాము స్పాన్సర్ చేయలేమని ఇప్పటికే టోర్నీ స్పాన్సర్స్ 'ఈజ్ మై ట్రిప్' ప్రకటించింది. ఉగ్రవాదం, క్రికెట్ ఎప్పటికీ కలిసి ముందుకు వెళ్లలేవని ఈజ్ మై ట్రిప్ కంపెనీ కో ఓనర్ నిశాంత్ పిట్టి పోస్ట్ చేశారు. భారత ప్రజల మనోభావాలను గౌరవిస్తూ.. మేము ఈ మ్యాచ్ నుండి వైదొలుగుతున్నామని స్పష్టం చేశారు. తమ మొదటి ప్రాధాన్యం దేశం అని, ఆ తర్వాతే వ్యాపారం అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంకు తాము ఏమాత్రం మద్దతు ఇవ్వం అని నిశాంత్ పిట్టి చెప్పుకొచ్చారు. లీగ్ దశలో పాకిస్థాన్తో మ్యాచ్ ఆడేందుకు భారత ప్లేయర్స్ నిరాకరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు సెమీఫైనల్లో కూడా ఆడం అని చెప్పారట. భారత మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్, శిఖర్ ధావన్, సురేష్ రైనా, యూసుఫ్ పఠాన్ సహా మరికొందరు పాకిస్థాన్తో లీగ్ మ్యాచ్ ఆడబోమని చెప్పిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ధావన్, రైనా అయితే పాకిస్థాన్తో ఎట్టి పరిస్థితుల్లో ఆడేది లేదని స్పష్టం చేశారు. స్పాన్సర్ తప్పుకోవడం, భారత ప్లేయర్స్ ఆడమని చెప్పడంతో నిర్వాహకులు ఏ నిర్ణయం తీసుకుంటారో అని ఆసక్తి నెలకొంది. సెమీఫైనల్ మ్యాచ్ను మారుస్తారా? లేదా పాకిస్థాన్ను ఫైనల్ చేర్చుతారా? అని ఉత్కంఠ నెలకొంది. టోర్నీ లీగ్ దశలో 5 మ్యాచ్లు ఆడిన భారత్ ఛాంపియన్స్ ఒకే విజయం సాధించింది. అయితే మెరుగైన రన్ రేట్తో సెమీస్కు అర్హత సాధించింది. పాకిస్థాన్, దక్షిణాఫ్రికాలు టాప్-2లో ఉండగా.. ఆస్ట్రేలియా మూడో స్థానంలో, భారత్ నాలుగో స్థానంలో ఉన్నాయి.

39 ఏ ళ్ల వయసులో రీఎంట్రీ ఇచ్చిన స్టార్ బ్యాటర్ బ్రెండన్ టేలర్

జింబాబ్వే వెటరన్ బ్యాటర్ బ్రెండన్ టేలర్ 39 ఏళ్ల లేటు వయసులో అంతర్జాతీయ క్రికెట్లోకి రీఎంట్రీ ఇచ్చాడు. అవినీతి మరియు డోపింగ్ నిరోధక నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను ఐసీసీ విధించిన మూడున్నర సంవత్సరాల బ్యాన్ను పూర్తి చేసుకొని జింబాబ్వే టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. త్వరలో న్యూజిలాండ్తో జరుగబోయే రెండో టెస్ట్ కోసం జింబాబ్వే సెలెక్టర్లు టేలర్ను జట్టులోకి తీసుకున్నారు. 2019లో ఢిల్లీకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి 15 వేల యూస్ డాలర్లు ముడుపులు (జింబాబ్వేలో టీ20 లీగ్ లాంచ్ చేసే విషయంలో) తీసుకున్నందుకు గాను, అలాగే నిషేధిత ఉత్ప్రేరకమైన కొకైన్ను వాడినందుకు గాను టేలర్పై 2022 జనవరిలో ఐసీసీ మూడున్నరేళ్ల బ్యాన్ విధించింది. టేలర్ ఇప్పుడు ఆ బ్యాన్ను పూర్తి చేసుకొని త్వరలో జాతీయ జట్టుకు ఆడనున్నాడు. టేలర్ జింబాబ్వేకు ప్రాతినిధ్యం వహించిన గొప్ప క్రికెటర్లలో ఒకరు. వికెట్కీపర్ బ్యాటర్ అయిన అతను మూడు ఫార్మాట్లలో 9938 పరుగులు చేసి జింబాబ్వే తరఫున మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా ఉన్నాడు. జింబాబ్వే తరఫున అత్యధిక సెంచరీలు (17) చేసిన బ్యాటర్ టేలరే కావడం విశేషం. టేలర్ తనపై బ్యాన్ విధించక ముందు ఆడిన మూడు ఇన్నింగ్స్లో (టెస్ట్లో) వరుసగా 92, 81, 49 పరుగులు స్కోర్ చేశాడు. ఇదిలా ఉంటే, రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ కోసం ప్రస్తుతం న్యూజిలాండ్ జట్టు జింబాబ్వేలో పర్యటిస్తుంది. ఈ సిరీస్లోని తొలి మ్యాచ్ ఇవాళే (జులై 30) ప్రారంభమైంది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేస్తున్న జింబాబ్వే 46 ఓవర్ల తర్వాత 5 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసి కష్టాల్లో ఉంది. సిగా (19), క్రెయిగ్ ఎర్విన్ (31) క్రీజ్లో ఉన్నారు. మ్యాట్ హెన్రీ 4 వికెట్లు తీసి జింబాబ్వేను దెబ్బకొట్టాడు.

సాత్విక్-చిరాగ్ జోడీ శుభారంభం

మకావు: ఈ ఏడాది తొలి టైటిల్ కోసం వేచి చూస్తున్న భారత డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మకావు ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్%-%300 బ్యాడ్మింటన్ టోర్నీలో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. మంగళవారం జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో సాత్విక్-చిరాగ్ ద్వయం 21-13, 21-15తో లో హాంగ్ యీ-ఎన్జీ ఇంగ్ చెయోంగ్ (మలేసియా) జంటపై గెలిచి శుభారంభం చేసింది. 36 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్లో భారత జోడీకి ఏ దశలోనూ పోటీ ఎదురుకాలేదు. మహిళల డబుల్స్లో ప్రియ%-%శ్రుతి మిశ్రా (భారత్) జోడీ కూడా ముందంజ వేసింది. తొలి రౌండ్లో ప్రియ-శ్రుతి 21-15, 16-21, 21-17తో జి లింగ్ హువాంగ్%-%వాంగ్ జు మిన్ (చైనీస్ తైపీ)లపై నెగ్గి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. మహిళల సింగిల్స్ విభాగంలో భారత రైజింగ్ స్టార్స్ అన్మోల్, తస్నీమ్ మీర్ మెయిన్ 'డ్రా'కు అర్హత సాధించారు. క్వాలిఫయింగ్ మ్యాచ్లో అన్మోల్ 21-11, 21-13తో ఫాతిమా (అజర్బైజాన్)పై, తస్నీమ్ 21-14, 13-21, 21-17తో టిడాప్రోన్ క్లీబైసన్ (థాయ్లాండ్)పై గెలుపొందారు. మెయిన్ 'డ్రా' తొలి రౌండ్లో టాప్ సీడ్ చెన్ యు ఫె (చైనా)తో తస్నీమ్‌బీ రెండో సీడ్ బుసానన్ (థాయ్లాండ్)తో అన్మోల్ తలపడతారు. మహిళల డబుల్స్ విభాగంలో టాప్ సీడ్ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ (భారత్) ద్వయం అనూహ్యంగా తొలి రౌండ్లోనే నిష్క్రమించింది. లిన్ జియో మిన్%-%పెంగ్ యు వె (చైనీస్ తైపీ) జోడీతో జరిగిన మ్యాచ్లో గాయత్రి-ట్రెసా జంట 21-16, 20-22, 15-21తో ఓడిపోయింది. మరో తొలి రౌండ్ మ్యాచ్లో అపూర్వ-సాక్షి (భారత్) 8-21, 11-21తో తియో మె జింగ్-గో పె కి (మలేసియా) చేతిలో ఓటమి చవిచూశారు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో హరిహరన్-రూబన్ (భారత్) 21-15, 19-21, 14-21 తో టోరి ఐజవా-దైసుకె సానో (జపాన్) చేతిలో పరాజయం పాలయ్యారు. డింకూ సింగ్-అమాన్ (భారత్) జోడీ క్వాలిఫయింగ్ మ్యాచ్లో 21%-18, 21-17తో లా చెయుక్ హిమ్-యెంగ్ షింగ్ చోయ్ (హాంకాంగ్) జంటపై నెగ్గి మెయిన్ 'డ్రా'కు చేరుకుంది. మిక్స్డ్ డబుల్స్ విభాగంలో తాండ్రంగి హేమనాగేంద్ర బాబు-ప్రియ (భారత్) జోడీ మెయిన్ 'డ్రా'కు అర్హత పొందింది. క్వాలిఫయింగ్ మ్యాచ్లో ఆంధ్రప్రదేశ్కు చెందిన హేమనాగేంద్ర బాబు-ప్రియ జోడీ 21-17, 21-19తో జి వె హి-యాన్ ఫె చెన్ (చైనీస్ తైపీ) ద్వయంపై విజయం సాధించింది. ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్లో భారత స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మళ్లీ టాప్-10లోకి దూసుకొచ్చింది. గతవారం చైనా ఓపెన్లో సెమీఫైనల్కు చేరడం ద్వారా సాత్విక్ జంట మూడు స్థానాలు మెరుగుపరుచుకొని 10వ ర్యాంక్కు చేరింది. గతేడాది థాయ్లాండ్ ఓపెన్ టైటిల్ నెగ్గిన అనంతరం ప్రపంచ నంబర్వన్ ర్యాంక్ దక్కించుకున్న భారత ద్వయం... ఈ సీజన్లో మూడు టోర్నీల్లో సెమీఫైనల్కు చేరింది. చైనా ఓపెన్ కంటే ముందు సింగపూర్ ఓపెన్, ఇండియా ఓపెన్లలో సైతం ఈ జోడీ సెమీస్ ఆడింది. పురుషుల సింగిల్స్లో భారత అగ్రశ్రేణి షట్లర్ లక్ష్యసేన్ రెండు స్థానాలు మెరుగు పరుచుకొని 17వ ర్యాంక్కు చేరాడు. ఇక మహిళల సింగిల్స్లో ఇటీవల పీవీ సింధుపై నెగ్గిన 17 ఏళ్ల ఉన్నతి హుడా కెరీర్ బెస్ట్ 31వ ర్యాంక్ దక్కించుకుంది. ఈ విభాగంలో భారత్ నుంచి అత్యుత్తమంగా సింధు 15వ స్థానంలో ఉంది. టాప్-100లో భారత్ నుంచి 16 మంది ఉండటం విశేషం. మహిళల డబుల్స్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జంట 11వ ర్యాంక్లో కొనసాగుతోంది.

తన విధిని నెరవేర్చాను" లూయిస్ డియాజ్

బుండెస్లిగా ఛాంపియన్స్ బేయర్న్ మ్యూనిచ్కు ˘65.5 మిలియన్ల తరలింపును పూర్తి చేసిన తర్వాత లివర్పూల్లో కొలంబియా ఇంటర్నేషనల్ జర్మన్ క్లబ్తో నాలుగు సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేసి, ఆన్ఫీల్డ్లో తన మూడున్నర సంవత్సరాల బసను ముగించింది. 28 ఏళ్ల ఈ యువకుడు తన భవిష్యత్తుపై ఊహాగానాల కారణంగా శనివారం %ూజ% మిలన్తో జరిగిన లివర్పూల్ ప్రీ-సీజన్ మ్యాచ్కు దూరంగా ఉన్నాడు. ఈ నెల ప్రారంభంలో బేయర్న్ యొక్క ˘58.6 మిలియన్ల ప్రారంభ ఆఫర్ను తిరస్కరించిన లివర్పూల్, వారాంతంలో ˘65.5 మిలియన్ల ఫాలో-అప్ బిడ్ను అంగీకరించింది మరియు డయాజ్కు క్లబ్తో మెడికల్ పరీక్ష చేయించుకోవడానికి అనుమతి ఇచ్చింది. వింగర్ రెడ్స్ను ప్రీమియర్ లీగ్ ఛాంపియన్గా వదిలివేస్తాడు, క్లబ్లో ఉన్న సమయంలో నాలుగు ప్రధాన వెండి వస్తువులను గెలుచుకున్నాడు మరియు ఈ నెల ప్రారంభంలో జట్టు సహచరుడు డియోగో జోటా మరణం లేకుంటే అతని నిష్క్రమణ "పరిపూర్ణ వీడ్కోలు" అయ్యేదని చెప్పాడు."నేను ప్రపంచంలోని అన్ని కలలతో వచ్చాను, మరియు మేము కలిసి సాధించిన ప్రతిదానికీ నేను గర్వంగా బయలుదేరుతున్నాను" అని డియాజ్ ఇన్స్టాగ్రామ్లో రాశారు."నేను అద్భుతమైన వ్యక్తులను, అద్భుతమైన సహోద్యోగులను, నాకు చాలా సహాయం చేసిన కోచ్లను మరియు అసాధారణ అభిమానులను కలిశాను. లివర్పూల్ నిజానికి ఒక ప్రత్యేక జట్టు, మరియు నేను ప్రతి ఒక్కరినీ నా హృదయంలో ఉంచుకుంటాను."కర్తవ్యం నెరవేరిందనే భావనతో బయలుదేరడం మంచిది, మరియు అన్నింటికంటే ముఖ్యంగా, ఒక ఛాంపియన్ను విడిచిపెట్టడం. మనలో ఒకరిని ఇంత విషాదకరంగా కోల్పోయి ఉండకపోతే అది సరైన వీడ్కోలు అయ్యేది."నేను ప్రతి ఒక్కరినీ నా హృదయంలో మోసుకెళ్తాను, కానీ ముఖ్యంగా వారిలో ఒకరు: డియోగో. నేను అతన్ని ఎప్పటికీ మరచిపోను. మేము అతన్ని ఎప్పటికీ మరచిపోము. ప్రతిదానికీ ధన్యవాదాలు."డయాజ్ జనవరి 2022లో పోర్టో నుండి లివర్పూల్లో ప్రారంభ˘37 మిలియన్లకు చేరాడు, ఆన్ఫీల్డ్లో ఉన్న సమయంలో 148 ప్రదర్శనలలో 41 గోల్స్ చేశాడు. రెడ్స్తో తన ప్రారంభ సీజన్లో అతను %ఖీూ% కప్ మరియు %జుఖీూ% కప్ను గెలుచుకున్నాడు మరియు 2022 ఛాంపియన్స్ లీగ్ ఫైనల్లో రియల్ మాడ్రిడ్ చేతిలో ఓడిపోయిన జట్టులో భాగం. లివర్పూల్ ప్రీమియర్ లీగ్ను గెలుచుకోవడంతో అన్ని పోటీలలో 17 గోల్స్ సాధించి, గత సీజన్లో డయాజ్ తన కెరీర్లో అత్యంత ఫలవంతమైన సీజన్ను ఆస్వాదించాడు. వింగర్ నిష్క్రమణ అంటే ఈ వేసవిలో ఇప్పటివరకు లివర్పూల్ ఆటగాళ్ల అమ్మకాలలో దాదాపు ˘115 మిలియన్లు సంపాదించింది. ఫ్లోరియన్ విర్ట్జ్, హ్యూగో ఎకిటికే, జెరెమీ ఫ్రింపాంగ్ మరియు మిలోస్ కెర్కెజ్లపై దాదాపు ˘270 మిలియన్ల ఖర్చును భర్తీ చేయడానికి ఇది సహాయపడింది. మాగ్పీస్ యొక్క దూర-తూర్పు పర్యటనలో ప్రయాణించని మరియు క్లబ్ను విడిచిపెట్టడానికి ఎంపికలను అన్వేషిస్తున్న న్యూకాజిల్ స్ట్రైకర్ అలెగ్జాండర్ ఇసాక్పై రెడ్స్ ఆసక్తిని కొనసాగిస్తున్నారు. జనవరి 2022లో తన అరంగేట్రం నుండి, డయాజ్ స్థిరమైన డ్రిబ్లింగ్ సామర్థ్యాన్ని మరియు క్రమంగా పెరుగుతున్న గోల్ ముప్పును మిళితం చేశాడు. క్లబ్లో ఉన్న సమయంలో అతను రెడ్స్కు నాయకత్వం వహించాడు, గోల్స్, గోల్ ఇన్వాల్వ్మెంట్స్ మరియు ప్రత్యర్థి బాక్స్లో టచ్లలో రెండవ స్థానంలో ఉన్నాడు. గత సీజన్లో అతని షాట్ కన్వర్షన్ రేటు - అన్ని పోటీలలో 19% - లివర్పూల్ షర్ట్లో అతని అత్యధికం కావడం యాదృచ్ఛికం కాదు. వింగర్ తన లీగ్ ప్రదర్శనలలో 39% ఫాల్స్ నైన్గా చేశాడు, అంటే అతను సెంట్రల్ ఏరియాల నుండి ఎక్కువగా షూట్ చేయగలిగాడు. నవంబర్లో బేయర్ లెవర్కుసేన్తో జరిగిన మ్యాచ్లో హెడ్ కోచ్ ఆర్నే స్లాట్ డయాజ్ను ఆ పాత్రలో ట్రయల్ చేశాడు, కొలంబియన్ 4-0 విజయంలో హ్యాట్రిక్ సాధించినప్పుడు, డిసెంబర్ మరియు జనవరిలో మెర్సీసైడర్స్ మంచి ప్రభావాన్ని చూపిన ఉపాయం ఇది. ముందుకు సాగడానికి అతని బెదిరింపుతో పాటు, డయాజ్ జట్టు కోసం గ్రాఫ్ట్ చేయడంలో ప్రసిద్ధి చెందాడు. అతను ప్రీమియర్ లీగ్లో చివరి మూడవ స్థానంలో 70 సార్లు స్వాధీనం చేసుకున్నాడు, అతను వచ్చినప్పటి నుండి లివర్పూల్ ఆటగాడు సాధించిన రెండవ అత్యధికం, మరియు అతను సాపేక్షంగా స్వల్పంగా 5 అడుగుల 10అంగుళాల (1.78 మీ) ఫ్రేమ్ ఉన్నప్పటికీ గెలిచిన డ్యూయల్స్కు కూడా అదేవిధంగా ఉన్నత స్థానంలో ఉన్నాడు. గత సీజన్లో కేంద్రంగా ఉపయోగించినప్పుడు, అతని అధిక-శక్తి ఒత్తిడి రెడ్స్కు టెంపోను సెట్ చేయడంలో సహాయపడింది. కానీ తదుపరి సీజన్లో ఆ పాత్రను క్లబ్ రికార్డ్ సంతకం చేసిన ఫ్లోరియన్ విర్ట్జ్ భర్తీ చేయవచ్చు, అతను - అతని దాడి నైపుణ్యం ఉన్నప్పటికీ - బంతిపై రాక్షసుడిలా పనిచేస్తాడు. 22 ఏళ్ల జర్మన్ గత రెండు బుండెస్లిగా సీజన్లలో 71 సార్లు చివరి మూడవ స్థానంలో గెలిచాడు, ఇది ఇతర ఆటగాడి కంటే 15 ఎక్కువ. ఎడమ పార్శ్వంలో డయాజ్ ఆకుల ఖాళీని పూరించడం పరంగా, కోడి గక్పో స్పష్టమైన లబ్ధిదారుడిగా కనిపిస్తాడు. డచ్మన్ గత సీజన్లో 18 సార్లు గోల్స్ చేశాడు, అయినప్పటికీ అతను రద్దీగా ఉండే ప్రదేశాలలో డ్రిబ్లింగ్ చేయడంలో అంత భావవంతంగా లేడు. ఆగస్టులో 17 ఏళ్లు నిండిన రియో న్గుమోహా, ప్రెస్టన్, స్టోక్ మరియు %ూజ% మిలన్లతో ఈ నెల స్నేహపూర్వక మ్యాచ్లను ప్రారంభించాడు మరియు చివరికి డయాజ్ నిష్క్రమణ నుండి ప్రయోజనం పొందవచ్చు, అయినప్పటికీ యువకుడు ఇప్పటివరకు ఒకే ఒక్క పోటీ ప్రదర్శనలో పాల్గొన్నాడు. మరొక కొత్త సంతకం, హ్యూగో ఎకిటికే, సందర్భాలలో ఎడమవైపు కూడా మోహరించబడవచ్చు. ఈ ఫ్రెంచ్ ఆటగాడు ముందు వరుసలో ఆడే అవకాశం ఉంది కానీ ఫ్లూయిడ్ ఫార్వర్డ్ లైన్లో భాగంగా మరెక్కడా కూడా ఆడవచ్చు - లివర్పూల్ న్యూకాజిల్ నుండి అలెగ్జాండర్ ఇసాక్ను బహుమతిగా తీసుకోగలిగితే అది అవసరం కావచ్చు.

నా జీవితాన్నే మార్చేశావు: హార్దిక్ పాండ్యా పోస్ట్



టీమిండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా తన కుమారుడు అగస్త్య ను ఉద్దేశించి భావోద్వేగపూరిత నోట్ రాశాడు. ఈ ప్రపంచంలో అందరి కంటే తాను ఎక్కువగా అగస్త్యనే ప్రేమిస్తానని తెలిపాడు. ఈ చిన్నారి రాకతో తన ప్రపంచమే మారిపోయిందంటూ ఉద్వేగానికి లోనయ్యాడు. సెర్బియా మోడల్ నటాషా స్టాంకోవిక్ను ప్రేమించి పెళ్లాడిన హార్దిక్ పాండ్యా.. గతేడాది ఆమెకు విడాకులు ఇచ్చాడు. వీరిద్దరి సంతానమే అగస్త్య. బుధవారం (జూలై 30) అతడు ఐదో వసంతంలో అడుగుపెట్టాడు. ఈ సందర్భంగా హార్దిక్ పాండ్యా.. "వ్యక్తిగా నేను రోజురోజుకీ మరింత మెరుగపడేలా చేసే దైవదూత. నేను ఎంతగా ప్రేమిస్తున్నానో నీకు తెలియదు. నీతో గడిపే ఇలాంటి క్షణాల కంటే నాకు ఇంకేమీ గొప్పకాదు. నా జీవితాన్నే మార్చివేసిన నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. నాకు దక్కిన గొప్ప ఆశీర్వాదం నువ్వు. నేను చేసే ప్రతి చిలిపి పనిలోనూ నువ్వే నా పార్ట్నర్" అంటూ అగస్త్యతో కలిసి కెమెరా రికార్డింగ్ చేస్తున్న వీడియోను హార్దిక్ పాండ్యా షేర్ చేశాడు. ఇందులో తన పేరు చెప్పమని బతిమిలాడగా.. ఆఖర్లో ఆ పిల్లాడు అగస్త్య హార్దిక్ పాండ్యా అని చెప్తాడు. తండ్రీకొడుకుల బంధం చూసి నెటిజన్లు.. 'మీకు ఎవరి దిష్టి తగలకూడదు' అంటూ అగస్త్యకు బర్త్డే విషెస్ చెబుతున్నారు. అయితే, మరికొందరు మాత్రం అగస్త్యకు తల్లి- తండ్రితో కలిసి పుట్టినరోజు జరుపుకొనే అదృష్టం మాత్రం లేదంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా పేస్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా చివరగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో ఆడాడు. న్యూజిలాండ్తో ఫైనల్లో 18 బంతుల్లో 18 పరుగులు చేశాడు. ఇక మార్చిలో జరిగిన ఈ మ్యాచ్లో టీమిండియా గెలుపొంది టైటిల్ గెలుచుకున్న విషయం తెలిసిందే. మరోవైపు.. హార్దిక్ మాజీ భార్య నటాషా కూడా అగస్త్య బర్త్డే సందర్భంగా క్యూట్ వీడియో షేర్ చేసింది. "నా అగులీ.. నా సర్వస్వం నువ్వే. నిన్ను నాకు ఇచ్చినందుకు ఆ దేవుడికి ప్రతిరోజూ ధన్యవాదాలు చెబుతూనే ఉంటా. నీ చిరునవ్వు.., నీ ఆలింగనం.. నీ ఆప్యాయపు ముద్దులు.. ఇవే నాకు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. నన్ను ముందుకు నడిపిస్తాయి. నువ్వెంత విలువైనవాడివో నీకు తెలియదు రా కన్నా! కాలం మారినా.. నువ్వెప్పుడూ నాతో ఇలాగే ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా" అంటూ ఎమోషనల్ నోట్ రాసింది.

నేటి నుండి భారత్ ఇంగ్లాండ్ ఐదో టెస్ట్

లండన్లోని కెన్నింగ్టన్ ఓవల్ మైదానం వేదికగా రేపటి నుంచి (జులై 31) టీమిండియాతో ప్రారంభం కాబోయే ఐదో టెస్టుకు ముందు ఇంగ్లండ్ జట్టుకు అతి భారీ షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్, ఇన్ ఫామ్ ప్లేయర్ బెన్ స్టోక్స్ భుజం గాయం కారణంగా కీలకమైన మ్యాచ్కు దూరమయ్యాడు. స్టోక్స్ మాంచెస్టర్లో జరిగిన నాలుగో టెస్ట్లో ఏకంగా 35 ఓవర్లు వేసి గాయాన్ని కొని తెచ్చుకున్నాడు. ఆ మ్యాచ్ సెకెండ్ ఇన్నింగ్స్లో టీమిండియా బ్యాటర్లు వీరోచితంగా పోరాడుతున్న సమయంలోనే స్టోక్స్ చాలా అసౌకర్యంగా కనిపించాడు. అప్పుడే అతని పని అయిపోయిందని అంతా అనుకున్నారు. నాలుగో టెస్ట్ సెకెండ్ ఇన్నింగ్స్లో భారత బ్యాటర్లు ఐదుకు పైగా సెషన్లలో ఏకంగా 143 ఓవర్లు బ్యాటింగ్ చేసి ఇంగ్లండ్ బౌలర్ల రసాన్ని పీల్చారు. స్టోక్స్ దాని బాధితుడే. ఆ మ్యాచ్లో స్టోక్స్ బంతితో పాటు బ్యాట్తోనూ చెలరేగి (5 వికెట్ల ప్రదర్శన సహా 6 వికెట్లు, సెంచరీ) ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. అంతకుముందు వారు గెలిచిన మూడో టెస్ట్లోనూ స్టోక్సే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్గా నిలిచాడు. ఆ మ్యాచ్లో అతను 77 పరుగులు చేసి, 5 వికెట్లు తీశాడు. ఈ సిరీస్లో లీడింగ్ వికెట్ టేకర్గా (17 వికెట్లు) నిలవడంతో పాటు బ్యాట్తోనూ మంచి టచ్లో ఉన్న స్టోక్స్ కీలకమైన ఐదో టెస్ట్కు దూరం కావడం ఇంగ్లండ్ విజయావకాశాలను తప్పక ప్రభావితం చేస్తుంది. స్టోక్స్ గైర్హాజరీలో ఐదో టెస్ట్లో ఇంగ్లండ్ కెప్టెన్గా ఓలీ పోప్ వ్యవహరించనున్నాడు. ఈ మేరకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ తుది జట్టును కూడా ప్రకటించింది. ఇందులో ఏకంగా నాలుగు మార్పులు చేసింది. గాయపడిన స్టోక్స్ స్థానంలో జేమీ ఓవర్టన్ తుది జట్టులోకి రాగా.. జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్, లియామ్ డాసన్ స్థానాల్లో జేకబ్ బేతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్లకు తుది జట్టులో స్థానం కల్పించింది. జేకబ్ బేతెల్ ఆరో స్థానంలో బ్యాటింగ్కు వస్తాడని స్పష్టం చేసింది. కాగా, ఐదు మ్యాచ్ల ఈ సిరీస్లో భారత్ ప్రస్తుతం 1-2తో వెనుకపడి ఉంది. ఇందులో 1,3 మ్యాచ్లు ఇంగ్లండ్ గెలువగా.. భారత్ రెండో మ్యాచ్లో విజయం సాధించింది. నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్లో భారత్ విజయం సాధిస్తే సిరీస్ సమం అవుతుంది. ఓడినా, డ్రా అయినా ఇంగ్లండ్ వశమవుతుంది. ఇలాంటి కీలక మ్యాచ్లో ఇన్ ఫామ్ ఆల్రౌండర్ స్టోక్స్ లేకపోవడం భారత్కు తప్పక కలిసొచ్చే విషయమే.

మళ్లీ కేటీ లెడెకీకే స్వర్ణ పతకం

సింగపూర్: సంవత్సరాలు గడుస్తున్నాయి.... ప్రత్యర్థులు మారుతున్నారు... కానీ ప్రపంచ స్విమ్మింగ్ చాంపియన్షిప్ మహిళల 1500 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో మాత్రం విజేత పేరు మారడం లేదు. 2013 నుంచి 2025 వరకు ఏడు ప్రపంచ చాంపియన్షిప్లు జరిగాయి. ఇందులో ఆరింటిలో (2013, 2015, 2017, 2022, 2023, 2025) కేటీ లెడెకీకే స్వర్ణ పతకం లభించింది. 2019 ప్రపంచ చాంపియన్షిప్లో లెడెకీ ఫైనల్ చేరుకున్నా అనారోగ్యం కారణంగా ఫైనల్ రేసు నుంచి వైదొలిగింది. లేదంటే లెడెకీ ఖాతాలోనే స్వర్ణం చేరేది. ప్రస్తుతం సింగపూర్లో జరుగుతున్న ప్రపంచ చాంపియన్షిప్లో మంగళవారం జరిగిన 1500 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో లెడెకీ తన సత్తా చాటుకుంది. ఇంతకుముందు 400 మీటర్ల ఫ్రీస్టయిల్లో కాంస్యం నెగ్గిన లెడెకీ... 1500 మీటర్లలో పసిడి పతకం కైవసం చేసుకుంది. 15 నిమిషాల 26.44 సెకన్లలో రేసును ముగించిన ఆమె అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఇతర ఈవెంట్ల సంగతి పక్కన పెడితే... 1500 మీటర్లలో తనకు తిరుగులేదని లెడెకీ మరోసారి నిరూపించింది. ఈ విభాగంలో ప్రపంచ అత్యుత్తమ స్విమ్మర్గా గుర్తింపు సాధించిన లెడెకీ... దశాబ్ద కాలంగా 1500 మీటర్లలో అత్యుత్తమ మహిళా స్విమ్మర్గా కొనసాగుతోంది. ఈ ఈవెంట్లో ప్రపంచ 26 అత్యుత్తమ ప్రదర్శనల్లో 25 ఆమె పేరిట ఉన్నాయంటే... 1500 మీటర్లలో ఆమె ఆధిపత్యం ఎలా సాగుతోందో అర్థంచేసుకోవచ్చు. 'నాకు ఈ రేసు అంటే చాలా ఇష్టం. 2013లో మొదటిసారి ప్రపంచ రికార్డు బద్దలు కొట్టినప్పటి నుంచి 1500 మీటర్ల రేసును ప్రేమిస్తున్నా. ఇన్నేళ్లలో ఎన్నో గొప్ప విజయాలు దక్కడం ఆనందంగా ఉంది. కొలనులో అడుగు పెట్టిన ప్రతిసారి అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే భావిస్తా. అందుకు తగ్గట్లే కష్టపడతా. ప్రస్తుత టైమింగ్తో సంతోషంగా ఉన్నా' అని లెడెకీ వెల్లడించింది. మంగళవారం పోటీలో ఒకానొక దశలో ప్రపంచ రికార్డు వేగం కంటే ముందున్న లెడెకీ చివర్లో కాస్త వెనుకబడింది. మహిళల స్విమ్మింగ్లో ఏకఛత్రాధిపత్యం కనబరుస్తున్న లెడెకీకి ప్రపంచ చాంపియన్షిప్లో ఇది 22వ స్వర్ణం కాగా... ఓవరాల్గా 28వది. ఒలింపిక్స్లో సాధించిన 9 పసిడి పతకాలు, మొత్తంగా 14 మెడల్స్ కలుపుకుంటే... ఓవరాల్గా ఆమె పతకాల సంఖ్య 42. అందులో 31 స్వర్ణాలు ఉండటం విశేషం. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షురాలు, 2004, 2008 ఒలింపిక్స్ 200 మీటర్ల బ్యాక్స్ట్రోక్ స్వర్ణ పతక విజేత క్రిస్టీ కొవెంట్రీ సమక్షంలో లెడెకీ పతకం నెగ్గింది. పోటీల మూడో రోజు మంగళవారం ఐదు అంశాల్లో ఫైనల్స్ నిర్వహించగా... పురుషుల 200 మీటర్ల ఫ్రీ స్టయిల్లో రొమేనియాకు చెందిన డేవిడ్ పొపొవిక్ వరుసగా రెండో సారి స్వర్ణ పతకం సాధించగా... పురుషుల 200 మీటర్ల బటర్ఫ్లయ్ విభాగంలో సజన్ ప్రకాశ్ 24వ స్థానంలో నిలిచి సెమీఫైనల్కు దూరమయ్యాడు. ఈ విభాగంలో తొలి 16 స్థానాల్లో నిలిచిన వాళ్లు సెమీస్కు అర్హత సాధించారు. భారత్ నుంచి నేరుగా ఒలింపిక్స్ (టోక్యో 2020)కు అర్హత సాధించిన తొలి స్విమ్మర్గా రికార్డు సృష్టించిన 31 ఏళ్ల సజన్ ప్రకాశ్... ఈ టోర్నీ 200 . తొలి 8 స్థానాల్లో నిలిచిన వాళ్లు ఫైనల్కు చేరారు. మరోవైపు 50 మీటర్ల బటర్ఫ్లయ్ విభాగంలోనూ ఆర్యన్ 57వ స్థానంతో సరిపెట్టుకోగా... ఎస్పీ లికిత్ 50వ స్థానంలో నిలిచాడు.

రిషబ్ శెట్టితో భారీ చిత్రాన్ని ప్రకటించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్

ప్రేక్షకులకు వైవిధ్యభరితమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలతో దూసు కుపోతోంది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ఇప్పుడు ఈ సంస్థ మరో భారీ చిత్రానికి శ్రీకారం చుట్టింది. 'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ అగ్ర కథానాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓ భారీ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం 'కాంతార 2' చిత్ర పనుల్లో నిమగ్నమై ఉన్న రిషబ్, ఒక ఫిక్షనల్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా కోసం సితారతో చేతులు కలిపారు. 18వ శతాబ్దంలో భారత్‌లోని అల్లకల్లోలంగా ఉన్న బెంగాల్ ప్రావిన్స్‌లో ఒక తిరుగుబాటుదారుడు ఎదిగిన క్రమం నేపథ్యంలో ఈ చిత్ర కథ ఉంటుంది. మంచి కథకుడిగా పేరు గాంచిన, ప్రతిభావంతులైన అశ్విన్ గంగరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన ఓ అద్భుతమైన కథతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషలలో ఏక కాలంలో చిత్రీకరించబడుతుంది. తెలుగు, కన్నడతో పాటు తమిళం, హిందీ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. ప్రొడక్షన్ నెం.36గా రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ నటీనటులు, ప్రతిభగల సాంకేతిక నిపుణులు ఈ చిత్రం కోసం పని చేయనున్నారు. కేవలం ప్రకటనతోనే భారతీయ సినిమాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారిన ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలను త్వరలో నిర్మాతలు వెల్లడించనున్నారు.

సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ "నెట్‌వర్క్" స్ట్రీమింగ్

తెలుగు ప్రేక్షకులకు క్యాలిటీ కంటెంట్ అందించడంలో ముందున్న ఆహా ఓటీటీలో ఇప్పుడు మరో ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్ "నెట్‌వర్క్"తో ముందుకొస్తోంది. శ్రీకాంత్ శ్రీరామ్, కామ్నా జెఠ్మలానీ, ప్రియా వడ్లమాని, శ్రీనివాస్ సాయి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ స్క్రీన్‌ప్లే, అత్యద్భుత విజువల్స్‌తో మొదటి సన్నివేశం నుంచి చివరిదాకా కట్టిపడేసే ఈ సిరీస్‌కు సతీష్ చంద్ర నాదెళ్ళ దర్శకత్వం వహించారు. రమ్య సినిమా బ్యానర్‌పై లావణ్య యన్ఎస్, ఎంజి జంగం నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సిరీస్‌పై భారీ అంచనాలను పెంచింది. ఆన్‌లైన్ డిపెండెంట్, ఆన్లైన్ గ్యాంబ్లర్, ఆన్లైన్ డేటింగ్, ఆన్లైన్ ఇన్ఫ్లుయన్సర్ ఇలా నాలుగు పాత్రలు నెట్‌వర్క్ బ్యాక్‌డ్రాప్‌తో ముందుకు సాగడం, ఆ తర్వాత కథలో వచ్చే మలుపులు చాలా ఎక్సైట్‌మెంట్ క్రియేట్ చేశాయి. "మనం డైరెక్షన్స్ ఇస్తే పని చేయాల్సిన వస్తువు మన లైఫ్‌ని డైరెక్ట్ చేయకూడదు" అనే డైలాగ్ నెట్‌వర్క్ కథ డెప్త్‌ను ప్రజెంట్ చేస్తోంది. తాగుబోతు రమేష్, సమ్మెట గాంధీ, జోష్ రవి, మీనా కుమారి, ఛత్రపతి శేఖర్, శివ (హిట్ 2), పద్మంజలి, కల్పలత (పుష్ప తల్లి), జెమినీ సురేష్, సిద్ధార్థ మీనన్, మహేష్ విట్టా, శివాని, మహి, మౌనిక రెడ్డి, జబర్దస్త్ ఫణి, చిత్రం శ్రీను, సుమన్ సెట్టి, ఫన్ బకెట్ భార్గవి, ఫన్ బకెట్ ఫణి లాంటి ప్రముఖ నటులు ఈ సిరీస్‌లో కీలక పాత్రల్లో కనిపించడం విశేషం.

ప్రపంచంలో జరిగే బర్నింగ్‌పాయింట్స్ "థాంక్యూ డియర్"

మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ లో కృష్ణ వంశీ వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా చేసిన తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా ఆగస్టు 1వ తేదీన విడుదల అవుతున్న చిత్రం "థాంక్యూ డియర్". ఈ చిత్రంలో హీరోయిన్‌గా హెబ్బా పటేల్, త్రంత మూవీ ఫేమ్ ధనుష్ రఘుముద్రి హీరోగా, రేఖ నిరోషా మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కమర్షియల్ ఎలిమెంట్స్, కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే తో వరల్డ్ బర్నింగ్ ఇష్యూ గురించి వివరించిన ఈ చిత్రం విడుదల కాకముందే హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ లో ప్రత్యేక ప్రదర్శన జరగడమే కాక 15 గోవా

ఇంటర్ నేష నల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో బెస్ట్ డైరెక్టర్ అవార్డ్ తో పాటు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కరెంట్ అఫ్ఫైర్స్ చే రిజిస్టర్ కాబడిన బెంగళూరు ఇండియా ఆర్ట్ అండ్ లిటలేచర్ అసోసియేషన్, వెస్ట్ బెంగాల్ వెల్రెడ్ అసోసియేషన్ నుంచి హెబ్బా పటేల్ ఉత్తమ నటిగా, డెబ్యూ ప్రొడ్యూసర్ గా పప్పు బాలాజీ రెడ్డి, సహాయ నటీనటులుగా నాగ మహేష్ , రేఖ నిరోషా అవార్డ్స్ పొందారు. ఇటీవల విడుదలైన పాటకు, ట్రైలర్ కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో రవి ప్రకాశ్, నాగ మహేష్, వీర శంకర్, ఛత్రపతి శేఖర్, మీనాకుమారి, బేబీ ప్రభావతి, బలగం సుజాత, సంక్రాంతి శ్రీనివాస్ నాయుడు, వీనిషా, వర్ధిని, పప్పు చందు తదితరులు నటించగా పిఎల్కే రెడ్డి డీఓపీగా పని చేశారు. సుభాష్ ఆనంద్ సంగీతం అందించారు. విడుదల తేదీ దగ్గర పడిన సందర్భంగా ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ తోట మాట్లాడుతూ... ఈ సినిమాను ప్రపంచంలో జరిగే ఒక బర్నింగ్ పాయింట్ను తీసుకొని కమర్షియల్ ఎలిమెంట్స్ తో కలిపి ఫ్యామిలీ అంతా చూసే విధంగా చేసాము. నాకు సపోర్ట్ చేసిన నిర్మాత బాలాజీకి నా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే చిత్రంలో నటించిన నటీనటులు అందరికీ ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. సినిమాలో కథ ఎంత ముఖ్యమో స్క్రీన్ ప్లే కూడా అంతే ముఖ్యం. ఈ సినిమా అంతా కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే లో ఉండబోతుంది. ఒక మంచి సందేశం తో అందరూ కనెక్ట్ అయ్యే విధంగా ఈ సినిమాను ఉండబోతుంది. అలాగే చిత్రానికి ఇప్పటికే ఎన్నో అవార్డులు రావడం విశేషం. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. నిర్మాత బాలాజీ మాట్లాడుతూ... ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న మా చిత్రాన్ని ప్రేక్షకులు అందరిని ఆకట్టుకుంటుంది అని అనుకుంటున్నాను. చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక బృందం అంతా సినిమాకు బాగా సపోర్ట్ చేశారు" అన్నారు.

'కింగ్‌డమ్'లో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి- విజయ్ దేవరకొండ

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'కింగ్‌డమ్'. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్ ముఖ్య పాత్రలు పోషించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్ళింది. గురువారం 'కింగ్‌డమ్' ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం పాత్రికేయుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "సినిమా అవుట్ పుట్ పట్ల మేము చాలా సంతృప్తిగా ఉన్నాము. బుకింగ్స్ కి వస్తున్న అద్భుతమైన స్పందన చూసి మాకు సంతోషంగా ఉంది. తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న భరోసాతోనే.. మేము సినిమా విడుదల ముందు ఇంత ప్రశాంతంగా ఉండగలుగుతున్నాము. 'జెర్సీ' సినిమా తీసిన గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' ఇది. ఈ చిత్రంలో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా.. కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమ కోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ప్రేక్షకులు 'కింగ్‌డమ్' ప్రపంచంలోకి వెళ్తారు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి అనుభూతిని ఇస్తుంది" అన్నారు.

ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సార్ మేడమ్' – హీరో విజయ్ సేతుపతి

వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటించిన రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా 'సార్ మేడమ్'. 'A Rugged Love Story" అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఇటీవలే తమిళ్ లో విడుదలైన ఈ చిత్రం బిగ్గెస్ట్ హిట్‌ని అందుకుంది. ఆగస్ట్ 1న తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ... ఈ సినిమా తమిళ్‌లో చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. నేనెప్పుడూ హైదరాబాద్ వచ్చిన తెలుగు ప్రజలు ఎంతగానో ప్రేమ అభిమానాన్ని చూపిస్తారు. ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమాకి తెలుగు పాటలు రాంబాబు చాలా చక్కగా రాశారు.

వినసొంపుగా వున్నాయి. అందరూ రిలేట్ చేసుకునే కథ ఇది. ఈ సినిమా కోసం పరాటా చేయడం నేర్చుకున్నాను. రెండు నెలల కోర్స్ కూడా చేశాను (నవ్వుతూ) డైరెక్టర్ సినిమాని చాలా అద్భుతంగా తీశారు. నేను ఏ క్యారెక్టర్ చేసిన ప్రతి సినిమాని ఎంజాయ్ చేస్తూనే చేశాను. ఈ సినిమా కూడా చాలా అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్. డైరెక్టర్ ఈ కథని చాలా అద్భుతంగా రాశారు. చాలా ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేశాము. నిత్యతో వర్క్ చేయడం ఎప్పుడూ హ్యాపీగా ఉంటుంది. మేము సినిమా గురించి, కథ గురించి. పాత్రల గురించి చాలా విషయాలు చర్చించుకుంటాము. ఈ సినిమా అంతా ఒక ఫ్యామిలీ ఎట్మాస్ఫియర్‌లో జరిగింది. అందరూ థియేటర్స్‌లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

'కూలీ' నుంచి పవర్‌హౌస్ సాంగ్

సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేరతో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు, సాంగ్స్ సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. 'చికిటు', మోనికా సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ కూలీ నుంచి పవర్‌హౌస్ సాంగ్ రిలీజ్ చేశారు. రాక్ స్టార్ అనిరుధ్ ఈ పాటని పవర్ ప్యాక్డ్ సెన్సేషనల్ నెంబర్ కంపోజ్ చేశారు. రాంబాబు గోసాల రాసిన లిరిక్స్ సూపర్ స్టార్ రజనీ ఇమేజ్ కి పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యాయి. అరివు కోరస్ వోకల్స్ మెస్మరైజింగ్ వున్నాయి. పవర్‌హౌస్ సాంగ్‌లో రజనీ పవర్ ఫుల్ ప్రజెన్స్ నెక్స్ట్ లెవల్‌లో వుంది. అందరినీ ఆకట్టుకున్న ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఈ చిత్రంలో సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. ఆనిరుధ్ సంగీతం, గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్.

బర్త్‌డే వెకేషన్

దశాబ్ద కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది. కృతి సనన్ బర్త్‌డే గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త

సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది. ప్రైవేట్ బోట్‌లో బర్త్‌డే పార్టీ వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా అహ్లాదబరింతంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్‌లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మిమి సినిమాతో జాతీయ చలనచిత్ర అవార్డ్ జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు.

బాక్సాఫీస్ స్పెషల్ వార్

ఈ ఏడాది ఆగస్ట్ 14 టాలీవుడ్ బాలీవుడ్ బాక్సాఫీస్‌కు పండగే. ఒకవైపు హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కలిసి నటించిన భారీ యాక్షన్ సినిమా 'వార్ 2' మరోవైపు రజనీకాంత్, నాగార్జున, అమిర్ ఖాన్, శృతి హాసన్ వంటి స్టార్ క్యాస్ట్‌తో సరికొత్త యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కూలి'. ఈ రెండు సినిమాల మధ్య పోటీపై ఇప్పటికే ఇండస్ట్రీలో హైప్ క్రియేట్ అయింది. కంటెంట్, స్కేల్, మార్కెట్ అన్ని విషయంలోనూ రెండు సినిమాలూ పక్కా బిగ్ స్క్రీన్ ఫైట్ కి సిద్ధంగా ఉన్నాయి. కానీ, ప్రేక్షకుల్లో ఇప్పుడు మ్యూజిక్ పై చర్చ మొదలైంది. అనిరుధ్ మ్యూజిక్ మ్యాజిక్ కూలికి సంగీతం అందిస్తున్న అనిరుధ్ తనదైన స్టైల్‌తో ఇప్పటికే పాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యేలా చేశాడు. మౌనికా మౌనికా, పవర్ హౌస్ వంటి పాటలు యూత్‌ని పిచ్చెక్కించాయి. ట్రెండ్ మేకర్‌గా పేరు సంపాదించుకున్న అనిరుధ్, మాస్ తో క్లాస్ కాంబినేషన్‌ని మళ్ళీ నిరూపించాడు. పాటలు మాత్రమే కాదు, బీజీఎమ్ లోనూ ఇంటెన్సిటీ పెంచుతూ ప్రేక్షకులను థియేటర్‌లో ఎమోషన్‌కు గురి చేసే స్కోర్ ఇచ్చాడు. అందుకే కూలికి మొదటి పాట నుంచి హైప్ పెరిగిపోతుంది. వార్ 2లో ప్రీతమ్ ఇదే సమయంలో, వార్ 2లో మ్యూజిక్ డైరెక్టర్‌గా ప్రీతమ్ రీ ఎంట్రీ ఇస్తున్నాడు. 'ధూమ్'తో నార్త్ ఇండియా మొత్తం ఊపేసిన ప్రీతమ్, ఈ సినిమా ఫస్ట్ సింగిల్ 'అవాన్ జవాన్'తో మళ్లీ ట్రెండ్ సెట్ చేయాలని చూస్తున్నాడు. నిజానికి, గత కొంతకాలంగా ప్రీతమ్ ఆల్బమ్‌లు అంతగా దుమ్ము లేపలేదు. కొన్ని పాటలు మాత్రమే పాపులర్ అయ్యాయి కానీ, ఓ చార్ట్ బస్టర్ ఆల్బమ్ ఇవ్వడం కొన్నేళ్లుగా జరగలేదు. ఇప్పుడు యశ్ రాజ్ ఫిలిమ్స్ వరల్డ్ క్లీన్ మార్కెట్ కోసం, తెలుగు, హిందీ రెండు సైడ్స్‌ని టార్గెట్ చేస్తూ పాటలు కంపోజ్ చేసినట్టు సమాచారం. ఫ్యాన్స్ అంచనాలు, మ్యూజిక్ ట్రెండ్ డిస్కషన్ ఇప్పుడు ఫ్యాన్స్, మ్యూజిక్ లవర్స్ అందరి మ్యూజికల్ క్లాష్‌పైనే ఉంది. అనిరుధ్ మ్యాజిక్, యువతలో ఎప్పుడూ ఫస్ట్ ప్లేస్‌లోనే ఉంటుంది. కానీ, ప్రీతమ్ దగ్గర 'ధూమ్' బీజీఎమ్, హై రేంజ్ ట్రాక్‌ల అనుభవం ఉంది. ఈసారి మళ్ళీ అలాంటి మ్యూజిక్ ఇవ్వగలడా? స్పీడ్, స్టైల్ విషయంలో ప్రీతమ్ తన మార్క్ చూపించాలి. ఇక జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రత్యేకంగా తెలుగు వెర్షన్‌పై దృష్టిపెట్టారు. వార్ 2 ఆల్బమ్ పూర్తి స్థాయిలో క్లిక్ అయితే, ప్రీతమ్‌కు టాలీవుడ్‌లో మళ్ళీ మంచి క్రేజ్ వస్తుంది. ఈసారి పాటల పోటీ వేరు. ఒకరికి యూత్ రెస్పాన్స్, మరొకరికి మాస్–క్లాస్ కలయిక. అనిరుధ్ వర్క్ అంతర్జాతీయ ప్రమాణాలు తాకితే, ప్రీతమ్ 'వార్' లెవెల్లో స్పై థ్రిల్, మాస్ మ్యూజిక్ మిక్స్ ఇవ్వాలని ట్రై చేస్తున్నాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044